తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-8-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 208 పేజీలు: 8+16 వెల: 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

100 ఫైటర్ జెట్లతో వేల రాకెట్ లాంచర్లు ధ్వంసం 5

ప్రకంపనలు రేపుతున్న హేమ కమిటీ నివేదిక


# మగోన్మాదులకు కళ్లెం


ఆదివారం మహారాష్ట్రలోని జల్‌గాన్‌లో లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## చట్టాలకు మరింత పదును

### మహిళలపై నేరాలకు పాల్పడితే ఎంతటి వారినైనా శిక్షిస్తాం: లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 25:** దేశంలో మహిళలపై అఘాయిత్యాలు ఆందోళన కలిగిస్తున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్పందించారు. అటువంటి నేరాలకు పాల్పడేవారిని విడిచిపెట్టబోమని హెచ్చరించారు. మహారాష్ట్రలోని జల్‌గాన్‌లో జరిగిన లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన మోడీ మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా శిక్షపడేలా >>2

# హైడ్రా.. గాబరా!



## కబ్జాదారుల్లో కంగారు

### ఇప్పటిదాకా 18 చోట్ల కూల్చివేతలు

### 43 ఎకరాల భూమి స్వాధీనం

**ఇవీ కూల్చివేతలు**

- నందినగర్‌లో ఎకరం స్థలం
- లోటస్‌పాండ్‌లో పార్కు కాంపౌండ్ వాల్
- మన్సురాబాద్ సహారా ఎస్టేట్లో
- ఎమ్మెల్యే కాలనీలో పార్కు స్థలం
- మిథాలీనగర్‌లో పార్కు స్థలం
- బీజేఆర్ నగర్‌లో నాలా
- గాజులరామారం మహాదేవ్ నగరంలో రెండంతస్తుల భవనం కూల్చివేత
- గాజులరామారం భూదేవి హిల్స్ చెరువులో అక్రమ భవనాలు
- బంజారాహిల్స్‌లో ఆక్రమించిన రెస్టారెంట్ భవనం
- చింతల్ చెరువులో కబ్జాలు
- నందగిరిహిల్స్‌లో ఎకరంస్థలం
- రాజేంద్రనగర్ చెరువులకు రక్షణ
- చందానగర్ ఏర్ల చెరువులో కబ్జాలు
- ప్రగతినగర్ ఎర్రకుంటలో అక్రమ కట్టడాలు
- బోడుప్పల్ చెరువులో ఆక్రమణలు
- గండిపేట చెరువులో ఫామ్‌హౌస్‌లు



**హైదరాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** హైడ్రా.. హైడ్రా..ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ పేరే వినిపిస్తోంది. మరీ ముఖ్యంగా సినీ,పొలిటికల్ సర్కిల్స్‌లో అయితే హైడ్రా పేరు హాట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తోంది. తన,మన అనే భేదం లేకుండా ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడే నేలమట్టం చేస్తోంది. చెరువులు, >>2


ప్రభుత్వ భవనాలనూ కూల్చేస్తారా? -ఎంపి ఒవైసీ 3


# ఖబడ్దార్.. తగ్గేదేలే!


ఆదివారం హరేకృష్ణ అనంత శేష స్థాపన ఉత్సవంలో సీఎం రేవంత్

## చెరువులను చెరబట్టేవారిని వదలను

### రాజకీయాల కోసం కాదు.. భవిష్యత్ తరాల బాగుకోసం

### కాంక్రీట్ జంగిల్‌లో ఆధ్యాత్మిక స్ఫూర్తి అవసరం

### హరేకృష్ణ అనంత శేష స్థాపన ఉత్సవంలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** శ్రీకృష్ణ భగవానుడి బోధన అనుసారం చెరువులను కాపాడేందుకు అక్రమ నిర్మాణాలు కూలగొడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తమపై ఎంత ఒత్తిడి ఉన్నా ఎనక్కి తగ్గకుండా ముందుకు సాగుతున్నామని చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులను చెరబట్టిన వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడించారు. ఆదివారంనాడు కోకాపేట్ అక్షయ్య పాత్ర ఫౌండేషన్ సమీపంలో హరేకృష్ణ హెరిటేజ్ టవర్ ఆధ్వర్యంలో అనంత శేష స్థాపన ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెరువులు మానవాళికి జీవనాధారం అన్న రేవంత్‌రెడ్డి,కొందరు శ్రీమంతులు వాటిలో ఫామ్‌హౌజ్‌లు నిర్మించారని అసహనం వ్యక్తం చేశారు. అక్రమార్కుల నుంచి చెరువులను విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలు చేసిన వ్యక్తులు ప్రభుత్వాన్ని ప్రభావితం చేసిన స్థాయిలో ఉండొచ్చని అన్నారు. ప్రకృతి సంపదను విధ్వంసం చేస్తే అది మనమీద కక్ష కడుతుందని పేర్కొన్నారు. వందేళ్ల క్రితమే హైదరాబాద్‌ను నిజాం లేక్ సిటీగా అభివృద్ధి చేశారని తెలిపారు. కోట్లాది దాహార్తిని తీర్చే చెరువుల పరిధిలో విలాసాల కోసం కొందరు ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్నారన్నారు. నగరానికి తాగునీరు అందించే గండిపేట్,హిమాత్‌సాగర్‌లోకి ఫామ్ హౌస్‌లనుంచి వ్యర్థజలాలు వదులుతున్నారన్నారు. వీటిని ఇలానే వదిలేస్తే ప్రజా ప్రతినిధులుగా ఉండి వ్యర్థమే అన్నారు. అందుకే హైడ్రా ద్వారా చెరబట్టినవారి నుంచి చెరువులను విడిపిస్తున్నామన్నారు. కురుక్షేత్ర యుద్ధం సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో చెరువుల అక్రమాలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తుందన్నారు. ఇది రాజకీయాల కోసం, రాజకీయ కక్షల కోసం చేపట్టిన కార్యక్రమం కాదన్నారు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా చెరువుల ఆక్రమణదారుల భరతం పడతామన్నారు. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడిందన్నారు. జీవితంలో ఎప్పుడో ఒకసారి మాత్రమే ఇలాంటి అరుదైన అవకాశం వస్తుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావడం నా జన్మ సుకృతమైందన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ధ్యాన కేంద్రాన్ని నిర్మిస్తున్నారని నిర్వాహకులను సిఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ధ్యాన కేంద్రం ప్రారంభోత్సవానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.స్థల దాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. సమాజంలో వ్యక్తులకు >>2

# ఇక వడివడిగా 'పాలమూరు'



## అంజనగిరి జలాశయంలోకి సెప్టెంబర్‌లో మరో రెండు టిఎంసిల నీరు?

### ఏదుల రిజర్వాయర్‌కి నీరందించే ప్రధాన కాలువ నిర్వాసితులకు అందని పరిహారం

**హైదరాబాద్,ఆగస్టు 25,ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ జిల్లాలకు వరప్రదాయిని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వేగంగా జరుగుతున్నాయి. పాలమూరు రంగారెడ్డిప్రాజెక్టుల్లో భాగంగా నార్లాపూర్ పంప్‌హౌజ్ రెండోమోటారు నుంచి అంజనగిరి రిజర్వాయర్‌కు నీటిని ఎత్తిపోసేందుకు వేగంగా పనులు చేస్తున్నారు. నార్లాపూర్‌లో ఇప్పటికే 2 టిఎంసిలు నిల్వచేయగా మరో 2 టిఎంసిలు నింపేందుకు అవకాశాలు కూడా మెరుగుపడ్డాయి.ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు నల్గొండ, రంగారెడ్డిజిల్లాలకు సాగునీరు తాగు నీరు అందించేందుకు ఉద్దేశించే ఈ పథకాలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. ప్రాజెక్టు పనులను 18ప్యాకేజీలుగా విభజించారు. ప్యాకెజి 1లో పంపుహౌజ్, సర్జికల్‌పూల్,అప్రోచ్‌కెనాల్ ,ఇంటెక్‌స్ట్రక్చరర్ టన్నెల్ నిర్మాణపనులు ఉన్నాయి. బిఆర్‌ఎస్ పాలకులు శాసనభ ఎన్నికలకు వెళ్ళడానికి ఒక మోటారు ద్వారా శ్రీశైలం వెనుక జలాల నుంచి నార్లపూర్ పంప్ హౌజ్ నుంచి అంజనగిరి జలాశయంలోకి నీటిని ఎత్తిపోసి పాలమూరు రంగారెడ్డి పథకాన్ని ప్రారంభించామని చెప్పుకోవడానికి ఒక ప్రయత్నంచేసింది. అంజనగిరి జలాశయంలోకి సుమారు రెండు టిఎంసిలు ఎత్తిపోయడం జరిగింది. ఎన్నికలు జరగడం కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో మోటార్లు ఆగిపోయాయి. ఎగువన కురుస్తున్న వర్షాలకారణంగా కృష్ణానదికి ముందుగానే వరదజలాలు వచ్చాయి. నార్లాపూర్ పంపుహౌజ్ నుంచి మరో రెండు టిఎంసిలు అంజనగిరి రిజర్వాయర్‌కు సెప్టెంబర్‌లో ఎత్తిపోయాలని అధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు.నార్లపూర్‌లో తొమ్మిది పంపులకుగాను ఒకటవ, రెండవ, మూడవ పంపు పనులు పూర్తి అయినవి.నాల్గవ పంపుపనులు కొనసాగుతున్నాయి. 145 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఒక్కో పంపుతో రోజుకు 1.50టిఎంసిలు నీటిని ఎత్తిపోసేందుకు నీటిపారుదల అధికారులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. రూ.32,500 కోట్ల >>2



# అక్టోబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సిఎం కప్'?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు25:** సహజంగా ఫుట్‌బాల్ ప్లేయర్ అయిన సిఎం రేవంత్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహించే అంశంపై ఫోకస్ పెట్టారు. ఇప్పటి నుంచి ఏటా సిఎం కప్ పేరుతో ఆటలపోటీలను నిర్వహించాలని భావిస్తున్నారు. అందుకు ఈ ఏడాది అక్టోబర్ 2న శ్రీకారం చుట్టాలని యోచిస్తున్నారని తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా పక్షం రోజుల పాటు గ్రామ, మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించే యోచనలో ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో విజేతలైన క్రీడాకారులను ఒలింపిక్స్ పంపించేందుకు రాష్ట్ర ప్రభుత్వ శిక్షణ బాద్యతలను తీసుకోనుంది. దీనికి సంబంధించి త్వరలో సిఎం రేవంత్‌రెడ్డి అధికారిక ప్రకటన చేస్తారని సిఎంఓ వర్గాల ద్వారా తెలుస్తోంది. సిఎం కప్‌లో విజేతలైన క్రీడాకారులకు యంగ్ ఇండియా వర్సిటీలో అడ్మిషన్లు ఇచ్చి,ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. అందుకు >>2

# మళ్లీ గోల్ కొడతాం

## ఆటల్లో హైదరాబాద్‌ను అగ్రస్థానానికి చేరుస్తా

### ఒలింపిక్ నిర్వహణే లక్ష్యం

### వచ్చే విద్యా సంవత్సరం నుంచే స్పోర్ట్స్ వర్సిటీ

### గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్ క్రీడలకే

### మారథాన్ విజేతలకు బహుమతులిచ్చిన సిఎం రేవంత్


ఆదివారం మారథాన్ విజేతలకు చెక్కును అందజేస్తున్న సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** తెలంగాణలో స్పోర్ట్స్ హబ్‌గా గచ్చిబౌలి స్టేడియంలో 2000సంవత్సరంలో ఏషియన్ గేమ్స్ లాంటి చాలా ఈవెంట్స్ ఆర్గనైజ్ చేశామని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో ఎన్‌ఎండిసి హైదరాబాద్ మారథాన్ విజేతలకు సిఎం రేవంత్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ... అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించాల్సిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వాల ఫోకస్ లేకపోవడం వల్ల ఈ దేశానికి క్రీడల్లో ఆదర్శంగా నిలవాల్సిన హైదరాబాద్ నగరం నేడు ఆ ప్రాధాన్యత నుంచి పక్కకు జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలను ప్రోత్సహించాలన్న ఆలోచనతో ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రపంచకప్ విజేత క్రికెటర్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం, భూమి,బాక్సర్ జరీన్‌కు రూ.2 కోట్ల నగదు, డిఎస్పీ క్యాడర్ పోస్టును కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం కింద అప్రూవ్ చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో యువతను క్రీడల వైపు మళ్లించాలని, వారిలో ఆసక్తిని పెంచాలని ప్రభుత్వం సంపూర్ణంగా ఆలోచిస్తుందన్నారు. క్రీడలకు మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్‌ను దూరదృష్టితో 25 ఏళ్ళ క్రితమే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించినట్లు తెలిపారు. ఈ స్పోర్ట్స్ విలేజ్‌ను మళ్లీ క్రీడా కార్యక్రమాలకే వినియోగించేందుకు ప్రభుత్వం యోచన చేస్తోందన్నారు. ఇటీవల జరిగిన ఒలింపిక్స్‌లో మనం అంతగా రాణించలేకపోయామన్నారు. మళ్లీ 2028లో ఒలింపిక్స్‌లో రాష్ట్రం నుంచి తెలంగాణ అథ్లెట్లు అత్యధిక మెడల్స్ సాధించేలా కృషి చేస్తున్నామని, ఈ లక్ష్యంతో నేడు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలన్న ఆలోచన చేశామన్నారు. డిగ్రీ పట్టాలతోనే ఉద్యోగాలు రావని >>2

# ఎస్సారెస్పీ హాఫ్.. ఎన్నెస్పీ ఫుల్



## గోదావరి ప్రాజెక్టులు వెలవెల.. కృష్ణా ప్రాజెక్టులు జలజల

### శ్రీరామ్‌సాగర్‌కు తగినంతగా చేరని వరద

### సగమైనా నిండని వైనం

**హైదరాబాద్, ఆగస్టు 25,ప్రభాతవార్త:** గోదావరి నదిపై ఉత్తర తెలంగాణలోని రిజర్వాయర్లలో నీరులేక వెలవెల పోతుంటే మరోవైపు కృష్ణా పరివాహకంలోని ప్రాజెక్టులు జళకళతో నిండు కుండలను తలపిస్తున్నాయి.ఎగువ నుంచి అరకొర వస్తున్న వరదతో ఎస్సారెస్పీలో ఇప్పటి వరకు 54.62టిఎంసిలనీరు మాత్రమే జలాశయంలోకి వచ్చిచేరింది. ఎగవ నుంచి ఈ ఏడాది ఎస్సారెస్పీకి >>2

# అదంతా హై'డ్రామా'

## కాంగ్రెస్ కండువా లేని వారికి టార్చర్

### రాజకీయంగా ఎదుర్కోలేకనే పల్లాపై కేసులు: హరీష్‌రావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు25:** కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరిట హైడ్రామా నడుపుతోందని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ కండువా కప్పుకోకపోతే ఇబ్బంది పెడుతున్నారని ఆక్షేపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలనే కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేసుకుందని, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని దుయ్యబట్టారు. రాజకీయంగా ఎదుర్కోలేక జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టారని >>2



జల్‌గాన్‌లో ఆదివారం జరిగిన లఖ్‌పతి దీదీ కార్యక్రమంలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

# మగోన్మాదులకు కళ్లెం

>> చేస్తామనిఅన్నారు. ఇందుకోసం కఠినచట్టాలను మరింతపటిష్టపరుస్తున్నామని చెప్పారు. కోల్‌కత్తా వైద్యవిద్యార్థిని హత్యాచారం, బద్లాపూర్ పాఠశాలలో లైంగిక వేధింపుల ఘటనలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోలనలు కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి స్పందించారు. మహిళల భద్రత ఎంతో ముఖ్యమైనదని మహిళలపై నేరాలు క్షమించరానివని ప్రతి రాష్ట్రానికి చెపుతున్నానని అన్నారు. నేరస్థులు ఎవ్వరైనా సరే వారిని విడిచిపెట్టేప్రసక్తేలేదు. మహిళలపై నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టాలను మరింత పటిష్టపరుస్తున్నాం అని ప్రధానిమోడీ పేర్కొన్నారు. 2014 వరకూ స్వయం సహాయక సంఘాల ద్వారా 25 వేల కోట్లకంటే తక్కువే ఇచ్చారు. కానీ గత పదేళ్లలో రూ.9 లక్షలకోట్లు ఇచ్చామని అన్నారు. లఖ్‌పతి దీదీ కార్యక్రమం సేవలం మహిళల ఆదాయాన్ని పెంచడమే కాకుండా భవిష్యత్తు తరాలను శక్తివంతంచేసేందుకు ఉద్దేశించిందని మోడీ అన్నారు. 4.3 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని 48 లక్షలమంది లబ్దిదారులకోసం రూ.2500 కోట్ల నిధులనుప్రధానమంత్రి విడుదల చేసారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌రూపుదిద్దుకోవడంలో మహిళలది కీలక పాత్ర అనిమోడీ వెల్లడించారు. కుటుంబశ్రేయస్సుకోసం మహిళగా ఎంతో తోడ్పాటును అందించి నావారికి తగిన సహాయం లభించదన్నారు.

ఇటువంటిపరిస్థితుల్లోనే మహిళల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం ఏటా ప్రయత్నాలుచేస్తోందని ఈక్రమంలో మూడు కోట్లమంది సోదరీమణులను లక్షాధికారు లను చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామన్నారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల్లో పనిచేసేవారి వార్షిక ఆదాయం రూ.లక్ష దాటుతుందని అన్నారు. మహిళలపై నేరాలు ఘోరాలు క్షమించరానివాని ప్రతి రాష్ట్రానికి ఈ వేదికద్వారా స్పష్టంచేస్తున్నట్లు చెప్పారు. మహారాష్ట్రలోని జలగాం వ్‌లో జరిగిన లఖ్‌పతిదీదీ సమ్మేళన్‌లో పాల్గొని ప్రసంగించారు. నాలుగు వ్యవసాయ సీజన్ల రాబడుల ను సగటున లెక్కించడం లేదా బిజినెస్ సైకిల్స్ గణించితే సగటున నెలకు పది వేలరూపాయలు కనిష్టరాబడి మహిళలకు ఉండాలని ఆవిధంగా మహిళలు స్వయంసాధికారతకు తాము కృషిచేస్తున్నట్లు చెప్పారు. మహిళలపై నేరాలకు పాల్పడేవారికి చట్టాలను కూడా మరింత శక్తివంతంచేస్తున్నట్లు మోడీ వెల్లడించారు. స్థిరమైన ప్రభుత్వం రావాలన్నా, మరింత ప్రగతిదశలోకి మహారాష్ట్ర వెళ్లాలన్నా మహా యుతి ప్రభుత్వాన్నే మళ్లీ ఎన్నుకోవాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు మరింతప్రకాశం చాలంటే మరింతగా పెట్టుబడులు రావాలని, మరింతగా ఉపాధి కల్పన పెరగాలని మోడీ పేర్కొన్నారు.

## అక్టోబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'సిఎం కప్'?

>> కావాల్సిన ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరించనుంది. ప్రపంచ దేశాల్లోని స్పోర్ట్స్ వర్సిటీలకు దీటుగా స్టేటన స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేయాలని సిఎం భావిస్తున్నారు. అందుకు దక్షిణ కొరియాలోని స్పోర్ట్స్ వర్సిటీని అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# హైడ్రా.. గాబరా!

>> కుంటలు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాల చిట్టాను ఒక్కొక్కటిగా విప్పుతూ..అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. ఏ రోజు, ఎప్పుడు హైడ్రా కూల్చివేతలు చేస్తుందో తెలియక కబ్జాదారుల్లో వణుకు పుడుతోంది. ఈ క్రమంలో కొందరు అయితే హైడ్రా నుంచి నోటీసులు అందక ముందే కోర్టులను ఆశ్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఈక్రమంలో జూన్ 27 నుంచి ఆగస్టు 24 వరకు కూల్చివేతలకు సంబంధించిన నివేదికను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి సమర్పించారు.

ఇప్పటి వరకు 18 ప్రాంతాల్లో 168 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు హైడ్రా వెల్లడించింది. తద్వారా కబ్జాదారుల నుంచి 43 ఎకరాల 94 గుంటల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది. ఇప్పటి వరకు 18 కోట్ల కూల్చివేతలు జరిపినట్లు ప్రభుత్వానికి హైడ్రా నివేదిక అందించింది. 18 చోట్ల కూల్చివేతల్లో ఏకండా 43 ఎకరా స్థలాన్ని హైడ్రా కాపాడింది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లతో పాటు పార్కు స్థలాలను అక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిలో పలువురు రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు ఉన్నట్లు హైడ్రా ప్రభుత్వానికి నివేదించింది. నందినగర్, మన్సూరాబాద్, బంజారాహిల్స్, లోటస్‌పాండ్, బీజేఆర్‌నగర్, ఎమ్మెల్యే కాలనీ, అమీర్‌పేసేట్, గాజులరామారంలో పలు నిర్మాణాలకు నేలమట్టం చేసినట్లు హైడ్రా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ప్రముఖులైన పల్లంరాజు, సునీల్‌రెడినడ, రత్నాకర్‌రాజు, భాస్కర్‌రావు, నుపమ కట్టడాలు సహా హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చి వేసినట్లు హైడ్రా తన రిపోర్ట్‌లో తెలిపింది. ప్రముఖుల ఫామ్‌హౌస్‌లను హైడ్రా కూల్చివేస్తోంది.

**ప్రముఖుల లిస్ట్...**

- -ఎంఐఎం ఎమ్మెల్యే మోబిన్
- -ఎంఐఎం ఎమ్మెల్యే మిర్జా బేగ్
- -మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు
- -టిటిడి మాజీ సభ్యుడు, కావేరి సీడ్స్ యజమాని భాస్కర్‌రావు
- -మంతిని బిజెపి నేత సునీల్‌రెడ్డి
- -ప్రో కబడ్డీ యజమాని అనుపమ
- -హీరో నాగార్జున
- -ఎమ్మెల్యే దానం నాగేందర్

# ఖబడ్దార్.. తగ్గేదేలే!

>> స్ఫూర్తినిచ్చేలా హెరిటేజ్ టవర్ నిర్మాణం జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హెరిటేజ్ టవర్ నిర్మాణం 36 నుంచి 40 నెలల్లో పూర్తివుతుందని ఆశిస్తున్నామన్నారు. కాంక్రీట్ జంగల్‌లో అధ్యాత్మిక స్ఫూర్తిని అందించేందుకు ఇక్కడ హెరిటేజ్ టవర్ నిర్మించడం గొప్ప విషయమన్నారు. ఈ టవర్ 430 అడుగుల ఎత్తు నిర్మితం కావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. హెరిటేజ్ టవర్ ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు.ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప సందర్భం అన్నారు. తెలంగాణకు కోకాపేట్ ఆర్థికక్షేత్రం అని అభివర్ణించారు. విద్యా,వైద్యం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతని స్తుందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఉస్మానియా,గాంధీ,నిమ్స్,క్యాన్సర్ ఆసుపత్రులలో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్‌ను సహకారం కోరుతున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం వైపు నుంచి మీకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. హెరిటేజ్ టవర్ నిర్మాణానికి అగర్వాల్ ఆరు ఎకరాలు భూదానం చేశారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా 22 లక్షల స్కూళ్లకు భోజనం అందిస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఉన్న చెరువులు అన్యాక్రాంతం కాకుండా సిఎం చేస్తున్నారని కొనియాడారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న గొప్ప కార్యక్రమానికి పెద్దల ఆశీర్వాదాలు ఉండాలని శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు.

# ఇక వడివడిగా 'పాలమూరు'

>> అంచనాలతో 2015లో పిఆర్‌ఎల్‌ఐ పనులు ప్రారంభించగా ఆ తరువాత అంచనా వ్యయాలు రూ.55 వే కోట్లకు సవరించారు. 2023 డిసెంబర్ నాటికి 43శాతం వరకు పనులు పూర్తిచేయబడినాయి. రూ.24వేల కోట్ల రూపాలయు ఖర్చుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఆరు ప్రాధాన్యత ప్రాజెక్టులను2025 మార్చి31లోగా పూర్తిచేయాలని మిగితా 20 ప్రాజెక్టులను డిసెంబర్ 2025నాటికి పూర్తిచేయాలని నిర్దేశించారు. పాలమూరు రంగారెడ్డి పథకం కూడా వీలైనంత తొందరగా సంవత్సరనరలోగా పూర్తిచేయాలని కొత్తగా వచ్చి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. పాలమూరు రంగారెడ్డి ద్వారా 12లక్షల 30వేల ఎకరాలకు నీరు అందించాలని ఇటీవల ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలమూరులో జరిపిన సమీక్షలో ఇంజనీర్లను ఆదేశించారు. అంతేకాదు రూ.1248కోట్లు కూడా కేటాయించడంతో పనులలో వేగం పుంజకొంది. నార్లాపూర్ పంపు హౌజ్‌లో 9మోటార్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికే ఒకటి ఆనాటి బిఆర్‌ఎస్ పాలకులు ప్రారంభించారు. రెండుమూడు మోటార్లు డ్రైరన్ కోసం సిద్ధం చేశారు. నాలుగోమోటారు అక్టోబర్ వరకు సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ తెలిపితే రెండో మోటార్ ట్రయల్ రన్ చేపట్టే అవకాశం ఉంది. కొత్తగా నిర్మించిన అంజనగిరి జలాశయంలోకి గత ఏడాది 2నిల్వచేశారు. ఈ సెప్టెంబర్‌లో మరో 2 టిఎంసిలు నీటిని నింపాల్సి ఉంది. ఏడాదికి 2 టిఎంసిల చొప్పున 6.51టిఎంసిల నీరు పూర్తిస్థాయిలో నిల్వచేయాల్సి ఉంటుంది. ఈసారి భారీ వరద రాగా శ్రీశైలం నుంచి దిగువకు నీటిని విడుదలచేస్తునానరు.నీళ్ళున్నప్పుప నార్లాపూర్ జలాశయానికి 2 టిఎంసిలు తరలిసేనత సాగుకు కాకపోయినా తాగునీటికైనా వినియోగించుకోవచ్చనే అభిప్రాయం స్థానికులలో వ్యక్తం అవుతోన్నది.

**నార్లపూర్ తర్వాల ఏదుల జలాశయంకు నీరు:**

పాలమూరు పథకంలో నార్లపూర్ తరువాత ఏదుల జలాశయ నింపాల్సి ఉంది. ఏదుల జలాశయం పనులు 90శాతం వరకు పూర్తి చేశారు. నార్లాపూర్ నుంచి ఏదుల జలాశయంకు నీటిని తరలించే ప్రధాన కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. అంజనగిరి జలాశయం నుంచి కుడికిల్ల, తిర్నాంపల్లిమీదుగా సాతాపూర్ వైపు సొరంగం వరకు 8కిమి మీరకు కాల్వనిర్మాణం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఆ గ్రామాల మధ్య నార్లపూర్ వైపు వెళ్లేందుకు కాల్వపై వంతెన నిర్మించాల్సి ఉంది,. కాల్వనిర్మాణంలోభూములు కోల్పోయిన వారికి పరిహారం కూడా అందలేదు ఆ పనులు పూర్తిచేస్తే ఏదుల జలాశయానికి సాగునీరు అందుతుంది.దీనికి తోడు వరద జలాలు రావడంతో అప్రోచ్ కెనాల్ పనులు నిలిచిపోయాయి.కాంట్రాక్టర్ సామాగ్రిని ఎగువ ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం సిస్టిర్న్,పంప్‌హౌజ్ లో మోటార్లు పనులు జరుగుతున్నాయి.

**అంజనగిరి రిజర్వాయర్ బండ్ రివిట్‌మెంట్ పనులలో సాగదీత**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపథకంలో ముఖ్యమైన అంజనగిరిలో 6.4 టిఎంసిల నిల్వచేసుకొనే రిజర్వాయర్ పనులలో బండ్ రివిట్‌మెంట్ పనులు మెల్లగా సాగుతున్నాయి. అంజనగిరి రిజర్వాయర్ పనులు దాదాపు పూర్తి అయినా కొసరు పనులలో కాంట్రాక్టర్లు జాడ్యం ప్రదర్శిస్తున్నారు. సున్నపుతండ వద్ద నిర్మించిన హెడ్ రెగ్యూలేటరీ వద్ద కాల్వ పనులు కుడికిళ్ళ ,తీర్నాంపల్లి వైపు ప్రాజెక్టు నిర్మాణంలో స్థిరాస్థులు ముంపుకు గురైన నిర్వాసితుల సమసయ పూర్తిగా పరిష్కరించలేదు. అంజనగిరి రిజార్వాయర్‌లో భూములుకోల్పోయిన సున్నపుతండా,అంజనగిరి,వడ్డెరగుడిసె నిర్వాసితులకు పునరావాసం కల్పించి,డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మించాల్సి ఉంది మరికొంత మందిరైతులకు పరిహారం రావలి.



అమెరికా మేఫిస్‌లోని నావల్ సర్ఫేస్ వార్ ఫేర్ సెంటర్‌ను ఆదివారం సందర్శించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# మళ్లీ గోల్ కొడతాం

>> స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు వస్తాయనే లక్ష్యంతో నిరుద్యోగ యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించామని తెలిపారు. క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆ స్థాయికి చేరుకోలేకపోయిందని, క్రీడలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోందన్నారు. దేశంలోనే క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని,క్రీడలకు పూర్వవైభవం తెస్తామన్నారు. ఇటీవల సౌత్ కొరియా స్పోర్ట్స్ యూనివర్సిటీని విజిట్ చేయడం జరిగిందని, వారి మెనేజ్‌మెంట్‌తో మాట్లాడటం,తెలంగాణలో స్పోర్ట్స్‌ను అభివృద్ధి చేయాలని వారితో ఒప్పందం కూడా జరిగిందని వెల్లడించారు. అందరి ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని తెలంగాణలో వచ్చే అకాడమిక్ ఇయర్‌లో ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. 'ఖేల్ ఇండియా' నిర్వహణను తెలంగాణకు ఇవ్వాలని కేంద్రానికి విన్నవించామన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఆలోచనతో ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా ఇటీవల ఢిల్లీలో స్పోర్ట్స్ మినిస్టర్‌ను కలిసినట్లు తెలిపారు. రాబోయే కేట్ ఇండియా స్పోర్ట్స్,నేషనల్ స్పోర్ట్స్ ఈవెంట్స్‌ని తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాలని, అద్భుతంగా నిర్వహిస్తామని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.2036లో జరగబోయే ఒలింపిక్స్ గేమ్స్‌ని ఇండియాలో నిర్వహించాలని ప్రధాని మోడీకి ఆలోచన ఉందని, 2036 ఒలింపిక్స్ నిర్వహణ బిడ్డింగ్‌ను భారత్ గెలిస్తే, ఈ ఒలింపిక్స్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం ఇవ్వాలని కేంద్రాన్ని కోరామన్నారు. ఈమేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో మన స్టేడియంలను తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రికి తెలిపామన్నారు. ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని మంత్రికి చెప్పినట్లు వెల్లడించారు. తొందరలో ఈ దేశంలో జరిగే ఏ క్రీడలైనా... క్రికెట్‌తో సహా తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యంగా గచ్చిబౌలి ప్రాంతం నుంచే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం క్రీడలకు వేదికగా అవ్వడానికి అందరి భాగస్వామ్యం అవసరమన్నారు. దేశంలోనే క్రీడకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, మాజీ ఎంపీ వేణుగోపాలచారి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొన్నారు.

# అదంతా హై'డ్రామా'

>> మండిపడ్డారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై ఆయన పలు విమర్శలు గుప్పించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు అని, ప్రజల పక్షాన నిబద్ధతగా పనిచేసిన వ్యక్తి అని, ఆయన్ను ఇబ్బంది పెట్టాలని ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. ఆయనను ఆర్థికంగా దెబ్బకొట్టాలని కాంగ్రెస్ సర్కార్ చూస్తోందని విమర్శించారు. అక్రమంగా కాలేజీలు నిర్మించాలని నిరూపిస్తే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కూలగొడతారని స్పష్టం చేశారు. ప్రభుత్వం శాశ్వతం కాదని రాజకీయ ప్రేరేపితంతో అధికారులు అత్యుత్సాహంతో వ్యవహరించొద్దని హితవు పలికారు. హైడ్రాకు తాము వ్యతిరేకం కాదని, ఆయన అక్రమ కట్టడాలు ఉంటే కూల్చివేయాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 99 ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ల పెంపునకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి కాలేజీలకు మాత్రం అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలల్లో రూ.65వేల కోట్లు అప్పు చేసిందని, ఐదు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం చేయబోయే అప్పు రూ.4లక్షల 87వేల 500 కోట్లు అని పేర్కొన్నారు. రుణమాఫీపై మంత్రులు తలా తోకలేని మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. వెంటనే రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ సర్కార్‌ను డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో డెంగీ కేసులు పెరుగుతుండటంపై హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. డెంగీ కేసులు 36శాతం పెరిగాయన్న ఆయన ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సమీక్ష కూడా చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేవన్న హరీశ్‌రావు ప్రజల ఆరోగ్యం కంటే ఏదైనా ముఖ్యమైనది ఉందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్థంగా మారిందని,తెలంగాణలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

తేది : 26-08-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.2.20,
కృత్తిక మ.3.54,
వర్జ్యం ఉ.7.43-9.18
దు.మ.12.43-1.33,
2) మ.3.14-4.04
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో ప్రమోషన్లు పొందుతారు. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**వృషభం :** సంఘంలో గౌరవం పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆస్తి వ్యవహారాలలో అగ్రిమెంట్లు కుదురుతాయి.

**కర్కాటకం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు ఏర్పడుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:**పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. శుభవార్తలు.

**ధనుస్సు:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**మకరం:** శ్రమాధికంతో కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**మీనం :** ఉద్యోగాలలో ఎదురైన చిక్కులు తొలగుతాయి. సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గోదావరి ప్రాజెక్టులు వెలవెల.. కృష్ణా ప్రాజెక్టులు జలజల

>> 50వేల క్యూసెక్కుల లోపునీరు మాత్ర మే వరదగా వచ్చింది. ఆదివారం వచ్చిన 34952 కూసెక్కుల వరదనే ఈ ఏయేటి అతిపెద్ద వరదగా చెప్పుకోవచ్చు అందుకే ఆది వారం ఉదయం6 గంటలకు ఎస్సారెస్పీలో 53.284 టిఎంసిలు ఉంటే సాయంత్రం ఆరుగంటలకు నీటి మట్టం 54.62 అంటే పన్నెండు గంటల్లో 1.336 టిఎంసిల నీటి మట్టం పెరిగింది.ఎస్సారెస్పీలో పూడిక వుండటంతో దాని గరిష్ఠనీటి నిల్వ సామర్థ్యంను 120 టిఎంసిల నుంచి 80.05టిఎంసిలకు సవరించారు. ఏదీ ఏమైనా ఎస్సారెస్పీ స్థాపితనీటి నిల్వసామర్థ్యం 120 టిఎంసిలను ప్రామాణికంగా తీసుకొంటే జలాశయంలో సగం కూడా నీరు నిండలేదు. మరోవైపు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో జలకళ సంతరించుకొంది. గత సంవత్సరం కృష్ణా నదిలో నీటి జాడలే కనపడలేదు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పోట్లాటలు అనేక పర్యాయాలు జరిగాయి. నవంబర్ 29 రాత్రి ఎన్ఎస్‌పి ఆనకట్టపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు చొచ్చుకొని రావడంతో పెద్ద వివాదం జరిగింది. ఈ యేడు జూరాల ప్రియదర్శి నుంచి మొదలు కొని పులిచింతల వరకు నిండు కుండలు తలపిస్తున్నది. ప్రియదర్శిని జూరాలలో 9.66టిఎంసిల గరిష్ఠ నీటి నిల్వకు గాను 9.36 టిఎంసిల నీరు నిల్వ ఉంది. శ్రీశైలంలో గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యంకు గాను 215.81టిఎంసిలకు గాను 211.96 టిఎంసిలు నీరు వచ్చిచేరింది. నాగర్జునసాగర్‌లో 312.05టిఎంసిల గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యంకు 310.85టిఎంసిల నీరు వచ్చి చేరింది.పులిచింతలలో 45.77 టిఎంసిలకు గాను 45.62టిఎంసిలనీరు వచ్చింది. గత ఏడాది అతి తక్కువ నీరు ఎగువ నుంచి వరద రూపంలో వచ్చింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 313370
2nd Prize Rs.7000/- 21677
3rd Prize Rs.3500/-
02076 13954 20890 22743 28518
29566 32610 66160 75213 88181
4th Prize Rs.200/-
0049 1231 1822 2656 4168
4536 4746 6482 7858 8630
5th Prize Rs.100/-
1150 1489 3019 4927 5430
6256 6915 7991 8299 8746
6th Prize Rs.50/-
0058 1613 2991 5270 6635 8418
0083 1620 3134 5321 6949 8431
0325 1648 3138 5335 7073 8528
0388 1751 3142 5399 7085 8749
0480 1818 3256 5418 7234 8816
0532 1930 3448 5523 7274 8935
0611 2147 3702 5533 7362 8984
0643 2242 3929 5637 7401 9126
0650 2407 4041 5639 7518 9421
0738 2518 4319 5689 7692 9485
0765 2581 4707 6065 7734 9500
0877 2583 4804 6066 7747 9599
0895 2655 4851 6124 7926 9790
1114 2718 4978 6175 7960 9909
1151 2835 5073 6362 7975 9936
1356 2985 5147 6522 8016
1592 2990 5231 6611 8148

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 854806
2nd Prize Rs.7000/- 78257
3rd Prize Rs.3500/-
01390 02792 11992 24343 68454
73757 77523 80438 91808 93461
4th Prize Rs.200/-
0200 1867 2161 3136 5543
5948 7769 8553 9800 9949
5th Prize Rs.100/-
0000 0377 0640 2947 4341
6305 6475 8498 9050 9691
6th Prize Rs.50/-
0084 2219 3474 4480 6253 8719
0249 2372 3556 4689 6448 8938
0286 2383 3572 4984 6523 8952
0535 2409 3708 5264 6591 8965
0793 2587 3740 5280 7002 9069
0865 2638 3749 5362 7028 9080
0874 2688 3785 5438 7216 9188
0926 2785 3864 5476 7291 9299
0975 2801 3884 5529 7409 9412
1089 2809 3997 5535 7557 9597
1255 2833 4113 5692 7561 9729
1554 2944 4200 5715 7707 9796
1733 3030 4226 5962 7843 9822
1876 3115 4232 6074 7898 9917
1932 3137 4373 6089 8103 9921
1944 3155 4424 6195 8324
2129 3418 4431 6209 8502

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 754126
2nd Prize Rs.7000/- 38238
3rd Prize Rs.3500/-
01717 09674 24373 31024 48604
50172 54340 70794 72257 89914
4th Prize Rs.200/-
0049 0117 1396 1783 2282
4545 5850 6082 8284 9364
5th Prize Rs.100/-
0202 1803 3608 4079 4146
4558 4713 5637 6522 9060
6th Prize Rs.50/-
0158 2353 3996 5757 7197 8382
0253 2564 4022 5981 7291 8554
0356 2712 4044 6013 7306 8620
0400 3136 4218 6074 7408 8865
0544 3290 4219 6270 7442 8940
0597 3446 4305 6382 7588 8954
0709 3456 4322 6384 7768 9054
0731 3550 4357 6397 7783 9104
0889 3651 4567 6480 7791 9144
1009 3685 4735 6712 8002 9166
1122 3755 4821 6771 8043 9435
1327 3765 4833 6826 8139 9471
1347 3797 4890 6827 8180 9482
1401 3819 5027 6841 8213 9516
2012 3980 5321 6901 8296 9624
2105 3984 5411 6934 8317
2342 3994 5487 7166 8332

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 923848
2nd Prize Rs.7000/- 54033
3rd Prize Rs.3500/-
02157 02669 09577 16770 21698
40597 65758 72446 74801 76604
4th Prize Rs.200/-
1015 1411 1584 2743 4960
5114 6335 8074 8737 9553
5th Prize Rs.100/-
1076 1268 1807 2089 2849
3971 4179 8452 9341 9723
6th Prize Rs.50/-
0036 1382 2516 4041 6177 8608
0224 1397 2598 4327 6388 8799
0289 1405 2613 4432 6408 8808
0461 1431 2709 4570 6418 8931
0554 1458 2813 4581 6552 9040
0577 1522 2870 4646 6781 9160
0689 1566 3026 4768 6954 9175
0744 1740 3089 4799 7026 9202
0848 1750 3344 4857 7414 9250
0931 1915 3418 5097 7428 9418
1032 1940 3518 5117 7563 9549
1068 2010 3667 5284 7709 9829
1146 2184 3713 5294 7881 9842
1260 2271 3723 5438 7998 9917
1274 2370 3724 5627 8259 9969
1317 2401 3761 5769 8482
1340 2475 3951 6095 8523

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 926285
2nd Prize Rs.7000/- 44344
3rd Prize Rs.3500/-
06373 10613 12623 21752 31453
34047 38496 61196 83545 86624
4th Prize Rs.200/-
1959 2235 3258 4807 4905
5778 6536 7590 8594 9865
5th Prize Rs.100/-
2221 2322 2429 3160 5402
5814 6838 8314 9516 9572
6th Prize Rs.50/-
0064 2077 3893 5065 6583 8194
0076 2115 3969 5171 6723 8240
0271 2158 4019 5361 6799 8289
0663 2248 4026 5520 6898 8653
0673 2332 4130 5548 6911 8757
0890 2375 4202 5632 6936 8776
1010 2633 4270 5645 6978 8818
1017 2676 4299 5660 7058 8853
1051 2789 4345 5683 7127 8950
1136 3141 4462 5699 7208 9048
1188 3173 4501 5944 7295 9309
1316 3312 4594 5945 7350 9318
1322 3338 4642 6000 7440 9556
1404 3356 4694 6150 7447 9665
1629 3574 4843 6329 7715 9733
1935 3743 5048 6443 7865
2001 3864 5060 6496 8056

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 474987
2nd Prize Rs.7000/- 31920
3rd Prize Rs.3500/-
08217 16592 22669 32802 44982
52218 78232 95076 98039 99096
4th Prize Rs.200/-
2157 2477 3444 3999 6619
7298 7594 8716 9728 9958
5th Prize Rs.100/-
0147 1844 2296 2863 3791
6330 7879 7908 8969 9842
6th Prize Rs.50/-
0065 2688 4683 6327 7319 9093
0315 2827 4687 6332 7370 9118
0360 2918 4715 6371 7484 9133
0424 2955 5015 6399 7485 9146
0783 3101 5045 6465 7664 9183
0787 3359 5062 6634 7783 9197
0795 3633 5121 6767 7827 9200
0884 3687 5196 6786 7858 9307
0910 3996 5240 6841 7935 9368
0986 4001 5271 6912 8023 9409
1131 4007 5335 6995 8438 9413
1142 4252 5421 7001 8458 9450
1253 4278 5501 7081 8695 9832
1771 4460 5510 7137 8873 9880
2591 4468 5710 7178 8929 9887
2602 4507 5884 7189 8999
2605 4573 6104 7291 9040

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 885469
2nd Prize Rs.7000/- 83214
3rd Prize Rs.3500/-
00868 45405 50367 52040 56216
57950 63266 64289 93751 98428
4th Prize Rs.200/-
1177 2621 2814 3445 3866
6204 6902 8800 9502 9512
5th Prize Rs.100/-
0491 1153 1773 2350 4019
4746 4809 4838 9180 9662
6th Prize Rs.50/-
0174 1807 3886 5935 7025 8337
0211 2013 3951 6021 7047 8456
0222 2109 4131 6023 7206 8516
0351 2402 4189 6078 7247 8521
0847 2435 4339 6108 7269 8560
1006 2439 4344 6413 7417 8621
1009 2513 4461 6496 7563 8854
1078 2713 4555 6587 7633 8983
1080 2873 4771 6652 7642 9107
1173 2948 4801 6723 7851 9202
1221 2965 5113 6731 7863 9356
1268 3487 5242 6765 7868 9494
1289 3521 5450 6801 7915 9496
1340 3658 5559 6815 7917 9848
1455 3827 5602 6818 8109 9883
1610 3841 5837 6940 8150
1637 3882 5856 6989 8199

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 685282
2nd Prize Rs.7000/- 41977
3rd Prize Rs.3500/-
17851 28335 39428 41627 52796
63687 74407 85799 96185 96718
4th Prize Rs.200/-
0161 0665 1579 1620 1729
2003 2092 3428 4265 5127
5th Prize Rs.100/-
3642 3776 4412 4450 7126
7173 7787 7969 8332 8647
6th Prize Rs.50/-
0044 1684 3802 5279 6726 8465
0288 2001 3920 5295 6829 8638
0289 2109 3949 5328 6873 8804
0393 2127 4078 5485 6934 8812
0438 2252 4182 5530 7049 9114
0444 2336 4221 5599 7084 9214
0657 2471 4280 5610 7220 9339
0769 2847 4281 5675 7302 9520
0773 3118 4403 5862 7354 9606
0960 3285 4638 5868 7741 9616
1022 3462 4748 6012 7742 9625
1038 3558 4758 6024 7755 9708
1083 3632 4770 6101 7834 9740
1095 3734 4861 6122 7897 9819
1493 3769 5109 6321 8018 9905
1511 3774 5194 6560 8255
1523 3775 5239 6643 8289

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 315675
2nd Prize Rs.7000/- 38853
3rd Prize Rs.3500/-
13553 27411 33832 40810 55195
67822 72031 76047 77244 96327
4th Prize Rs.200/-
0018 0026 1364 4459 4631
4655 5307 7019 7779 9245
5th Prize Rs.100/-
0129 2603 3092 4480 7445
8654 8741 8985 9502 9902
6th Prize Rs.50/-
0015 1647 2928 4822 6186 7703
0149 1651 2959 4841 6465 7741
0382 1722 3025 4999 6556 7773
0721 1746 3119 5040 6560 7831
0724 1874 3177 5137 6675 7992
0801 1951 3319 5161 6759 8054
0811 2080 3363 5190 6863 8107
0848 2118 3414 5281 6934 8141
0994 2229 3879 5388 6968 8264
1011 2258 3989 5497 7153 8372
1079 2476 4046 5511 7250 8651
1138 2583 4140 5517 7395 8795
1168 2693 4147 5598 7454 9128
1209 2713 4150 5688 7468 9134
1302 2826 4232 5978 7494 9296
1598 2876 4500 6028 7562
1644 2915 4780 6110 7584

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 589294
2nd Prize Rs.7000/- 55543
3rd Prize Rs.3500/-
00586 04053 08398 14630 39383
40461 50903 86984 94389 95849
4th Prize Rs.200/-
0037 0507 1350 1797 3912
6289 7959 8306 8411 9032
5th Prize Rs.100/-
0002 0022 0100 3654 5484
6872 7474 9230 9591 9699
6th Prize Rs.50/-
0174 2296 3776 5462 6952 8331
0226 2391 3827 5467 6982 8353
0353 2416 3836 5624 7027 8493
0425 2537 3951 5679 7099 8550
0441 2574 4012 5985 7105 8626
0529 2912 4041 6083 7190 8672
0616 2982 4206 6088 7390 8790
0677 2985 4397 6095 7464 8816
0827 3106 4431 6217 7493 8823
1007 3191 4498 6480 7531 8936
1096 3366 4578 6488 7656 9090
1521 3525 4599 6620 7675 9095
1856 3596 4985 6621 7807 9122
1858 3597 5139 6657 7818 9520
1916 3650 5156 6690 8063 9633
1943 3719 5277 6691 8156
2161 3756 5434 6749 8159

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 173835
2nd Prize Rs.7000/- 27866
3rd Prize Rs.3500/-
16323 27430 38452 49381 49854
51661 62728 73693 84776 95686
4th Prize Rs.200/-
1438 2083 2094 2206 2460
3032 3238 5903 9258 9546
5th Prize Rs.100/-
0032 0585 1094 1106 4306
5546 5727 6333 6413 7347
6th Prize Rs.50/-
0028 1425 2900 4434 6281 8579
0037 1506 2995 4505 6328 8628
0191 1514 3011 4554 6370 8722
0307 1656 3119 4679 6401 8763
0322 1761 3174 4770 6511 8875
0423 1785 3258 4832 6865 8894
0548 2060 3303 5150 6952 8944
0645 2124 3505 5305 7136 8959
0821 2292 3526 5316 7345 9121
0825 2442 3624 5495 7364 9133
0839 2453 3643 5527 7502 9144
0908 2468 3810 5630 7803 9289
1065 2469 3903 5654 8011 9878
1218 2636 3905 5669 8175 9913
1243 2751 4105 5733 8183 9989
1321 2851 4408 6035 8249
1390 2854 4433 6142 8268

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 922133
2nd Prize Rs.7000/- 65504
3rd Prize Rs.3500/-
31852 32985 41225 43389 45217
49125 54538 57072 87634 93172
4th Prize Rs.200/-
0953 1807 2710 4358 4948
6195 6669 8514 9670 9998
5th Prize Rs.100/-
0595 0698 0880 2485 3944
4245 4506 6153 9501 9615
6th Prize Rs.50/-
0057 1019 2437 4514 6216 8317
0102 1115 2471 4544 6244 8333
0198 1299 2563 4653 6345 8694
0331 1309 2587 4674 6365 8746
0386 1358 2606 4738 6405 8902
0458 1473 2884 4860 6588 9205
0632 1481 3460 4909 6774 9223
0649 1485 3464 4917 6834 9295
0666 1512 3788 4979 6882 9315
0767 1600 3983 5105 6972 9369
0811 1749 4061 5274 7754 9455
0834 1776 4079 5358 7925 9647
0836 1871 4112 5590 7948 9690
0933 1926 4155 5659 7976 9868
0945 2082 4243 5673 7983 9973
0968 2286 4298 5972 7995
0976 2311 4464 6168 8259

# జాతి నిర్మాణానికి మహిళా సాధికారతే సోపానం

### ఆ దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది

### ఐఫియా, టిఆర్‌టిఎఫ్ సదస్సులో మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** జాతి నిర్మాణం కావాలంటే మహిళా సాధికారతే సోపానమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళా సాధికరతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సాధికారితపై ఆదివారం హైదరాబాద్‌లోని స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో అఖిల భారత విద్యాసంఘాల సమాఖ్య(ఐఫియా), తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) సంఘాలు సంయుక్తంగా సద స్సును నిర్వహించాయి. ఈ సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి సంతకం మహిళా సాధికారత కొరకు ఆర్‌టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని మంత్రి పొన్నం తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి ఆర్‌టీసీ బస్సు ప్రయాణంలో ఇప్పటి వరకు 81 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాల మౌలిక వసతుల కల్పనలో మహిళా సంపూర్ణ భాగస్వామి చేయడం జరిగిందన్నారు. విద్యలో తారతమ్యాలు తగ్గించడం ద్వారా మహిళా సాధికారతను సాధించవచ్చుని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇందులో ఉపాధ్యాయులది గణనీయమైన పాత్ర అని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి, వారి న్యాయమైన కోరికలను తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే 10 సంవత్సరాలపాటు పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు కల్పించడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. దాంతో 25వేల మంది ఉపాధ్యాయులు పదోన్నతులు పొందారని తెలిపారు. త్వరలోనే ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా గ్రామీణ బాల, బాలికలకి ఉన్నతమైన విద్యాఅవకాశాల కల్పనకు కృషి చేయనున్నట్టు మంత్రి పొన్న ప్రభాకర్ తెలిపారు. సదస్సుకి ఐఫియా అధ్యక్షులు సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి సబ్‌కుమార్ కర్మకార్, స్టాన్లీ కళాశాలల ఛైర్మన్ కెవి కృష్ణారావు, టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రహసనంగా వ్యవసాయ బదలీలు

### ప్రభుత్వానికి ఫిర్యాదులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** వ్యవసాయ, సహకార శాఖల్లో బదిలీల వ్యవహారం ఒక ప్రహసనంగా తయారైంది. ఈ బదిలీల్లో అవినీతి చోటు చేసుకుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవసాయ శాఖలో జరిగిన బదిలీలపై ఇప్పటికే అగ్రీ డాక్టర్స్ అసోసియేషన్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే సహకార శాక్ష జరిగిన బదిలీలపై ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేయడం చర్చనీయాంశమైంది. బదిలీలకు సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలకు విరుద్ధంగా బదిలీ ఉత్తర్వులు ఇవ్వడాన్ని పలువురు అధికారులు, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సీనియార్టీని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా బదిలీలు చేసినట్లు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా 40 శాతం ఉద్యోగులను మాత్రమే బదిలీ చేయాల్సి ఉండగా, దానికి మించి ఉత్తర్వులు ఇచ్చినట్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఆప్షన్లు ఇచ్చిన వారికి వారు కోరుకున్న చోట్లకు అవకాశం ఉన్నా అక్కడ కాకుండా వేరే చోటకు, దూరంగా బదిలీల చేసినట్లు చెబుతున్నారు. కాగా వ్యవసాయ శాఖలో విస్తరణాధికారులు (ఏఈవో), మండల వ్యవసాయాధికారులు (ఎఒ), వ్యవసాయ అసిస్టెంట్ డైరక్టర్లు (ఎడిఎ), డిప్యూటీ డైరక్టర్లు, జాయింట్ డైరక్టరన బదిలీలు ఇటీవల చేపట్టారు. రుణ మాఫీ కారణంగా దానికి ఇబ్బందులు ఏర్పడకుండా వ్యవసాయ, సహకార శాఖల్లో ఈ నెల 20వ తేదీ వరకూ బదిలీల ప్రక్రియను పొడించారు. ఈ సమయానికి దాదాపు 900 మంది వరకూ బదిలీలు జరిగినట్లు ఉద్యోగులు చెబుతున్నారు.

# కేంద్ర ఏకీకృత పెన్షన్ పథకం ప్రకటన సరికాదు

### తక్షణమే ఉపసంహరించుకోవాలని

### టిసిపిఎస్‌ఇఎ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** కేంద్రం సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కోసం ఏకీకృత పెన్షన్ పథకం(యుపీఎస్)ను ప్రకటించడాన్ని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీసీపీఎస్ఈఎ) ఖండించింది. కేంద్రం యుపిఎస్ ప్రకటనను ఉపసంహారించుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణ కుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ డిమాండ్ చేశారు. కేంద్రం సీపీఎస్ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. చెందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకుండా.. 25 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకి 50 శాతం పెన్షన్ గ్యారంటీ ఉంటుందని, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకి 60 శాతం పెన్షన్ ఇస్తామని వెల్లడించడం శోచనీయమన్నారు. యుపిఎస్ విధానం లోప భూయిష్టంగా ఉందని.. యుపిఎస్ అమలు ప్రకటనను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా యుపిఎస్ కాకుండా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆలోచించే పరిస్థితి ఉంటుందని తద్వారా ఉద్యోగులకి వారి కుటుంబాలకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో సీపీఎస్‌ను రద్దు కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో స్పష్టమైన హామీ ఇచ్చిందని వారు గుర్తు చేశారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి.. తెలంగాణలోని సీపీఎస్ ఉద్యోగులను వారి కుటుంబాలను ఆదుకోవాలని కృష్ణ కుమార్, భాస్కర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# హైడ్రా కూల్చివేతలను స్వాగతిస్తున్నాం

### రాజకీయ నాయకుల కబ్జాలను కూల్చివేయించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హైడ్రా పేరుతో అక్రమ కట్టడాల కూల్చివేత లను స్వాగతి స్తున్నట్టు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ తెలిపారు. కూల్చివేతలను ఇలాగే కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. శనివారం మాదాపూర్‌లో హైడ్రా అధికా రులు కూల్చివేసిన ఎన్ కన్వెన్షన్‌ను నారా యణ సిపిఐ నేతలతో కలిసి ఆదివారం పరిశీలిం చారు. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఉన్న చెరువులు, కుంటలు, కాలువలను బడా బాబులు కబ్జాచేసి కట్టడాలు నిర్వహించారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరంబోకు భూములు, చెరు వులు, ట్యాంకుల ఎఫ్‌టిఎల్ పరిధిలో ఇంజినీరింగ్ కాలేజీలు, ఫంక్షన్‌హాల్స్ అక్రమ నిర్మాణాలు చేపట్టారని విమర్శించారు. గతంలో మేము ఎన్నో పోరాటాలు చేశామని.. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. చెరువులు, కుంటలు నాళాలు ఖాళీ చేసేందుకు హైడ్రా ఏర్పాటు చేశారని.. ఎన్ కన్వెన్షన్ అధినేత హీరో నాగార్జున, బిగ్‌బాస్‌కే బాస్ అని అన్నారు. నాగార్జున సినిమా యాక్టర్.. సినిమాల్లో నటించడంతోపాటు బిగ్‌బాస్‌లోనే వందల కోట్లు వస్తాయని.. కానీ నాగార్జునకు ఎందుకు అంత కక్కుర్తి, చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఫంక్షన్‌హాల్ కట్టడం ఏమిటని ప్రశ్నించారు.

చెరువును ఆక్రమించి నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌లో సంపాదించిన డబ్బును కక్కించాలని నారాయణ డిమాండ్ చేశారు. నష్టపరిహారం కూడా కట్టించాలని.. అలా వచ్చిన డబ్బులతో పేదవారికి ఇల్లు కట్టించాలని నారాయణ డిమాండ్ చేశారు. మాజీమంత్రి మల్లారెడ్డి కబ్జాకోరని.. ఆయనతో పాటు మరికొంత మంది కబ్జాకోరులు న్నారని అన్నారు. వారు పైకి రాజ కీయ నాయకులుగా నటిస్తూ లోపల కబ్జాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో నాళాలు, చెరువులు కుంటలు, కబ్జాలు కావడంతో కేవలం 10 నిమిషాలు వర్షం పడితే నగరం నరకంగా మారుతోందన్నారు. మధ్యతరగతి పేదవారు నోటరీ భూముల్లో ఇల్లు కట్టుకున్నారని.. అలాంటి వారికి రెగ్యులర్ చేయాలని నారాయణ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టకుండా.. పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఏ పార్టీవారు అక్రమ నిర్మాణం చేపట్టినా కూల్చి వేయాలన్నారు. ఎంఐఎం వాళ్ల అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయాలని డిమాండ్ చేశారు. కోర్టులు కూడా అక్రమ నిర్మాణాల స్టే వ్యవహారంలో ఆచితూచి వ్యవహారించాలన్నారు.



కూల్చివేసిన ఎన్ కన్వెన్షన్‌ను పార్టీ నాయకులతో కలిసి పరిశీలిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

# చిత్రపురి కాలనీలో 225 విల్లాలకు మున్సిపల్ నోటీసులు

### 15 రోజుల్లో సమాధానం చెప్పాలని అల్టిమేటం

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 25, ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీలో వెలిసిన 225 విల్లాలకు మున్సిపల్ అధికారులు నోటీసులు అందజేశారు. జి+1 అనుమతి పొంది జి+2 నిర్మాణాలు చేపట్టారని, ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని, ఈ నిర్మాణాలు చేసిన వారు 15.రోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులలో అల్టిమేటం జారీ చేసినట్లు తెలిసింది. జి.ఓ నెంబర్ 658.ప్రకారం రోహౌసెస్ ఇళ్ల నిర్మించరాదని, ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు సూచించినట్లు సమాచారం. చిత్రపురి కాలనీ పాలకవర్గం గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో సఖ్యతగా ఉండి ఇష్టారీతిగా ఇళ్ల నిర్మాణం చేపట్టిందని సినీ పరిశ్రమలోని కార్మికులు ఆరోపిస్తున్నారు. 4,5.దశాబ్దాలుగా సినిమా పరిశ్రమలో పని చేస్తున్న అర్హులైన పేద కార్మికులకు ఇళ్ల కేటాయించకుండా, తమ చేయి తడిపిన వారికే ఇళ్ల కేటాయించుకున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. రోహౌసెస్ నిర్మించకుండా అపార్టుమెంట్‌లను నిర్మిస్తే సినీ కార్మికులందరి సొంతింటి కల నెరవేర్చవచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. జి+2గా ఇనిర్మించిన విల్లాలను కూల్చివేసి, ఇళ్ల కడితే 3.వేల మందికి ఇళ్ల వస్తాయని చిత్రపురి కాలనీలోని సినీ కార్మికులు అభిప్రాయపడుతున్నారు. పాలకవర్గ తప్పుడు నిర్ణయాలు, సొంత నిర్ణయాల వల్ల సొసైటీకి రూ.50.కోట్ల నష్టం జరిగిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. 15.రోజుల్లో చిత్రపురి కాలనీ సొసైటీ ఇచ్చే సమాధానం సంతృప్తికరంగా లేకపోతే కూల్చివేయడం తథ్యమని మున్సిపల్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చిత్రపురి కాలనీపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇక్కడ జరిగిన అనేక అవకతవకలను సరి చేయాలని, బాధ్యులపై చరట్టపరమైన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. ఇప్పటికే ఇక్కడ వెలిసిన 5.భారీ విల్లాలను గత వారంలో మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు. తాజాగా 225.విల్లాలకు నోటీసులు అందజేశారని, ఇవి కూడా కూల్చివేయడం ఖాయంగా కనిపిస్తుందని స్థానికులు భావిస్తున్నారు. కొంత మంది కార్మికులు విల్లాలకు అనుమతులున్నాయని పేర్కొంటున్నారు.

# ప్రభుత్వ భవనాలనూ కూల్చివేస్తారా?

### నెక్లేస్ రోడ్డు ఎక్కడుంది?

### జిహెచ్‌ఎంసి ఆఫీసు అడ్రస్ ఎక్కడ?

### ఎంపి అసదుద్దీన్ సూటి ప్రశ్నలు

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 25, ప్రభాతవార్త :** హైడ్రా కూల్చివేతలపై ఎఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దారుసలాంలోని ఎఐఎంఐఎం ప్రధాన కార్యక్రమంలో ఆదివారం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ మీడియాతో మాట్లాడుతూ ఎఫ్‌టిఎల్‌లో ఉన్న ప్రభుత్వ భవనాలను కూడ కూల్చి వేస్తారా అని ప్రశ్నించారు. నక్లెస్ రోడ్డు ఎఫ్‌టీఎల్‌లో ఉంది. ప్రభుత్వం నెక్లెస్ రోడ్డును తొలగిస్తారా, జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం కూడ నాలాపై ఉంది. నా చిన్న తనంలో లిబర్టి వద్ద బస్సు ఎక్కి స్కూల్‌కు వెళుతుండేవాడిని, అక్కడ నాలా ఉండేదని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. హిమాయత్ సాగర్ వద్ద ఉన్న కేంద్ర సంస్థ సిసిఎంబి కార్యాలయం భవనం, గోల్కొండ చెరువులోని గోల్ఫ్‌కోర్సు ఎఫ్‌టి ఎల్‌లో ఉన్నాయని, వాటిని కూడ ప్రభు త్వం కూల్చుతుందా లేదా ఏ నిర్ణయం తీసు కుం టుందో చూద్దాం అని అసదుద్దీన్ ఓవైసీ సంచ లన వ్యాఖ్యలు చేశారు. హైడ్రాకు చట్ట భద్రత లేదని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ వెల్లడించారు.



#### వక్ఫ్ బోర్డును విచ్ఛిన్నం చేయాలని బిజెపి చూస్తోంది

వక్ఫ్ బోర్డును విచ్ఛిన్నం చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తోందని, దేశంలోని ముస్లింలు బిజెపిపై ఆగ్రహంగా ఉన్నారని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. దారుసలాంలోని ఎంఐఎం ప్రధాన కార్యాయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డుకు వ్యతి రేకంగా బిజెపి బిల్లు ప్రవేశ పెడుతుందని, వక్ఫ్ బోర్డును అంతం చేయాలని బిజెపి భావి స్తున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ టార్గెట్

### ప్రభుత్వ ఖజానాకు ఆదాయమే లక్ష్యం

### తప్పనిసరి పరిస్థితుల్లో బెల్టు షాపులకు సరఫరా చేస్తున్న నిర్వాహకులు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇందుకోసం ఎక్సైజ్ శాఖ నుంచి అధిక ఆదాయం పొందే విధంగా చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ద్వారా నెలకు రూ.3 వేల కోట్లకు పైగానే ఆదాయం సమకూరుతున్నప్పటికీ మరింత రాబడి కోసం వైన్స్ షాపులకు టార్గెట్లు విధించినట్టు సమాచారం. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ ఏడాది అదనంగా రూ.5 వేల కోట్లు ఆదాయం ఎక్సైజ్ శాఖ ద్వారా సమకూర్చుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్స్ షాపులకు అదనంగా రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల మద్యం అదనంగా కొనుగోలు చేసి విక్రయించాలంటూ యజమానులకు టార్గెట్లు విధించినట్లు తెలిసింది. అయితే, గత నెల ఆషాఢమాసంలో ఎలాంటి శుభకార్యాలు జరుగలేదు. దీనికితోడు ఈనెల శ్రావణమాసం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయాయి. అయితే, ఈనెలలో వివాహాలు వంటి శుభకార్యాలు కూడా ఉండటంతో గత నెలతో పోలిస్తే మద్యం విక్రయాలు కాస్త మెరుగ్గా ఉన్నాయని మద్యం షాపుల యజమానులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం విధించిన టార్గెట్‌ను చేరుకోలేక పోతున్నామని వెల్లడించారు.

అసలే అమ్మకాలు లేని సమయంలో డిమాండ్‌కు మించి మద్యం కొనుగోలు చేయాల్సి రావడం తమకు తలకు మించిన భారంగా మారిందనీ, ప్రభుత్వం విధించిన టార్గెట్ చేరుకోవాలని అవసరానికి మంచి మద్యం కొనుగోలు చేస్తే ఖాళీగా షాపులో పెట్టుకోవాల్సి వస్తుందనీ, వడ్డీ వ్యాపారుల వద్ద వడ్డీకి అప్పు తెచ్చి మద్యం కొనుగోలు చేస్తే భారీగా నష్టపోవాల్సి వస్తున్నదని పేర్కొంటున్నారు. దీంతో ఓవైపు ప్రభుత్వం విధించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి, మరోవైపు వడ్డీలకు తెచ్చిన డబ్బులను చెల్లించడానికి తప్పని పరిస్థితుల్లో బెల్టు షాపులకు అడిగినంత మందు ముట్టజెప్పుతున్నట్లు పేర్కొంటున్నారు. దీంతో బెల్టు షాపులలో మద్యం విచ్చలవిడిగా దొరకడంతో పాటు వైన్స్ షాపులతో పోలిస్తే ధరలు కూడా తక్కువగా ఉండటంతో మందుబాబులు బెల్టు షాపులను ఆశ్రయించడంతో ప్రభుత్వానికి ఆర్థికంగా భారీగా నష్టం వస్తోంది. ఇదిలా ఉండగా, జనాభా ప్రాతిపదికన శ్లాబ్ ప్రకారం టెండర్ దక్కించుకున్నప్పటికీ నిర్ణీత కోటా అయిపోయిన తరువాత తాము చెల్లించే మొత్తంలో సుమారు 15 శాతం నష్టపోవాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందరు వైన్స్ షాపుల యజమానుల పరిస్థితి ఇలాగే ఉందని వాపోతున్నారు. అంటే ఓ ప్రాంతంలో రూ.50 లక్షల శ్లాబ్‌లో టెండర్ దక్కించుకుంటే పదిసార్ల వరకు ఐఎంఎల్ డిపోలో కొనుగోలు చేసిన మద్యానికి ఎలాంటి పన్ను ఉండదు. అంతకు మించి కొనుగోలు చేస్తే రూ.లక్షకు రూ.15 వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వం తమకు విధించిన టార్గెట్‌తో ఏరకంగా చూసినా తామే నష్టపోవాల్సి వస్తున్నదని మద్యం షాపుల యజమానాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# హుస్సేన్‌సాగర్ పరిరక్షణకు హైడ్రా పూనుకోవాలి

### జిల్లాల్లో హైడ్రా పోలిన వ్యవస్థ అనివార్యం

### ముఖ్యమంత్రి రేవంత్‌కు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హుస్సేన్ సాగర్ పరిరక్షణకు హైడ్రా పూనుకోవాలని బఫర్‌జోన్ కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తు కోరినారు. హుస్సేన్‌సాగర్‌కు చేరుకోవాల్సిన నీరు వరదలై ఇప్పటికే వీధుల్లోకి వస్తుందని ఇక ముందు ముందు రోడ్లు ముంపుకు గురయ్యే అవకాశం ఉంటుందని ఆయన లేఖలో వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జలాశయాలు, చెరువులు, కుంటలు ఫుల్ ట్యాంక్ లెవల్,బఫర్ జోన్ ఆక్రమించుకున్నోళ్ళపై కూడా హైడ్రా చర్యలు చేపట్టడమే కాకుండా పూర్తిగా ఆక్రమిత ప్రాంతాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొస్తున్నదని ఇది ఒక విధంగా మాంచి సక్సె అయిన ప్రయత్నం అని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జలాశయా నీటి నిల్వలకు ఆటంకం కలిగించేలా చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చి వేయడం స్వాగతించదలచిన విషయం అని ఆయన అన్నారు. ఆక్రమ నిర్మాణలు బహప్ జోన్‌లోని వాణిజ్య సంస్థలను కూడా తొలగించాలని ఆయన సూచించారు. జిల్లాలో కూడా చెరువులు కుంటలు దురాక్రమణకు జరుగుతున్నాయని బఫర్ జోన్‌లు గుర్తించే బాధ్యత కలెక్టర్లకు ఇవ్వాలని అదే విధగా హైడ్రాను పోలీన వ్యవస్థ అక్కడ కూడా ఒకటి రంగంలోకి దింపాలని ఆయన ముఖ్యమంత్రికి సూచించారు.

# ఉద్యోగులకు త్వరలో రెండు డిఎలు

### నిధులు సమీకరించాలంటూ ఆర్థిక శాఖకు ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు కరువు భత్యాలు (డిఎ) మంజూరు చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఉద్యోగులకు నాలుగు కరువు భత్యాతలు పెండింగ్ ఉన్నాయి. వీటిపై పలుమార్లు ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి కూడా చేశాయి. పెడింగ్ కరువు భత్యాల డిమాండ్‌ను సాధించేందుకు ఇప్పటికే తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు, తెలంగాణ గెజిటెడ్ అధికారులు, ఇతర సంఘాలతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ కూడా ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో కనీసం రెండు కరువు భత్యాలు అయినా విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సెప్టెంబరు నెలాఖరున లేదా అక్టోబరు మొదటి వారంలో కాని ఈ రెండు కరువు భత్యాలకు సంబంధించి పెండింగ్‌లను క్లీయర్ చేయనున్నట్లు తెలియవచ్చింది. ఇందుకు అనుగుణంగా అవసరమైన నిధులు సమీకరించాలంటూ ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సమాచారం.

# ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర సర్కార్ వడి వడిగా అడుగులు వేస్తోంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో దాని అమలు సాధ్యాసాధ్యాలపై కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ధనసరి అనసూయ, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉండే ఈ సబ్ కమిటీపై రాష్ట్ర ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో ప్రకటన చేసే అవకాశాలు ఉన్నట్లు తెలియవచ్చింది. వర్గీకరణకు అనుకూలంగా స్పందించిన కర్నాటక, తమిళనాడు, హర్యానా తదితర రాష్ట్రాలకు ఈ సబ్ కమిటీ పర్యటించి ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం చేయనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ ఉప సంఘం ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం చేసిన తదుపరి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్ల సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి.

# అక్రమ విద్యుత్ కనెక్షన్లపై స్పెషల్ డ్రైవ్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌ఎస్పీడీసీఎల్) పరిధిలో అక్రమ విద్యుత్ కనెక్షన్లపై అధికారులు దృష్టిసారించారు. విద్యుతన శాఖలోని విజిలెన్స్ బృందం దీనిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఇందులో భాగంగా కరీంనగర్ తదితర జిల్లాల్లో అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వాటిపై ఆకస్మిక తనిఖీలు, దాడులు నిర్వహించింది. పలు చోటన ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాన్స్‌ఫర్మర్ల నుంచి విద్యుత్‌ను అనధికారికంగా వినియోగిస్తున్నట సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లోని సబ్ స్టేషన్‌ల పరిధిలోని విద్యుత్ ట్రాన్మర్లు, లైన్లు, స్తంభాల నుండి వైర్లను లాగి ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా కరెంటును వినియోగిస్తున్నట్లు కనుగొన్నారు. అక్రమగా కరెంటు చౌర్యానికి పాల్పడతున్న వారిపై విద్యుత్ శాఖ నియమావళి ప్రకారం కేసులు నమోదు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

# గిరిజన, సాంఘిక సంక్షేమంలో బదలీలు పూర్తి

### ఒక్క గిరిజన గురుకులాల్లో 2,334 మంది

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణలోని గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థల పరిధిలో బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి అయింది. ఇందులో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఆ శాఖ అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం ఎస్టీ గురుకుల టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి సంపూర్ణంగా ముగిసిందన్నారు. మొత్తం 2,334 మందికి బదిలీలు జరిగినట్లు తెలిపారు. ఇదే సమయంలో మరో 195 మందికి ప్రమోషన్లు కల్పించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల విద్యాలయాల్లో 86 మంది హెడ్‌మాస్టర్లు, 695 మంది స్కూల్ అసిస్టెంట్లు, 1,553 మంది ఎస్జీటీలు ప్రయోజనం పొందినట్లు వివరించారు. కాగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలో బదిలీలు, పదోన్నతులు సజావుగా జరిగినట్లు ఆ సొసైటీ కార్యదర్శి ఎ వర్షిణి తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జీనియార్టీ జాబితాల ఆధారంగా, ఉద్యోగుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని బదిలీలు చేశామన్నారు. 317 జివోకు సంబంధించి 570 మందికి కేటాయింపులు జరిపినట్లు చెప్పారు. ఖాళీలను బట్టి 555 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 256 మంది అదనపు ఉద్యోగులకు పున:కేటాయింపులు, 17 క్యాడర్లలో 854 మందికి పదోన్నతులు, 1,928 మంది ఉద్యోగుల బదిలీలు, మరో 1,452 మందికి డైరక్టు రిక్రూట్‌మెంట్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు వివరించారు.

# ఆరు ఖాతాలతో రూ.175 కోట్ల అక్రమ లావాదేవీలు

### హైదరాబాద్ షంషీర్‌గంజ్ ఎస్‌బిఐలో లూటీ

### దుబాయ్‌లో ఉండే సైబర్ నేరగాళ్లకు సహకరించిన ఇద్దరు ఆటోడ్రైవర్ల అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** దుబాయ్‌లో ఉంటూ భారత్‌లో సైబర్ నేరా లకు పాల్పడుతూ ఇక్కడి నుంచి వందల కోట్ల రూపాయలను లూటీ చేస్తున్న బడా క్రిమినల్స్‌కు బ్యాంకు ఖాతాలు అందిస్తూ కమీషన్ పొందుతున్న ఆటో డ్రైవర్లుగా వున్న ఇద్దరు లోకల్ నేరగాళ్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. వీరిద్దరు ఆరుగురు స్థానికుల పేరిట బ్యాంకు ఖాతాలు తెరిపించి వీరి పాస్ బుక్కులు, చెక్ బుక్కులను, ఎటిఎం కార్డులను దుబాయ్‌లోని బడా సైబర్ నేరగాడితో పా టు అతని అనుచరులకు అందించినట్లు తేలింది. ఈ యేడాది మార్చి, ఏప్రిల్ నెలల మధ్య సైబర్ నేరగాళ్లు షంషీర్‌గంజ్ ఎస్‌బిఐ శాఖలో గల ఆరు ఖాతాల నుంచి 175 కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిపి సైబర్ నేరాల వల్ల లూటీ చేసిన నగదును క్రిప్టో కెరెన్సీ సహా ఇతర మార్గాల ద్వారా దుబాయ్‌కు పంపిపట్లు సెక్యూరిటీబ్యూరో అధికారులు తేల్చారు. దీనికి సంబంధించిన వివ రాలను సెక్యూరిటీబ్యూరో డిజి శిఖాగోయల్ ఆదివారం మీడియాకు వెల్లడించారు.

విదేశాల్లో ఉంటూ భారత్‌లోని లోకల్ నేరగాళ్లతో కలిసి ఇక్కడ సైబర్ నేరాల ద్వారా అమాయకుల నుంచి వందల కోట్ల రూపాయలను లూటీ చేస్తున్న బడా నేరస్తులకు సహకరిస్తున్న ఇద్దరు చోటా క్రిమినల్స్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఈ తరహా నేరగాళ్లు అనేక మంది పట్టుబడగా తాజాగా విజయనగర్ కాలనికి చెందిన మహమ్మద్ షోయబ్ తాఖీర్ (34), మొగల్‌పురాకు చెందిన మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్ (49) అనే ఇద్దరు ఆటో డ్రైవర్లు దుబాయ్ కేంద్రంగా వుంటూ సైబర్ నేరాలకు పాల్ప డుతున్న ఓ బడా నేరగాడు అతని అనుచరులు ఐదుగురికి హైదరాబాద్‌లో ఏజెంట్లుగా లోకల్ నేరగాళ్లుగా వుంటున్నారు. వీరిద్దరు తమకు తెలిసిన కొందరు రోజువారి కూలీలు, సామాన్యుల చేత స్థానిక బ్యాంకుల్లో కరెంటు ఖాతాలను తెరిపించి వారి పాస్ పుస్తకాలు, చెక్కు బుక్కులను, ఎటిఎ ం కార్డులను తీసేసుకుంటారు. ఇందుకుగాను వారికి కొంత డబ్బులు ఇస్తారు. ఆనక కూలీలు, సామాన్యుల పేరిట వున్న బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్కు బుక్కులను, ఎటిఎం కార్డులను మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లు దుబాయ్ లోని తమ బాస్‌గా వుండే బడా నేరగాడితో పాటు అతని అనుచరులకు ఇచ్చేసి వారు ఇచ్చే నజరానాలు తీసుకుంటారు.

ఇలా మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లు ఆరుగురు వ్యక్తుల బ్యాంకు పాస్ పుస్తకాలు, చె క్కు బుక్కులను, ఎటిఎం కార్డులను అక్రమంగా సంపాదించారు. ఇక ఈ ఇద్దరు నేరగాళ్లు ఇచ్చిన బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్కు బుక్కుల ద్వారా దుబాయ్‌లో వుండే బడా సైబర్ నేరగాడు, అతని అనుచరులు భారత్‌లో తమ ముఠా నిర్వహించే సైబర్ నేరాల తాలూకు డబ్బులలో అధిక భాగం ఈ ఆరు ఖాతాల ద్వారా డ్రా చేయించారు. ఈ యేడాది మార్చి, ఏప్రిల్ నెలల మధ్య కేవలం రెండు నెలల కాలంలో షంషీర్‌గంజ్ ఎస్‌బిఐలో ఆరు ఖాతాల ద్వారా రూ.175 కోట్ల అక్రమ లావాదేవీలు జ రిగాయి. ఇక్కడ జరిగిన అక్రమ నగదు లావాదేవీల వెనుక మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్‌బిన్ అహ్మద్ బవజీర్‌ల హస్తం వున్నట్లు తేలింది.

మొదట ఆరు ఖాతాదారులను విచారించగా తమ వెనుక వున్నది మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లుగా వారు చెప్పారు. దీంతో మహమ్మద్ షోయబ్ తాఖీర్, మహమ్మద్ బిన్ అహ్మద్ బవజీర్‌లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. కాగా ఈ బ్యాంకు నుంచి సైబర్ నేరగాళ్లు అక్రమంగా జరిపిన లావాదేవీలతో దోచుకున్న సొమ్ములో అధిక భాగం క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్‌లోని బడా సైబర్ నేరగాడు వాడి అనుచరులకు చేరినట్లు తేలింది. కాగా ఎవరికి పడితే వారికి బ్యాంకు పాస్ పుస్తకాలు, చెక్ బుక్కులు, ఎటిఎం కార్డులు ఇవ్వవద్దని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ తెలిపారు. సైబర్ నేరగాళ్ల అక్రమాలకు సహకరించవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

వార్త

రాపిడిలేనిదే రత్నం ప్రకాశించదు. అలాగే కష్టాలను తట్టుకోలేని మానవుడు ఏ నాటికీ పరిపూర్ణత పొందలేడు.

-చార్లెస్ డీగాల్

# యుద్ధభూమిలో 'శాంతి' కపోతం!

ప్రధాని నరేంద్ర మోడీ ఈ వారంలో నిర్వహించిన యూరోప్ పర్యటనలో భారత్‌కొత్త విదేశాంగ విధానానికి తెరలేపిందన్న సూచన కనిపించింది. ఇది మంచి విధానమాకాదా అన్నది మున్ముందు నిర్ధారణ అవుతుంది. అయితే ఈపర్యటన ద్వారా తాము ఎవ్వరికీ దూరం కాదు. ఎవ్వరికీ చేరువకూడా కాదన్న వైఖరిని ప్రదర్శించింది. స్పష్టంగా చెప్పాలంటే తాము తటస్థ వైఖరితోనే ఉన్నామని ప్రధాని నరేంద్రమోడీ పర్యటన రుజువుచేసింది. యూరోప్‌లోని పోలండ్, ఉక్రెయిన్ దేశాల్లో మోడీపర్యటన ముఖ్యంగా ఉక్రెయిన్ పర్యటన ఇప్పుడు ప్రపంచదేశాలను ఆకర్షించింది. ప్రత్యేకించి అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ఈ పర్యటనను ముందు విమర్శించినా తర్వాత పరిశీలనాత్మక దృక్పథంతో వ్యవహరించాయి. పోలెండ్ పర్యటన సర్వసాధారణంగానే కనిపించినా ప్రధాని ఉక్రెయిన్ పర్యటనమాత్రం ప్రపంచనేతల దృష్టిని భారత్‌వైపు మళ్లించేలా చేసింది. వాస్తవానికి నాటోకూటమిలో పోలెండ్ చేరిన తర్వాత ఈరెండు దేశాల్లోను భారత ప్రధానులుకానీ అధ్యక్షులు కానీ పర్యటించలేదు. పోలెండ్ నాటోలో చేరిన తర్వాత భారత్ ప్రధాని తొలిసారి నిర్వహించిన పర్యటన అని చెప్పాలి. అలాగే 26 ఏళ్లక్రితం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించిన ఉక్రెయిన్‌లోను భారత ప్రధానులు పర్యటించలేదు. ఉక్రెయిన్‌పై ప్రకటించిన దండయాత్ర తర్వాత గడచిన మూడేళ్లుగా ఉక్రెయిన్ మరుభూమిని తలపిస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధవిరమణకు జోక్యంచేసుకోవాలని వాస్తవానికిభారత్‌పై పశ్చిమదేశాల ఒత్తిడికూడా తీవ్రస్థాయిలోనే ఉంది. అయినప్పటికీ భారత్ తటస్థంగానే ఉంటూ వచ్చింది. యుద్ధాలశకం ముగిసిందని, చర్చలు, సంప్రదింపులు, దౌత్యపరంగానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెపుతూ వచ్చింది. యుద్ధంవల్ల నష్టంతప్ప ఒరిగేదేమీ లేదని కూడా భారత్ చెపుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ప్రధానిగా మూడోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత మోడీ నిర్వహించిన యూరోప్ పర్యటన మొట్టమొదటి పర్యటనగానే భావించాలి. అందులోనూ యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో చేసిన పర్యటన అక్కడి పరిస్థితులను భారత్ కూడా స్వయంగా పరిశీలించినట్లవుతుంది. పోలెండ్‌లో తన పర్యటనను ముగించుకున్న ప్రధాని ఏకాఏకిన 11 గంటలపాటు రైలులోనే ప్రయాణించి మొత్తం యుద్ధభూమిని సందర్శించగలిగారు. అనంతరం జరిగిన ద్వైపాక్షిక భేటీలోకూడా రెండుదేశాలు ముందు పరస్పరం చర్చించుకోవాలని, శాంతి నెలకొల్పేందుకు భారత్‌సర్వత్రా సంసిద్ధంగా ఉంటుందని ప్రకటించి మోడీ ఇప్పుడు ప్రపంచ దేశాలకు మార్గదర్శకులయ్యారు. గతంలోఇటలీ, టర్కీ వంటి దేశాలు కూడా మధ్యవర్తిత్వానికి ముందుకు వచ్చాయి. అలాగే మరొకదశలో చైనాకూడా మధ్యవర్తిత్వానికి ముందుకువచ్చింది. కానీ పరిస్థితులు అప్పటికే చేయి దాటిపోయాయి. ఒకరిపై ఒకరు క్షిపణులతో దాడులకు ఉపక్రమించడం, ప్రపంచంలోనే అతిపెద్ద అణుకేంద్రంగా ఉన్న ఝపోరిఝియాపైనా క్షిపణుల దాడులు జరగడం వంటివి ఎదురవుతున్న ముప్పును ప్రపంచదేశాలు గుర్తించాయి. నాటోకూటమి 75ఏళ్ల వార్షికోత్సవం సందర్భంలో ప్రధానిమోడీ రష్యాలో పర్యటించడం అమెరికాకు ఒకింత ఆగ్రహం కలిగించినా తర్వాత అమెరికా ఆగ్రహాన్ని కూడా భారత్ చల్లార్చగలిగింది. పాశ్చాత్యదేశాలతో సత్వరమే రష్యాను ఉక్రెయిన్ సులువుగా జయిస్తుందని భావించిన అమెరికా ఆశలు కూడా అడుగంటాయి. అందువల్లనే ఇప్పుడు చర్చలవైపు భారత్‌ను దూతగా పంపించిదన్న సంకేతాలు కూడా వెలువడుతున్నాయి. గతంలో చైనా శాంతిదూతగా వ్యవహరించేందుకు ముందుకువచ్చినా ఆ ప్రతిపాదనల్లో ఎక్కువ రష్యాకు అనుకూలంగానే ఉన్నాయన్న విమర్శలతో వెనకడుగు వేసింది. ఈసమయంలో భారత్‌పై ఆశలు పెరగడం రెండు దేశాలు, అటు నాటో కూటమికి కూడా సహజమే. ఇదే అదనుగా భారతప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించి ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీభుజం తట్టారు. ఉక్రెయిన్ గడ్డమీది నుంచే రష్యా, ఉక్రెయిన్ దేశాలు రెండూ ముందు పరస్పర చర్చలకు రావాలని, అందుకు నాటోకూటమి వేదిక సిద్ధం చేస్తే భారత్ అందుకు అన్నివిధాలా సహకరిస్తుందని హింసను వీడాలని, పౌర నష్టంతోపాటు ఆస్తినష్టం, ఆర్థికనష్టం పెచ్చుమీరిపోతున్న ఉక్రెయిన్ ఈ ప్రతిపాదనను అంగీకరించేందుకు ముందుకు వచ్చినా ఆధునిక నియంతగా పేరుతెచ్చుకున్న పుతిన్ అంగీకరిస్తారన్నది అనుమానమే. అందువల్లనే ఇప్పుడు అగ్రరాజ్యాలన్నీ ఏకమై భారత్‌పై ఈ గురుతర బాధ్యతను మోపాయని పరోక్షంగా అర్థం అవుతోంది. భారత ప్రధాని ఉక్రెయిన్ జాతీయ జెండా దినోత్సవం సందర్భంగా ఆదేశ అధ్యక్షుడు ఆహ్వానం మేరకు వెళ్లినట్లు అధికారికంగా ప్రకటించినా శాంతిచర్చలవైపు ఆదేశాన్ని కూడా సమాయత్తం చేయడానికేనని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రెండున్నరేళ్లుగా యుద్ధం కొనసాగుతున్న తర్వాత ఇటలీ, జర్మనీల్లో జరిగిన జి-7 సదస్సుల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ప్రధానిమోడీ కలిసారు. అయితే ఇప్పుడు మోడీ పర్యటనను కొందరు వ్యతిరేకిస్తున్నా అధికశాతం ఆమోదిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా రెండుదేశాల మధ్యయుద్ధ వాతావరణం సద్దుమణుగుతుందన్న ఆశలు ప్రపంచ దేశాల్లో పెరుగుతున్నాయి. రష్యాలోకి ఉక్రెయిన్ పెద్ద ఎత్తున చొరబడుతున్న దశలో రష్యా ప్రతిదాడులు తీవ్రం గానే ఉంటాయని ఈతరుణంలోమోడీ పర్యటన ఉక్రెయిన్‌కు ప్రతికూలమే అవుతుందన్న వాదనలు కూడా ఉన్నాయి. భారత ప్రస్తుతవిదేశాంగ విధానం సరైనదేనని, యూరోప్ దేశాలతో అనుసరిస్తున్న విదేశాంగ విధానం కొత్తవ్యవస్థకు బీజం వేస్తుందనికూడా పెద్దలు అంగీకరిస్తున్నారు. అయితే యుద్ధవిరమణకు భారత్‌పై ఒత్తిడి ఎంతమాత్రం లేదన్న అంశాన్ని మాత్రం కొట్టివేస్తున్నారు. అదే సందర్భంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతిస్థాపనకు మధ్యవర్తిగా మోడీ కృషిఫలిస్తే భారత ప్రతిష్ట మరింతగా విశ్వవ్యాప్తం అవుతుందనడంలో అతిశయోక్తిలేదు.

మన సమస్యలకు పరిష్కారాలు మన దగ్గరే ఉంటాయి. కానీ మనం ఎవరో పరిష్కరించాలని అనుకుంటామంతే.



షేక్‌స్పియర్

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

# ప్రజావాక్కు



## ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలి

**ఇటీవల** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లలో మరుగుదొడ్ల పర్యవేక్షణ నిమిత్తం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఐ.ఎం.ఎం.ఎస్ యాప్ ప్రధానోపాధ్యాయులు రోజూ టాయిలెట్ ఫొటోలు తీనవసరం లేదు. కానీ ప్రతి సోమవారం, గురువారం వారి గ్రామ సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టంట్ పాఠశాలనుసందర్శించి టాయిలెట్ ఫొటోస్ తీసేలా పర్యవేక్షించాలి. అలాగే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ లేదా వైస్ ఛైర్మన్ లేదా సభ్యులు గానీ ప్రతి బుధవారం, శుక్రవారం పాఠశాలను సందర్శించి టాయిలెట్ ఫొటోస్ తీసేలాపర్యవేక్షించాలి. ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడుగంటల ముప్పై మధ్యలో తప్పనిసరిగా ఇన్స్పెక్షన్ ఫామ్ పిల్ చేసే రిమార్క్స్ సబ్మిట్ చేయాలి. పాఠశాలలో కొత్తగా ఎస్ఎంసి కమిటీ ఎన్నిక చేయబడింది. కాబట్టి ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దుచేయాలి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పున:సమీక్షించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## పెరిగిపోతున్న నేరాలు

ఇటీవల కాలంలో కొన్ని చోట్ల మనదేశంలో నేర ప్రవృత్తి ప్రజలలో పెరగడం ఆందోళనకరం. చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకోవడం లేకపోతే హత్యలు చేయడం, అమ్మాయిలను వేధించడంచూస్తుంటే మనదేశ పరిస్థితి ఇలా కావడం బాధాకరం. రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చు పెట్టి, ఎలక్షన్లలో గెలిచి పదవులు పొంది, తిరిగి డబ్బు సంపాదన కొరకే ఆలోచిస్తున్నారు. ఇటువంటి నేరాల మీద ఫోకస్ పెట్టడంలేదు. మనదేశ ప్రజలను సన్మార్గంలో నడిపించడం నాయకులు, అధికారుల కర్తవ్యం.

-కె.రామారావు, నల్గొండ జిల్లా

## విద్యారంగంపై ప్రభావం

పలురంగాలలో పలు మార్పులు సంభవిస్తుంటాయి. అందులో ప్రధానమైనది రాజకీయ రంగం ఒకటి. అవి రాజకీయం వరకు పరిమితం చేస్తే మంచిదే. కానీ ప్రధానంగా విద్యారంగం మీద ప్రభావితం కావడం వలన భవిష్యత్తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవలసిన వస్తుంది. పార్టీలు మారినప్పుడల్లా యూనివర్సిటీలపేర్లు మార్చడంతో విద్యారంగంపై ప్రభావం చూపుతుంది.

-పి.నాగరాజు, కర్నూలుజిల్లా

## కరవైపోతున్న మానవ సంబంధాలు

**కనుమరుగైపోతున్న** మానవతా విలువలు, కరవైపోతున్న మానవ సంబంధాల దృష్ట్యా విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాల ద్వారా నైతిక విలువల బోధన చేయడం ఎంతో అవశ్యకం. ప్రపంచీకరణ కారణంగా బోధన అంశాలలో, బోధన పద్ధతులలో గణనీయమైన పురోగతి సాధించినా మన సంస్కృతిని విస్మరిస్తూపోవడం శోచనీయం. విద్యఅనేది పూర్తిగా ధన సేకరణకు సంబంధించిన అంశంగా భావించకూడదు. సమాజ శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకోగలగాలి. నిరాడంబర జీవనం, నిరహంకారం, నిరంతర సంపర్కం, సామరస్య జీవనం, సమాజం పట్ల శ్రేష్ఠ భావన అనే ఈ ఐదు గుణాలు పిల్లలకు విద్య ద్వారా నేర్పించగలగాలి. అప్పట్లో ఇలాంటి సద్గుణాలు నేర్పేందుకు గురుకులాలు ఉండేటివి, ఇప్పుడు ఆ బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

-టి. ధనుంజయ రెడ్డి, గుంటూరుజిల్లా

## తెలంగాణ సమ్మిళిత వృద్ధి

**తెలంగాణ** సమ్మిళిత వృద్ధికి గతప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పథకం, చేపల పంపిణీ పథకాలు ఎంత మాత్రం సహాయపడ్డాయి అని ఆలోచిస్తే బాగుండేది. గొర్రెల పంపిణీ తరువాత జరిగిన అభివృద్ధి, పెరిగిన జీవన ప్రమాణ స్థాయీ గురించి చర్చించడమో లేక మూల్యాంకనం చేయడమో మరిచినారు. ఇప్పుడు స్త్రీశక్తి పేరిట ప్రవేశపెట్టి స్వయంసహాయ బృందాలకు కోటి రూపాయల చొప్పున అందచేయడం అట్లా మొదటి దశలోఐదువేలగ్రామాలకు అందచేయడంమూలంగాఅలాగే నైపుణ్య కార్యక్రమం అమలు మూలంగా తెలంగాణ జీవన ప్రమాణ స్థాయి పెరుగుతుంది. చిన్న పరిశ్రమలను నెలకొల్పడం ద్వారా తెలంగాణలో మహిళా కార్మిక శక్తి భాగస్వాములు అవుతారు. అందువల్లచిన్నపరిశ్రమల స్థాపన ఒకగొప్ప మార్పు అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

## ఆటోల భద్రత ప్రశ్నార్థకం

**విద్యార్థులను** బడికి చేర్చే ఆటోలలో భద్రత ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9 గంటలలోపు నగర వీధుల్లో కిక్కిరిసిన బడి ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ఆటోలో కనీసం పది నుంచి పన్నెండు మంది విద్యార్థులను కుక్కేస్తున్నారు. స్కూళ్లకు ఎక్కువ మంది పిల్లలను తీసుకువచ్చే ఆటోలను అనుమతించకూడదు.

-జి.సుశీల, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఒబిసి వర్గీకరణ ఎప్పుడు?

*బ్రిటిషు ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాలవారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాల వారీగా బిసివర్గాల జనాభావివరాలు సేకరించాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని బిజెపికూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయాలతో ఖాతరు చేయడంలేదు. దేశంలోని పౌరులందరూ సమానమనే భావన కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి ఉన్నట్లయితే రోహిణి కమిషన్ నివేదికను తక్షణం బహిర్గతం చేసి ఒబిసి వర్గీకరణ చేయాలి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జనాభా వివరాల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణన కూడా చేసిదేశంలోని అభివృద్ధి ఫలాలను ప్రజలంద రికీ సమానంగా దక్కేలా చేయాల్సిన అవసరం ఉంది.*



అన్నవరపు బ్రహ్మయ్య

వెనుకబడిన తరగతులు (ఒబిసి) విభజనకు సంబంధించి ఉత్తర్వుల కోసం దేశవ్యాప్తంగా బిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలకు సంబంధించిన వర్గీకరణకు సుప్రీంకోర్టు ధర్మాసనం సానుకూలంగా తీర్పురావడంతో ఒబిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. పిబి మండల్ కమిషన్ సిఫారసుల మేరకు 1990లో అప్పటి ప్రధాన మంత్రి వి.పి సింగ్ పుణ్యమా అని ఒబిసిలకు కేంద్రప్రభుత్వ శాఖలలో విద్య, ఉద్యోగ విషయాలలో 27 శాతం రిజర్వేషన్ల అమలు చేయడం ప్రారంభమైంది. కేంద్రప్రభుత్వం మాత్రం ఒబిసి రిజర్వేషన్‌లను అమలు చేసే సమయంలో ఒబిసిలందరిని ఒకే కేటగిరిగా పరిగణిస్తోంది. ఒబిసి జాబితాలో 2,600 కుపైగా కులాలు ఉన్నాయి. అయినా రిజర్వేషన్ ఫలాలను మాత్రం అభివృద్ధి చెందిన నాలుగైదు బిసి కులాలవారే అందిపుచ్చుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఒబిసి జాబితాలోని అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా ఒబిసి వర్గీకరణ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ జి.రోహిణి నేతృత్వంలో అక్టోబరు 2,2017న కమిషన్ ఏర్పాటు చేశారు. ఆనాడు నిర్ణయించిన ప్రకారం ఈ కమిషన్ 12వారాల నివేదిక సమర్పించాల్సి ఉంది. కాని దాదాపు ఆరు సంవత్సరాల తర్వాత కమిషన్ ఎట్టకేలకు 2023, జులై 21వ తేదీన నివేదిక సమర్పించింది. కానీ నేటి వరకు బహిర్గతం కాలేదు. ఇతర వెనుకబడిన తరగతుల వర్గీకరణ అంశం రాజకీయ పార్టీల ఓట్ల సమీకరించే సాధనంగా వినియోగించుకుంటున్నారనే కానీ ఆచరణలో మాత్రం మొండిచేయి చూపిస్తున్నారు. రాజకీయాలలో కూడా ఇదే పరిస్థితి. మండల కమిషన్ నివేదిక ప్రకారం దేశ జనాభాలో 52 శాతం బిసి సామాజిక వర్గాలున్నప్పటికీ చట్టసభలలో బిసి సభ్యుల సంఖ్యఏనాడూ 20 శాతానికి మించలేదు. అగ్రకులాలు ప్రాధాన్యత కలిగిన హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బిసి పార్లమెంటు సభ్యుల సంఖ్య 12శాతానికి మించడం లేదు. రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు సీట్ల కేటాయింపుల్లో బిసిలకు ప్రాధాన్యత ఇస్తామంటూ ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆచరణలోకి వచ్చేసరికి గెలుపు గుర్రాలు, సామాజిక సమీకరణల నేపథ్యంలో తగిన సీట్లు కేటాయించలేకపోతున్నారు. ఇటువంటి అనేక సమస్యలకు జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక ద్వారా పరిష్కారం లభిస్తుందనే భావన వ్యక్తం అవుతోంది. జస్టిస్ రోహిణి కమిషన్ ఒబిసిల కేంద్ర జాబితాలో చేర్చబడిన వివిధ కులాలు, వర్గాలసాపేక్ష జనాభాను నిర్ణయించడమే కాకుండా ఆయా వర్గాల విద్య, ఉపాధి, ఆర్థికస్థితి గురించి సమాచారాన్ని కూడా అందిస్తుంది. జస్టిస్ రోహిణి కమిషన్ సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం ఒబిసి కులాలలో దాదాపు 900 బిసి కులాలు విద్య, ఉద్యోగం, స్వయంఉపాధి వంటి అంశాలలో ఒక్క ప్రయోజనం కూడా పొందలేదని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలలో మొత్తం జనాభాలో 52శాతం బిసిలు ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. ఆ స్థానాలను కూడా సంఖ్యాపరంగాను, ఆర్థికంగా ముందున్న కులాలకు చెందిన వారికి మాత్రమే కేటాయిస్తున్నాయి.



సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు సీట్లు ఇస్తే చాలు. మిగిలిన బిసి కులాలను ఖాతరు చేయాల్సిన అవసరం లేదనే భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. కులాల సంఖ్యను కలిపితే 52 శాతం బిసి జనాభాలో 30నుంచి 32శాతం ఉంటారు. కాని విడివిడిగా ఆయా కులాల సంఖ్యాబలం తక్కువగా ఉండటం వల్ల వారిని పట్టించుకొనే స్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒబిసి కులాలకు అమలు చేస్తున్న 27 శాతం కోటా కోసం మొత్తం 2,633 ఉమ్మడిగా పోటీ పడుతున్నాయి. జస్టిస్ రోహిణి కమిషన్‌ను నివేదికలో మొత్తం 27శాతం రిజర్వేషన్‌ను మొత్తంగా మూడు విభాగాలుగా విభజించినట్లు తెలుస్తోంది. ఆప్రకారం ఉద్యోగాలు, విద్య వంటి అంశాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను 10:10:7 నిష్పత్తిలో మొత్తం ఒబిసిలను ఎక్స్‌ట్రీమ్ బ్యాక్‌వర్డ్ క్లాస్, మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్, బ్యాక్‌వర్డ్ క్లాస్ అనే మూడు కేటగిరిలుగా విభజించాలని సూచినట్టు తెలుస్తోంది. సామాజిక రాజకీయ అంశాలలో ఇదేతరహా రిజర్వేషన్లను అమలుకు ప్రతిపాదన చేసే అవకాశంఉంది. ప్రతిపాదనలను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ అంగీకరించినట్లయితే దేశ రాజకీయాలలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకొంటాయి. అయితే రెండు తెలుగు రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాల విద్య, ఉద్యోగ విషయాలలో మాత్రమే బిసిరిజర్వేషన్లను ఎబిసిడిఇ వర్గాలుగా విభజన చేసి అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో స్థానికసంస్థల ఎన్నికలసందర్భంగాఎటువంటి వర్గీకరణను అమలుచేయడంలేదు. దాంతో తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీలతో కలిపిదాదాపు 139 వెనుకబడిన తరగతులకు చెందినవారు ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో యేడెనిమిది కులాలకు చెందినవారే పదవులను కైవసం చేసుకొంటున్నారు. గ్రామాలలో సంఖ్యాపరంగా తక్కువగా ఉండే, చిన్నకులాలకు చెందవలసిన పదవులు అందకుండాపోతున్నాయి. పాలకవర్గం కులాలతో పోల్చినప్పుడు తాము వెనుకబడి ఉన్నందున ఒబిసి రిజర్వేషన్ విధానం ముందుకు తీసుకువచ్చినప్పుడు బిసి సామాజికవర్గాల మధ్య ఉన్న అంతరాలను తొలగించడానికి వీలుగా ఒబిసి వర్గీకరణ చేయడం కూడా అనివార్యమని ఎందుకు గుర్తించడం లేదో అర్థంకావడం లేదు. ఇప్పటివరకు చట్టసభలో అడుగుపెట్టని కులాలను దృష్టిలో పెట్టుకొని ఎంబిసి ప్రాస్తవన తీసుకువచ్చినప్పుడు కొంత మంది బిసి నేతలు అయిదారు కులాలకు చెందినవారు బిసిలలో విభజన తీసుకురావడం మంచిది కాదంటున్నారు. నిజమే బిసిలలో విభజన తీసుకురావడం మంచిదికాదు. అలాగని ఏడుదశాబ్దాలుగా చట్టసభలో అడుగు పెట్టని కులాలకు చెందిన ఎప్పటికీ ఓటువేసే వారిగానే ఉండాలా? సమాజంలో 52శాతం ఉన్న బిసిలకు అన్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించేవారు ఇప్పటివరకు చట్టసభలో అడుగుపెట్టని కులాలకు జరుగుతున్న అన్యాయం ఎందుకు ప్రశ్నించరు? ఇటువంటి అనేక ప్రశ్నలకు రోహిణి కమిషన్ నివేదికద్వారా సమాధానం లభించే అవకాశం కలుగుతుంది. అంతేకాకుండా స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకు శాస్త్రీయం వెనుకబడిన కులాల వివరాలను సేకరించలేదు. బ్రిటిషు ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాలవారీగా జనాభాగణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్‌కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాల వారీగా బిసివర్గాల జనాభావివరాలు సేకరించాలన్న డిమాండ్‌ను కేంద్రంలోని బిజెపికూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయాలతో ఖాతరు చేయడంలేదు. దేశంలోని పౌరులందరూ సమానమనే భావన కేంద్రంలోని కూటమి ప్రభుత్వానికి ఉన్నట్లయితే రోహిణి కమిషన్ నివేదికను తక్షణం బహిర్గతం చేసి ఒబిసి వర్గీకరణ చేయాలి. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జనాభా వివరాల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణన కూడా చేసిదేశంలోని అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ సమానంగా దక్కేలా చేయాల్సిన అవసరం ఉంది. •

# ప్రకృతికి ముప్పు తలపెడుతున్న మానవాళి

బుగ్గన మధుసూదనరెడ్డి

అడవులలో ఆహారం కరవై వన్యప్రాణులు జనావాసాలపై దూసుకువచ్చి మానవాళిపై, పశువులపై భీకర దాడులకు పాల్పడుతున్న దయనీయస్థితి. ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా వన్యప్రాణులు అయినటువంటి క్రూర మృగాలు ఎక్కడో ఒక చోట పశువులపైనో, మనుషులపైనో దాడులకు పూనుకుంటూ చివరకు అడవిలో ఆహారం కరవై తమ కడుపు నింపుకునేందుకు వాటికి తటస్థ పడిన ఏ పశువు అయినా, మనిషి అయినా చంపుకు తినేందుకు వెనుకంజ వేయడం లేదు. అంటే పరిస్థితి ఎంత దారుణంగా తయారైందో మనం ఇట్టే ఊహించవచ్చు. అందుకు తాజా ఉదాహరణ ఈ మధ్యకాలంలో అనేక సందర్భాలలో తిరుమల తిరుపతికి కాలి నడక మార్గాన వెళ్లే దారిలో, అదే మాదిరి శ్రీశైలం క్షేత్రానికి వెళ్లే దారిలో క్రూరమృగాలైన పులులు సంచరిస్తూ ఆ దారిన వెళ్లే భక్తులను భయభ్రాంతులకు గురి చేయడమే కాదు, ఒక్కొక్కసారి భక్తులపై దాడులకు పాల్పడుతూ వారిని తీవ్ర ఆందోళనకు గురి చేయడమే కాదు వారిలో ఎనలేని ప్రాణభయాన్ని రేకెత్తిస్తుండటంఅనేది ఒక పరిపాటిగా మారడం ఎంతైనా శోచనీయం అనే మాట సత్యదూరం కాదు. మరికొన్ని చోట్ల అయితే ఏనుగులు, అడవుల్లో నుంచి ఒక మందంగా దూసుకువచ్చి ఎడాపెడా చేతికి వచ్చిన రైతన్నల పంట పొలాలను నాశనం చేయడం, అడ్డువచ్చిన మనుషులను, పశువులను సైతం నిర్దాక్షిణ్యంగా తొక్కివేసి వారిని, వాటి ప్రాణాలను అర్థాంతరంగా ఈ గజరాజులు బలిగొంటున్న వైనం మనందరికీ నిత్యం తెలుస్తున్న ఉదంతాలే. ఈ దారుణ దయనీయ పరిస్థితులు ఏర్పడడానికి గల కారణాలను ఒక్కసారి విశ్లేషించాల్సి వస్తే మన మానవజాతే చేజేతులారా అడవిలో ఉన్న వృక్షసంపదను తమ స్వార్థానికి, లాభాపేక్షకు ఆశపడి సర్వనాశనం చేయడాన్ని ఒక అలవాటుగా చేసుకోవడమే ప్రస్తుతం తలెత్తిన ఈ దుస్థితికి ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యులే. ఎలాగంటే అటు ప్రభుత్వం, ఇటు మానవాళి అభివృద్ధి పేరిట ఇష్టానుసారంగా అడవులను నరికివేస్తూ పారిశ్రామిక అభివృద్ధికి వినియోగిస్తుండటంతో రోజు రోజుకు అడవుల విస్తీర్ణం తగ్గిపోతూ అంతిమంగా వన్యప్రాణుల మనుగడే ప్రశ్నార్థకమయ్యే స్థాయికి చేరుకోవడం ఎంతైనా బాధాకరమైన విషయం. ఈ దారుణ, దయనీయ సంక్లిష్ట పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలంటే అటు ప్రభుత్వం ఇటు మానవాళి మానవతాదృక్పథంతో చేయాల్సిన తక్షణ కర్తవ్యం పని ఒక్కటే. 'వృక్షో రక్షితి రక్షిత' అనే నానుడికి కట్టుబడి ఇకనుంచి చెట్ల, వృక్ష సంరక్షణకు నడుం బిగించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. అంటే దీని ఉద్దేశం ప్రతిచోట మొక్కలు నాటే కార్యక్రమానికి స్వీకారం చుట్టడం. అది ప్రభుత్వ కార్యాలయం కావొచ్చు. మన ఇంటి ఆవరణలో కావొచ్చు. ఇందులో భాగంగా పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే ఈ బృహత్తర కార్యక్రమానికి నడుం బిగించి తమ వంతుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికైనా అందరూ చల్లటి గాలులతో, పచ్చటి పైర్లతో జీవనం సాగించాలన్నా, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలకు మంచి పాడిపంటలు పండాలన్నా చేయాల్సిన తక్షణ కర్తవ్యం ప్రకృతి మాతకు ప్రణవిల్లడమే. అంటే ప్రకృతి సంపదను కాపాడటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదికన అవిరళ కృషి ఆరంభించాలి. ప్రకృతి వినాశనానికి బ్రేక్ వేసి ప్రకృతి సంరక్షణ, ప్రకృతి సంపద పెంపుదల దిశగా ముందడుగు వేస్తే అది ప్రస్తుత, రాబోయే తరాల వారికి ఎనలేని మేలు జరుగుతుంది. •

# 'విలీన రాజకీయం'లో బలపడేది ఎవరు!





డాక్టర్ తిరునాహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లు రాజకీయ ఆధిపత్యంకోసం వేస్తున్న ఎత్తుగడలలో భాగమే శాసనసభ ఎన్నికలకు ముందు బీ టీం రాజకీయం, లోక్‌సభ ఎన్నికల తరువాత విలీన రాజకీయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ దశాబ్దకాలంలో జరిగిన మూడు శాసనసభ ఎన్నికలలో మొదటి రెండు పర్యాయాలు శాసనసభ ఎన్నికలలో గెలిచిఅధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ మూడోసారి జరిగిన శాసనసభ ఎన్నికలలో ఓడిపోవడం, తరువాత జరిగినలోక్‌సభ ఎన్నికలలో ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా గెలవని దారుణ ఓటమి, తరువాత రాష్ట్రంలో రెండు జాతీయ పార్టీలు వేస్తున్న రాజకీయ ఎత్తుగడలతో ప్రాంతీయ పార్టీ బిఆర్ఎస్ ఒక రకంగా ఉక్కిరిబిక్కిరి అవుతుందనే చెప్పాలి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల నుండి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల వరకు పార్టీని వదిలి వెళుతుండడంతో బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే వార్తలు కూడా ఆపార్టీని ఆత్మరక్షణలోకి నెట్టాయనే చెప్పాలి. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బిటీం అని కాంగ్రెస్ ఆరోపణ చేస్తే బిజెపి కూడా ఆ ఆరోపణలను తిప్పికొడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌పార్టీకి బిటీం అని ప్రచారంచేసింది. కానీ బిఆర్ఎస్ పార్టీ మేము ఎవరికీ బీటీం, ఏటీం కాదని చెప్పినా జాతీయపార్టీలు చేసిన బీటీం ప్రచారంతో బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని శాసనసభ ఎన్నికల ఫలితాల సరళిలో స్పష్టమైంది. ఇక లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు పూర్తిగా పక్కన పెట్టేశారనేచెప్పాలి. 17వ లోక్‌సభ స్థానాలలో రెండు లోక్‌సభ స్థానాలలో మాత్రమే రెండవ స్థానం, 8లోక్‌సభ స్థానాలలో డిపాజిట్లు కోల్పోవడం, 14వ లోక్‌సభ స్థానాలలో మూడోస్థానం ఒక్క లోక్‌సభ స్థానంలో కూడా విజయం సాధించకపోవడం శాసనసభ ఎన్నికల తరువాత లోక్‌సభ ఎన్నికల నాటికి 20శాతం ఓటు బ్యాంకు కోల్పోవటంతో బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా మరింత స్పష్టపరిచిందనే చెప్పాలి. కవిత ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఈడి, సిబిఐ కేసులోల అరెస్ట్, బీహార్ జైలుకుతరలింపు, బెయిల్ దొరకని నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలలో బిఆర్ఎస్ దారుణమైన ఓటమి నేపథ్యంలో మీడియా రంగంలో ఒక జర్నలిస్టు మొదటిసారిగా విలీనంవార్తలను తెరపైకి తేవడంతోబిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే విశ్లేషణలు, చర్చలు రాజకీయవర్గాల్లో జరుగుతున్నాయి. అగ్నికి ఆజ్యం పోసినట్లు బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుంది. కెసిఆర్‌కి గవర్నర్ పదవి, కెటిఆర్‌కి కేంద్రమంత్రిపదవి, హరీష్‌రావుకి రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడిహోదా, కవితకి బెయిల్‌తో పాటు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వాలనే ఒప్పందం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడటంతో అనుమానాలకు ఊహాగానాలకు మరింత బలంచేకూరినట్లయింది. బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం కాబోతుందనే ప్రచారం ఎవరికిలాభం, ఎవరికి నష్టంఅనే చర్చకూడా జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో విలీనం ప్రచారం కచ్చితంగా అధికార కాంగ్రెస్‌కిఅనుకూలించే పరిణామమే. అలాగే విలీనం ప్రచారం బిజెపికి బిఆర్ఎస్‌కి నష్టం చేస్తాయని భావించాలి. ఈవిలీన ప్రచారం బిఆర్ఎస్‌ని రాజకీయంగా మరింత దెబ్బతీస్తుంది. పార్టీ శ్రేణులలో గందరగోళానికి దారితీస్తుంది. అలాగే బిజెపి స్థానిక రాష్ట్ర నాయకత్వంలో అభద్రతను పెంచుతుంది. కాబట్టి అటు బిజెపికి ఇటు బిఆర్ఎస్‌కి ఈ విలీనప్రచారం నష్టంచేస్తుంది. కాబట్టి ఈ ప్రచారంపై బిఆర్ఎస్‌పార్టీ, రాష్ట్ర బిజెపి పార్టీ ఘాటు గానే స్పందిస్తున్నాయి. ఈ ప్రచారంతో ఆ రెండు పార్టీలలో గందరగోళాన్ని సృష్టించి రాజకీయంగా ప్రయోజనం పొందాలనే ఎత్తుగడలోభాగంగా ముఖ్యమంత్రి కూడా విలీనం ప్రచారంపై మాట్లాడారని భావించాలి. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి ఎనిమిది లోక్‌సభ స్థానాలలో గెలవడానికి బిఆర్ఎస్ సహకరించిందనే ప్రచారంకూడా ప్రజల్లోకి బాగా వెళ్లిన నేపథ్యంలో విలీనప్రచారానికి బలం చేకూరుతుంది. ఒకవేళ బిఆర్ఎస్‌పార్టీ బిజెపిలో విలీనమైతే లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకారంగా ఆ రెండు పార్టీల బలం 52శాతానికి, కాంగ్రెస్ బలం 40శాతానికి పరిమితం అవు తుంది. విలీన ప్రచారంపై స్థానిక బిజెపి నాయకత్వం ప్రతిస్పందిస్తుంది కానీ బిజెపి కేంద్రనాయకత్వం స్పందించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. 24 సంవత్సరాల పార్టీ, బలమైన సంస్థాగత నిర్మాణం, రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన పార్టీ, 39 శాసనసభ్యులు గెలిచిన పార్టీ, నలుగురు రాజ్యసభ సభ్యులను కలిగిన పార్టీ ఒక్కసారి ఓటమితో ఒక్క బెయిల్ కోసమో విలీనం అవుతుందని భావించలేము కానీ రాజకీయంగా నిలదొక్కుకోవడానికి నిలబడటానికి ఇతర పార్టీలతో అవగాహనకి రావడానికిగల అవకాశాలను కొట్టిపారవేయలేం. అలాంటి అవకాశం బిఆర్ఎస్ నుండి బిజెపికి వస్తే బిజెపి ఎలా వదులుకుంటుంది. కర్ణాటకలో జేడిఎస్‌తో అవగాహన ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేనతో, తమిళనాడులో ఎనిమిది చిన్న పార్టీలతో అవగాహన మాదిరిగానే దక్షిణాదిలో ఒక ప్రధానరాష్ట్రమైన తెలంగాణలో వచ్చేఅవకాశాన్ని బిజెపి ఎందుకు కాలదన్నుకుటుంది. తెలంగాణలో బిజెపికి కాంగ్రెస్ ఓటమి తాను బలపడటమే ముఖ్యం అనే విషయాన్ని గమనించాలి. ఎవరికైనా ముఖ్యంగా రాజ కీయపార్టీలకు రాజకీయ అవసరాలు, అవగాహనలే ముఖ్యం. తెలంగాణ ఇస్తే పార్టీని విలీనం చేస్తా అనే ప్రతిపాదనను నాడు ఉద్యమ సమయంలో స్వయంగా కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంచారు. కానీ విలీనప్రతిపాదన బిజెపి ముందు ఉంచే బలమైన కారణంలేదనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. నరేంద్ర తెలంగాణ సాధన సమితి, విజయశాంతి తల్లి తెలంగాణ పార్టీ, దేవేందర్ గౌడ్ నవ తెలంగాణపార్టీ, షర్మిల వైయస్సార్ తెలంగాణపార్టీ, ఇలాంటి చిన్న పార్టీలు విలీనమైన చరిత్ర ఉంది. అలాగే ఆంధ్రలో 16 శాసనసభ స్థానాలు తెలంగాణలో రెండు శాసనసభ స్థానాలు గెలిచిన చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ విలీనమైనాయి. వారి పరిస్థితి ఇప్పుడు ఏమిటి? ఆయా పార్టీలలో వారి పరిస్థితి ఎలా ఉందో కనిపిస్తూనే ఉన్నది. కాబట్టి సుదీర్ఘ రాజకీయ అనుభవం కల కెసిఆర్ విలీనం లాంటి నిర్ణయా లు తీసుకుంటాడా అనే సందేహాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది అనేదివాస్తవం. దీని నుండి బయటపడటా నికి గతంలో ఓడిపోయి మళ్లీఅధికారంలోకి వచ్చిన బలమైన పునాదులు కల డి.ఎం.కె, తృణమూల్ కాంగ్రెస్, బిజుజన తాదళ్ పార్టీల నిర్మాణాన్ని అధ్యయనం చేయాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఒక్క ఓటమితో మరే ఇతర కారణాల చేతనో విలీనమైతే అది ఆ పార్టీకి ఆత్మ హత్య సదృశ్యమే. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మరెన్ని మలుపులు తిరుగుతాయో ఏ పార్టీది పై చేయి అవుతుందో కాలమే నిర్ణయిస్తుంది. •

# 100 ఫైటర్ జెట్లతో వేల రాకెట్ లాంచర్ల ధ్వంసం

## ఇజ్రాయెల్ ప్రకటన.. ప్రతిదాడి తప్పదని నెతన్యాహు హెచ్చరిక





**జెరుసలేం, ఆగస్టు 25:** 'అక్టోబరు 7' ఘటనకు మించి అతిభారీ స్థాయికి సిద్ధమైన హెజ్‌బొల్లా కుట్రను భగ్నం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. తమ సైన్యానికి చెందిన దాదాపు 100 ఫైటర్ జెట్ విమానాలు లెబనాన్‌లోకి చొచ్చుకుపోయి వేల రాకెట్ లాంచర్లను ధ్వంసం చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ తమపై దాడిచేసే వారిపై ప్రతిదాడి తప్పదని హెచ్చరించారు. ఆదివారం ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 'దేశాన్ని రక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం. ఉత్తర ప్రాంతంలో ప్రజలను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చేందుకు ఈ చర్యలు తీసుకొంటున్నాం. మాపై ఎవరు దాడి చేస్తే.. వారిపై మేం దాడి చేస్తాం అనే సాధారణ నియమాన్ని నిజం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. ఇక దేశంలో 48 గంటల ఎమర్జెన్సీని ప్రకటించినట్లు రక్షణమంత్రి గాలంట్ ప్రకటించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ మీడియా వెల్లడించింది. హెజ్‌బొల్లా ఏకంగా 6,000 రాకెట్లతో దాడికి సిద్ధమైనట్లు ఐడిఎఫ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే అక్టోబరు 7న హమాస్ చేసిన 5,000 రాకెట్ల దాడి కంటే ఇది పెద్దది కావచ్చు. ఓ వైపు హెజ్‌బొల్లాతో దాడులు మొదలైనా.. నిఘా సంస్థలైన మొస్సాద్, షిన్‌బెట్ చీఫ్‌లు కైరోలో బందీల విడుదల చర్చలకు వెళ్లారు. అమెరికా ఒత్తిడి కారణంగానే ఈ యాత్ర జరిగినట్లు తెలుస్తోంది. ఇక ఇజ్రాయెల్ రక్షకు తాము కట్టుబడి ఉన్నట్లు అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ హామీ ఇచ్చారు. ఆయన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాలంట్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ ఈ మేరకు స్పందించారు. వీరిద్దరూ హెజ్‌బొల్లా రాకెట్ దాడులపై చర్చించుకొన్నారు. ఇక అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నట్లు ఆ దేశ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి సియాన్ సావెట్ వెల్లడించారు. టెల్ అవీవ్ ఆత్మరక్షణ హక్కును కాపాడుకొనేందుకు మేం సహకరిస్తామని పేర్కొన్నారు.

**లక్షకుపైగా రాకెట్లు..** ఇప్పటికే హెజ్‌బొల్లా 11 ఇజ్రాయెల్ స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 320 కత్యూషా రాకెట్లను ప్రయోగించింది. తమ నేత ఫాద్ షుక్ర హత్యకు ప్రతీకారంగా దీనిని తొలివిడత దాడిగా అభివర్ణించింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సంస్థకు ఇరాన్ నుంచి సైనిక శిక్షణ, ఆయుధ సరఫరా పుష్కలంగా ఉన్నాయి. దీనికితోడు సిరియా పాలకుల నుంచి సాయం అందుతోంది. లెబనాన్ పార్లమెంట్‌కు 2022లో జరిగిన ఎన్నికల్లో 13 సీట్లు గెలవడం గమనార్హం. సిరియాలో జరుగుతున్న అంతర్యుద్ధంలో అధ్యక్షుడు బషర్ తరఫున పోరాడటం వీరికి కలిసివచ్చింది. యుద్ధనైపుణ్యాలు, ఆయుధ ఉపయోగానికి సంబంధించి ఇరాన్ శిక్షణ ఇచ్చింది. దీని ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హెజ్‌బొల్లా ఆయుధగారంలో లక్షకు పైగా రాకెట్లు ఉన్నట్లు అంచనా. వీటితోపాటు స్వల్పదూర క్షిపణులు కూడా ఉన్నాయి. సైనిక శిక్షణ పొందిన లక్షమందికిపైగా వలంటీర్లు ఉన్నారు. హెజ్‌బొల్లాపై ఇజ్రాయెల్ పూర్తిస్థాయిలో దాడులు చేస్తే పశ్చిమాసియాలో అగ్నిగుండం మారే ప్రమాదముంది. తమకు పెద్ద ఇబ్బంది హెజ్‌బొల్లాతో ఉంటుందని ఇజ్రాయెల్ అనుమానిస్తోంది. గతంలో లెబనాన్‌పై ఐడిఎఫ్ దాడులను నిలువరించేందుకు హెజ్‌బొల్లా గెరిల్లా పోరాటం చేసింది.



# రాజకీయాల్లో యువ ప్రాతినిధ్యంతోనే ప్రజాస్వామ్యానికి బలం

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని యువత రాజకీయాల్లోకి వస్తేనే ప్రజాస్వామ్యం మరింత పటిష్టం, శక్తివంతం అవుతుందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు ఇప్పటినుంచే పునాదులు పడుతున్నాయన్నారు. నెలవారీ మన్‌కీబాత్ కార్యక్రమంలో ప్రధానిమోడీ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తాను లక్షమంది యువత ఎలాంటి రాజకీయ నేపథ్యంలేనివారు రాజకీయాల్లోకి వస్తే నవీన భారతావని కలలు సాకారం అవుతాయని చెప్పానని గుర్తుచేసారు. అన్నిరంగాలనుంచి లెక్కలేనంతమంది స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేవారు. ఆనాడు స్వాతంత్ర్యం సాధించుకున్నామని, వారందరికీ ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదని గుర్తుచేసారు. ఇపుడు కూడా భారీ సంఖ్యలో యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షతో ఉన్నారని, అయితే వారికి సరైన అవకాశం మార్గదర్శకత్వం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలోనే మోడీ ఎక్కువమంది యువ పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు. విభిన్నరంగాల స్టార్టప్‌లు కొనసాగిస్తున్న వారితోనే ఎక్కువ ముఖాముఖి నిర్వహించారు. స్టార్టప్‌ల రంగంలో ఇపుడు దేశంలో మంచి వాతావరణం ఉందని వారంతా ప్రధానికి చెప్పారు. ఇక అంతరిక్ష రంగంలో చేపట్టిన సంస్కరణలతో దేశంలోని యువత లబ్దిపొందుతున్నారని అన్నారు. ఇపుడు దేశం తన మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఆగస్టు 23వ తేదీన నిర్వహించుకున్నదని, చంద్రయాన్ విజయవంతంగా ప్రయోగించి ఏడాది పూర్తి అయిందని అదే రోజును మనం జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈరంగంలో విభిన్న సంస్థలు, విభిన్న రంగాలకు చెందిన ప్రముఖులు ఇక్కడి పరిశోధక, అభివృద్ధి వాతావరణం పెంపొందించే విశేష కృషిచేసారన్నారు. ఈ రంగంలో మరింతగా సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.

చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలిదేశంగా భారత్ నిలిచిందని గుర్తుచేసారు. అంతరిక్షరంగం యువతకు ఆకర్షిస్తోందని తెలిపారు. ఈ ఏడాది హర్‌ఘర్ తిరంగా ప్రచారం పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. ఇళ్లు, దుకాణాలు, కార్యాలయాలపై జాతీయ జెండాలు ఆవిష్కరించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సామాజిక వేడుకగా మారిందని తెలిపారు. తన పిలుపు మేరకు దాదాపు ఐదుకోట్ల మందికిపైగా జాతీయ జెండాతో ఫోటోలు దిగి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు వెల్లడించారు.

# ప్రకంపనలు రేపుతున్న హేమకమిటీ నివేదిక

## మలయాళ చిత్రపరిశ్రమలో ఇద్దరు ప్రముఖుల రాజీనామా





**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** మళయాళ చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్‌కౌచ్ మరింత తీవ్రంగా ఉన్నదన్న ఆరోపణలపై విచారణ చేసిన హేమకమిటి ఇచ్చిన నివేదికపై చిత్రపరిశ్రమలో ప్రకంపనలు రేగుతున్నాయి. 290 పేజీల నివేదికలో రిటైర్డ్ జస్టిస్ కె హేమ మొత్తం వివరాలను పొందుపరిచారు. చిత్రపరిశ్రమలో నటీనటులపై ఒక వ్యూహాత్మకంగా వేధింపులు ఉంటాయని, అసభ్యకరంగాను, నేరపూరిత ప్రమేయం ఒత్తిళ్లు, లొంగదీసుకోవడం వంటి సంఘటనలు ఎక్కువని స్పష్టం చేసారు. ఈ నివేదిక వివరాలు బహిర్గతం కావడంతో చిత్రపరిశ్రమపై ప్రజల్లో ఏహ్యాభావం పెరిగిపోయింది. అనేక వర్గాలనుంచి విమర్శలు వెల్లువలా వస్తున్నాయి. దీనితో ఇద్దరుప్రముఖ నాయకులు తమ రాజీనామాలు సమర్పించారు. దర్శకుడు రంజిత్ బాలకృష్ణన్; నటుడు సిద్ధికీలు తమకు ప్రభుత్వ పరంగా లభించిన పదవులకు రాజీనామాచేసారు. రంజిత్ ప్రముఖ నిర్మాత కేరళ చలనచిత్ర అకాడమీకి ఛైర్మన్‌గా ఉన్నారు. తనపట్ల ఒక బెంగాలి నటి చేసిన అనుచిత వ్యాఖ్యలకు కినుక వహించి ఆయన రాజీనామా చేసారు. కొన్నేళ్లక్రితం ఒక చిత్రం షూటింగ్‌లో రంజిత్ తనపట్ల అసభ్యంగాప్రవర్థించాడని ఆరోపించింది. అయితే రంజీత్ ఈ వ్యాఖ్యలు ఖండించి అసలు బాధితుడిని తానేనని అన్నారు. అకాడమీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఒకవర్గం పనికట్టుకుని తనపై విష్రచారం చేస్తోందన్నారు. తనపై వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని అన్నారు. అందువల్ల న్యాయపరంగానే వాస్తవాలు వెలికితీయాలని నిర్ణయించుకున్నానని అందువల్లనే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మీడియా నుంచి కూడా తనను ఏకపక్షంగా టార్గెట్‌చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అందువల్లనే ఆపదవినుంచి దిగిపోతున్నట్లు తెలిపారు. అలాగే నటుడు సిద్ధికీ అసోసియేషన్ ఆఫ్ మళయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ)కు ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఒక నటి తనను సిద్ధికి లైంగికంగా వేధించాడని ఆరోపించింది. తాను 21 ఏళ్ల వయసులో ఉన్నపుడు ఒక చలనచిత్రంపై చర్చల సమయంలో సిద్ధికి తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. అలాగే అమ్మలో ఉన్న ఉపాధ్యక్షుడు జయన్ చేర్తాలా, నటులు అనూప్ చంద్రన్‌లు సిద్ధికి నిర్ణం సమర్థించారు. నైతికంగా సరైన నిర్ణయంప్రకటించారన్నారు. 2017లో ప్రయాణంలో ఉన్న సమయంలో ఒక గుంపు తనను వేధించి లైంగికంగా హింసించారని ఆనటి ఆరోపించింది. అప్పట్లో ఈకేసు సంచలనం కలిగించింది. ఆనాటి ప్రముఖ నటుడు దిలీప్ అరెస్టు కాబడి మూడునెలలు రిమాండ్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు. హేమకమిటీ ఇచ్చిన నివేదికలో అనేక లైంగిక హింస సంఘటనలున్నాయని, లైంగికదోపిడీ,లింగవివక్ష, అసభ్యతావారణాలను మళయాళం సినిమాలో మహిళలు ఎదుర్కొన్నారని కమిటీ సూచించింది. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఉన్న పలుకు బడితో పరిశ్రమలో ఒక చిన్న గ్రూపు అత్యంత పలుకుబడి పరపతి కలిగినవారే ఎదుగుతున్నారని, నిర్మాతలు, డైరెక్టర్లు, యాక్టర్లు వారేనని కమిటీ నివేదించింది. ఎవరు వారి డిమాండ్లను వ్యతిరేకించినా వారికి ఇక మనుగడ ఉండదని కమిటీలో స్పష్టంగా పొందుపరిచారు. ఈ కమిటీ నివేదికపై రాజకీయ పార్టీలనుంచి తీవ్ర స్పందన వచ్చింది. యుడిఎఫ్ ఈ కమిటి నివేదికను అనుసరించి మహిళా ఐపిఎస్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్‌చేసింది. కేరళ కాంగ్రెస్‌కమిటీ, బిజెపిలు కూడా ఈ నివేదికలో ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేరళ రాష్ట్ర మహిళా కమిషన్‌కూడా విచారణకు ఆదేశించింది. చలనచిత్రాల షూటింగ్‌సెట్‌లలో గ్రీవెన్స్ సెల్ ఉండాలని ఆదేశించింది. మళయాళ చిత్రపరిశ్రమలోని పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ కలిసి ది వుమన్ ఇన్ సినిమా కలెక్టివ్ అనే సంస్థను స్థాపించారు. హేమ కమిటి నివేదికను వారంతా స్వాగతించారు. ఇదిలాఉంటే రంజిత్ రాజీనామాను పలువురు మంత్రులుకూడా స్వాగతించారు. సాంస్కృతిక వ్యవహా రాల మంత్రి సాజిచెరియన్ సైతం రంజిత్‌కు మద్దతుగా నిలిచారు.

# ఆర్‌జికార్‌లో హత్యాచార ఘటన నేపథ్యంలో

## డాక్టర్ సందీప్ ఘోష్ ఇంటిపై సిబిఐ దాడులు



**కోల్‌కతా, ఆగస్టు 25:** కోల్‌కతాలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్ ఆస్తులపై ఆదివారం కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) దాడులు మొదలుపెట్టాయి. మొత్తం 15 చోట్ల ఏకకాలంలో సిబిఐ బృందాలు తనిఖీలు మొదలు పెట్టాయి. ఆర్జి కర్ మెడికల్ మెడికల్ కళాశాలలో జరిగిన ఆర్థిక అవకతవకల ఆరో పణపై ఈ చర్యలు చేపట్టారు. ఇప్పటికే అవకత వకలకు పాల్పడినట్లు సిబిఐ ఘోష్‌పై కేసులు నమోదు చేసింది. ఈ నెల 9వ తేదీ ఆర్జీకర్ ఆస్పత్రిలో ట్రెయినీ పిజి డాక్టర్ హత్యాచారానికి గురికావడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దర్యాప్తు ఉందనే విమర్శలు రావడంతో హైకోర్టు కేసును సిబిఐకి బదలీ చేసింది. ఈ నేపథ్యంలో ఆర్జి కర్ ఆస్పత్రిలో గతంలో పనిచేసిన డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్‌అలీ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌పై తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. ఈ కేసును కూడా న్యాయస్థానం సిబిఐకి బదలీ చేసింది. మూడు వారాల్లోగా దర్యాప్తు స్టేటస్ రిపోర్టును సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

# ప్రధాని మోడీని ఇస్లామాబాద్‌కు ఆహ్వానించిన పాక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ప్రధాని నరేంద్ర మోడీని పాకిస్థాన్‌లోని ఇస్లామబాద్‌కు ఆహ్వానించింది. ఈ యేడాది అక్టోబరులో ఇస్లామాబాద్ వేదికగా నిర్వహించనున్న కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ (సిహెచ్‌జి) సమావేశానికి మోడీతోపాటు షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ)కు చెందిన ఇతర నేతలను ఆహ్వానించింది. గత యేడాది ఉజ్బెకిస్థాన్‌లోని సమర్కండ్ నగరంలో నిర్వహించిన ఎస్‌సిఒ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు షిజిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా అగ్ర నేతలంతా హాజరయ్యారు. కాగా పాక్‌తో సమస్యాత్మక సంబంధాల నేపథ్యంలో అక్కడికి వెళ్లడానికి మోడీ సిద్ధంగా లేరని సంబంధిత వర్గాల సమాచారం. గతంలో మాదిరిగానే భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్‌ను అక్కడకు పంపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జమ్మూలో జరిగిన ఉగ్రదాడుల నేపథ్యంలో మన విదేశాంగ మంత్రి భద్రతపై నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది బిష్కెక్‌లో జరిగిన సిహెచ్‌జి సమావేశంలో జైశంకర్ పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో చివరిసారిగా 2015లో అప్పటి భారత విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్ పర్యటించారు.

రష్యా, చైనా నేతృత్వంలోని సిహెచ్‌జిలో భారత్, పాక్ సభ్యులుగా ఉన్నాయి. ఇది ప్రాంతీయ భద్రత, మధ్యఆసియా దేశాలతో సహకారం వంటి అంశాలను పర్యవేక్షిస్తుంది. ప్రస్తుతం సిహెచ్‌జికి అధ్యక్షత వహిస్తున్న పాక్ అక్టోబరు 15-16 తేదీల్లో దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమావేశంలో నాయకులు స్వయంగా పాల్గొనలేని పరిస్థితుల్లో వర్చువల్ విధానం ఉంటుందా లేదా అనే విషయం ఇంకా వెల్లడించలేదు.

గత నెలలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ పాక్‌కు చురకలు అంటించారు. చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. పరోక్ష యుద్ధంతో ఇంకా కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉందన్నారు.

# 17న ప్రధానిచే ఒడిశాలో సుభద్ర యోజన ప్రారంభం



**భువనేశ్వర్, ఆగస్టు 25:** ఒడిశాలో బిజెపి ప్రభుత్వం మహిళలకోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న సుభద్ర యోజన పథకంప్రారంభోత్సవానికి వచ్చేనెల 17న ప్రధాని నరేంద్ర మోడీ హాజరవుతారని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. మూడురోజుల పర్యటనలో భాగంగా సొంత రాష్ట్రం వచ్చిన కేంద్ర మంత్రి ఆదివారం పూరీ జగన్నాథుడిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఒడిశా సీఎం మోహన్‌ఛరణ్ మాఝి, ఇద్దరు డిప్యూటి సిఎంలు ప్రధానిని ఈ పథకం ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారని, అందుకు మోడీ కూడా అంగీకారం తెలిపారని వెల్లడించారు. పూరీ జగన్నాథుడి ఆలయంలోని రత్న భాండాగారం నిర్వహణ అందులో ఖజానాను ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతస్థాయం బృందం త్వరలోనే తనిఖీచేస్తుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనమేరకు ఒడిశా ప్రభుత్వం రత్నభాండాగారంలో ఉంచిన ఆభరణాలు ఇతరవిలువైన వస్తువుల జాబితాను తయారుచేస్తున్నదన్నారు. తాజా జాబితాను మునుపటి జాబితాతో పోల్చి చూస్తుందని తెలిపారు. పూరీ నగరాన్ని అత్యాధునిక ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలకు సాధికారత కల్పించేందుకు ప్రతి మహిళకు 50 వేలు చొప్పున ఇస్తామని ఇటీవల ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఒడిశాప్రజలు మాపై విశ్వాసం ఉంచారు. అందువల్ల మోహన్ మాఝి సారథ్యంలోని ఏర్పాటయిన బిజెపి ప్రభుత్వం ఈపథకానికి సంబంధించి మార్గదర్శకాలను ఇప్పటికే ఖరారు చేసింది. 26 నుంచి 50 ఏళ్ల వయసున్న సుమారు కోటి మంది అర్హులైన పేద మహిళలకు ఏడాదికి రూ.10వేల చొప్పున మొత్తం ఐదేళ్లలో రూ.50వేలు అందిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.

# జార్ఖండ్‌లో ఒకేసారి 12,051మందిపై ఎఫ్ఐఆర్..



**రాంచి, ఆగస్టు 25:** జార్ఖండ్‌లో ఒకేసారి ఏకంగా 12,051 మందిపై ఎఫ్ఐఆర్‌లునమోదుచేసారు. రాంచీలో ముందురోజు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో పోలీస్ సిబ్బందితోపాటు పార్టీ కార్యకర్తలు ఘర్షణలకు దిగారనే ఆరోపణలపై ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఎఫ్ఐఆర్ నమోదయిన 12,051 మందిలో 51 మందికి ఘర్షణల్లో ప్రమేయం ఉందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కేసులు నమోదయిన నిరసనకారుల్లో పార్టీ జార్ఖండ్ అధ్యక్షుడు బాబులాల్‌మరాండి, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు అమర్‌కుమార్ బౌరి, కేంద్ర మంత్రి సంజయ్‌సేథ్, కేంద్ర మాజీ మంత్రి అర్జున్‌ముండాతోపాటు పలువురు బిజెపి ప్రముఖ నాయకులు కూడా ఉన్నారు. ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన వివరాలను రాంచీ సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ చందన్‌కుమార్ సిన్హా వెల్లడించారు. మేజిస్ట్రేట్ వాంగ్మూలం ఆధారంగా రాంచీలోని లాల్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌న మోదయిందని, నమోదయిన వ్యక్తులపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని సిన్హా తెలిపారు. పోలీసులతో ఘర్షణల్లో ప్రమేయం ఉందని భావిస్తున్న 51 మంది వ్యక్తులతోసహా 12వేల మందిపై ఎఫ్ఐఆర్ నమోదయిందని లాల్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి రూపేష్‌కుమార్ సింగ్ తెలిపారు. ఇదిలా ఉండగా తమ పార్టీకి చెందిన ప్రముఖ నేతలు మొదలుకొని కార్యకర్తలపై ఇంత పెద్ద సంఖ్యలో పోలీసులు కేసులు నమోదుచేయడాన్ని వ్యతిరేకిస్తూ బిజెపి నిరసన చేపట్టింది. జార్ఖండ్‌లో భారతీయ జనతా యువమోర్చా ర్యాలీ నిర్వహించింది. హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలం అయిందని రాంచీలో జరిగిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. దీనితో పోలీసుల తీరుకు నిరసనగా బిజెవైఎం కార్యకర్తలు నిరసనకు పిలుపునిచ్చారు. అన్ని జిల్లాప్రధాన కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లవద్ద నిరసనలు చేపట్టారు. నిరసన ర్యాలీలో హేమంత్‌సోరెన్‌ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలం అయిందంటూ నినాదాలు చేసారు. కాగా ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు ఏర్పాటుచేసిన బారికేడ్లను పోలీసులు బద్దలు కొట్టారు. ఈ క్రమంలో బిజెపి యువమోర్చా కార్యకర్తలు పోలీసులమధ్య ఘర్షణ జరిగింది. బిజెవైఎం కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్, వాటర్ క్యాన్లను రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించారు. ఈ ఘర్షణలో పలువురు ఆందోళనకారులు, పోలీసులు గాయపడ్డారు. ఘర్షణ అనంతరం జిల్లాయంత్రాంగం భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 సెక్షన్‌లోని 163ను అమలుచేసింది.

ఈ సెక్షన్ గతంలోని సిఆర్‌పిసిలోని సెక్షన్ 144స్థానంలో వచ్చిందే. ఉద్రిక్తపరిస్థితులు మరింత ముదిరిపోకుండా ఉం డేందుకు పోలీసు అధికారులు ఈ నిర్ణయం అమలు చేసారు.

# మిస్ ఇండియా జాబితాలో ఒక్కరైనా దళితులులేరు..


## సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్‌లో రాహుల్ గాంధీ

### రాహుల్ తన పిల్లచేష్టలు పోనిచ్చుకోలేదు:కేంద్రమంత్రి రిజిజు



**న్యూఢిల్లీ,ఆగస్టు 25:** దేశంలో 90శాతంగా ఉన్న జనాభాకు రిజర్వేషన్ల ఫలాలు అందడంలేదని, అందువల్లనే కులగణన చేపట్టాలనికోరుతున్నట్లు రాహుల్ గాంధీ అన్నారు. అంతేకాకుండా మిస్ ఇండియా జాబితాలోకూడా దళితులు ఒక్కరూ లేరని, ఈ జాబితాను పరిశీలించానని, ఒక్కరూ దళితులు, ఆదివాసీ, ఒబిసి కులానికి చెందిన మహిళలులేరని, క్రికెట్, బాలివుడ్‌గురించి మాట్లాడుతుంటారని, టివిల్లో చూపిస్తారని,ఏ ఒక్కరూ కూడా చర్మకారులు, ప్లంబర్లగురించి మాట్లాడరని మీడియారంగంలోని టాప్ యాంకర్లు కూడా 90శాతం జనాభానుంచి లేరని ఇలా అయితే వికసిత్‌భారత్ లక్ష్యసాధన ఎలా చేస్తారని రాహుల్ ప్రసంగించారు. అందువల్లనే మేం కులగణన చేపట్టాలని కోరుతున్నామని జనాభా దామాషా ప్రాతిపదికన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలన్నదే తమ అభిమతమని రాహుల్ అన్నారు. మీడియా సంస్థలు, కార్పొరేట్లు, బాలివుడ్, మిస్ ఇండియాల్లో ఎం తమంది 90శాతం జనాభానుంచి వచ్చినవారున్నారని ప్రశ్నించిన రాహుల్ దేశ జనాభాలో ఎక్కువ మంది ఉన్న వీరికి సరైన వాటా లభించాలని వాటిని చెక్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే రాహుల్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. రాహుల్ పిల్లచేష్టలు పోనిచ్చుకోలేదని, సాక్షాత్తూ రాష్ట్రపతి గిరిజన తెగకు చెందిన వారని, ప్రధాని మోడీ ఒబిసికేటగిరీ నుంచి వచ్చినవారేనని, అనేక మంది ఎమ్మెల్యేలు ఎస్సీఎస్టీ తెగలకు చెందిన వారున్న అంశం విస్మరించారని, రాహుల్ వ్యాఖ్యలు వినోదానికి పనికొస్తాయని, అయితే రాజకీయ పరిణతి పెంచుకోవాలని కిరెన్ రిజిజు హితబోధ చేసారు. అయితే మీ విభజన రాజకీయాల్లో ఒబిసిలను పావులుగా చేయవద్దని చుర కలు వేసారు. ప్రభుత్వాలు మిస్‌ఇండియా, అథ్లెట్లను ఎంపికచేయవని నటీనటులను చిత్రాల కోసం ప్రభుత్వాలు ఎంపికచేయవని గుర్తు చేసారు.

# టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ అరెస్టు



**పారిస్,ఆగస్టు 25:** టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సిఇఒ పావెల్ దురోవ్‌ను ముందురోజు రాత్రి ఫ్రాన్స్‌లో అధికారులు అరెస్టుచేసారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లోని బోర్గెట్ విమానాశ్రయంలోనే దురోవ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు ఆయనను అరెస్టు చేసినపుడు అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి విమానాశ్రయంలో తన ప్రైవేటు జెట్‌లో దిగాడు. ఒకేసులో కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈ విషయమై టెలిగ్రామ్ ఇంకా స్పందించనప్పటికీ ఆ విషయంపై ఆయనను అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఫ్రెంచ్ పోలీసులు తెలిపారు. ఈ అరెస్టు నేపథ్యంలో రష్యా బ్లాగర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫ్రెంచ్ రాయబార కార్యాలయాల వెలుపల నిరసనలను తెలపనున్నట్లు ప్రకటించారు. టెలిగ్రామ్ యాప్‌కు సంబంధించిన కేసులో దురోవ్‌ను అరెస్టుచేసారు. వాస్తవానికి టెలిగ్రామ్‌లో మోడరేటర్లు లేకపోవడంపై ఫ్రెంచ్‌పోలీసులు తమ దర్యాప్తును కేంద్రీకరించారు. మోడరేటర్లు లేకపోవడంవల్ల మెసేజింగ్ యాప్‌లో నేర కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగే ఛాన్స్ ఉందని పోలీసులు చెపుతున్నారు. దీని కారణంగా యాప్ ద్వారా నేర కార్యకలాపాలు పెరుగుతున్నట్లు ఫ్రెంచ్ ఏజెన్సీ తెలిపింది. ఈక్రమంలోనే మోసం, మాదకద్రవ్యాల అక్రమరవాణా, సైబర్‌నేరాలు, ఉగ్రవాదాన్నిప్రోత్సహించినందుకు దురోవ్‌పై ఈ ఏజెన్సీ అరెస్టు వారంట్ జారీచేసింది. దురోవ్ తన సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్ నేరపూరిత వినియోగాన్ని అరికట్టడంలో విఫలమైందని ఏజెన్సీ పేర్కొంది. అందుకే ఆతడిని అరెస్టుచేసారని చెపుతున్నారు. కొన్ని ప్రభుత్వాలు తనపై ఒత్తిడితెచ్చేందుకు ప్రయత్నించాయని, ఇపుడు 900 మిలియన్లమంది క్రియాశీలక యూజర్లు ఉన్న ఈయాప్ తటస్థ ప్లాట్‌ఫామ్‌గా ఉంటుందని దురోవ్ అంటున్నారు. ఈ కేసులో 20 ఏళ్ల శిక్షపడే అవకాశం ఉందని తెలుస్తోంది. 39 ఏళ్ల దురోవ్ రష్యాలో జనినమంచాడు. ఆయన మెసేజింగ్‌యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు.



# ఎల్జేపీ అధ్యక్షుడుగా చిరాగ్‌పాశ్వాన్ ఏకగ్రీవ ఎన్నిక

**పాట్నా, ఆగస్టు 25:** లోక్‌జనశక్తిపార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడుగా ఆ పార్టీనేత కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తిరిగి ఎన్నికయ్యారు. దీనితో వచ్చే ఐదేళ్లు ఆయన పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతారు. రాంచీలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో చిరాగ్ పాశ్వాన్ తిరిగి పార్టీ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎల్జేపీ ఆదివారం ప్రకటించింది. ఎల్జేపీ రామ్‌విలాస్ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర మంత్రి హాజీపూర్ లోక్‌సభ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు తెలిపిన పార్టీ ఆయనకు మా అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రకటన వెలువరించింది. చిరాగ్ సమర్థ నాయకత్వంపై నేషనల్ ఎగ్జిక్యూటివ్ సమావేశంల పార్టీ పూర్తి విశ్వాసం వ్యక్తంచేసిందని ఆయన నిర్దేశకత్వంతో పార్టీకొత్తపుంతలు తొక్కుతుందని బలంగా నమ్ముతోందని తెలిపింది. పార్టీ అధ్యక్షుడుగా తిరిగి తనను ఎన్నుకున్నందుకు కార్యకర్తలు ఆఫీస్ బేరర్లకు చిరాగ్‌పాశ్వాన్ కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి దివంగత రామ్‌విలాస్ పాశ్వాన్ విజన్‌కు అనుగుణంగా పార్టీ నిర్మాణానికి కృషిచేస్తానని వాగ్దానం చేసారు. జార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ బిజెపితో పొత్తుతోకానీ స్వతంత్రంగా కానీ పోటీ చేస్తుందని చెప్పారు.

# గణేశ ఉత్సవాలకు భాగ్యనగరం ముస్తాబు

**విగ్రహాలు, మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం**

**ట్యాంక్‌బండ్ సహా నిమజ్జనం అయ్యే చెరువుల వద్ద ఏర్పాట్ల పరిశీలన**

**మట్టి విగ్రహాలకు పెరిగిన డిమాండ్**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహా నగరానికి గణేశ ఉత్సవాల శోభ సంతరించుకుంది. ఇప్పటికే గణేశ విగ్రహాల తయారీకి పేరొందిన ధూల్ పేట్‌లో విగ్రహాల కొనుగోలుదారులతో సందడిగా వుండగా విగ్రహాలతో పాటు మండపాల ఏర్పాటు కోసం పోలీసు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేయాలని పో లీసులు కోరారు. వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న వినాయక చవితి అనంతరం జరిగే నవరాత్రుల వేడుకలు, చివరగా సెప్టెంబర్ 17వ తేదీన జరిగే సామూహిక గ ణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్ సహా జంట నగరాలు, శివార్లలోని చెరువులు, కుంటల వద్ద పోలీసు, పౌరవిభాగాలు ఏర్పాట్లను పరిశీలించసాగారు. మ రోవైపు మట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ బాగా పెరిగింది. విఐపిలు మొదలుకుని సామాన్యుల వరకు అందరు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేందుకు మక్కువ చూపసాగారు. జంట నగరాలలో అతిపెద్ద పండగా పేరొందిన గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. ఓవైపు పోలీసు, పౌర విభాగాలు మౌలిక వసతులు, బందోబస్తు విషయంలో నిమగ్నమవగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల నిర్వాహకులు విగ్రహాల ప్రతిష్టకు ముహుర్తాలు ఖరారు చేసుకోసాగారు. వచ్చే నెల ఏడవ తేదీన గణేష్ ఉత్సవాలు మొదలవనుండడం తెలిసిందే. ఆ రోజున ఉదయం నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విగ్రహాల ప్రతిష్ట జరిగే వీలుంది. హైదరాబాద్‌కు తలమానికంగా వున్న ఖైరతాబాద్ వినాయకుడు మరో వారంరోజుల్లో సర్వాంగ సుంద రంగా రూపుదిద్దుకుని పూజలందుకునేందుకు సిద్ధం కానున్నాడు.

ఖైరతాబాద్ వినాయకుడితో పాటు బాలాపూర్ గణేషుడు సైతం పూజలందుకోవడానికి రెడీ అవుతున్నాడు. దీంతో పాటు పాతబస్తీ సహా ఇతం ప్రాంతాలలోనూ ఎత్తైన విగ్రహాలను ప్రతిష్ఠించడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే సమయంలో తక్కువ ఎత్తులో వుండే విగ్రహాలను కూడా ప్రతిష్టించడం తెలిసిందే. మొత్తం మీద ఎత్తైన విగ్రహా లు జంట నగరాలు, శివార్లలో 15 వేల నుంచి 20 వేల వరకు వుండే వీలుంది. తక్కువ ఎత్తులో వున్న విగ్రహాలు మరో 25 వేల వరకు వుండే వీలుంది. దీంతో పాటు చిన్నసైజు విగ్రహాలు, ఇంట్లో ప్రతిష్టించే చిన్న విగ్రహాలు మరో 50 వేల వరకు వుండే వీలుంది. గణేష్ ఉత్సవాలకు ఇంకా 12 రోజుల గడువు వుండడంతో విగ్ర హాల అమ్మకాలు ఊపందుకున్నాయి. ధూల్‌పేట్ సహా జంట నగరాలు, శివార్లలోని అనేకచోట్ల గణేష్ విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. విగ్రహాలతో పా టు మండపాల ఏర్పాటుకు త్రై కమిషనరేట్ల పోలీసులతో పాటు జిల్లాల పోలీసు అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. నిర్వాహకులు అంతా ఆన్‌లైన్‌లోనే దరఖా స్తులు చేయాలని పోలీసు అధికారులు కోరారు. దరఖాస్తులు వచ్చే నెల ఆరవ తేదీ వరకు చేసేందుకు అవకాశం ఇచ్చారు. దరఖాస్తులు స్వీకరిస్తున్న పోలీసులు ఇదే సమ యంలో ఆయా ప్రాంతాలలో ఎసిపి డివిజన్ల వారిగా సమావేశాలు నిర్వహిస్తూ ఏర్పాట్లను సమీక్షించనున్నారు. మరో నాలుగు రోజుల్లో ఇవి మొదలుకానున్నాయి. దర ఖాస్తుల సందర్భంగా అన్ని వివరాలను సమర్పించాలని పోలీసు అధికారులు నిర్వాహకులను కోరారు. ఇక గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వినాయక విగ్రహాల ధరలు బాగా పెరిగాయి. విగ్రహాల తయారీకి కావాల్సి న ముడి సరుకుల ధరలు పెరగడం వల్లే విగ్రహాల ధ రలు పెంచాల్సి వచ్చిందని తయారీదారులు అంటున్నారు. 20 అ డుగుల నుంచి 25 అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాల ధరలు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూ పాయల వరకు వుండడం గమనార్హం. ధూల్‌పేట్‌లో పెద్ద విగ్రహాల నుంచి మీడియం సైజ్ విగ్రహాల వరకు లభిస్తుండగా ఇతర ప్రాంతాలలో మీడియం సైజు నుంచి చి న్నపాటి విగ్రహాలు లభిస్తున్నాయి. నగరంలోని అన్నిచోట్ల గ ణేష్ విగ్రహాల అమ్మకాలు సాగుతున్నాయి. మరోవైపు మట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ బాగా పెరిగింది. విఐపిలు మొదలుకుని సామాన్యుల వరకు అందరు మట్టి విగ్రహాలను ప్రతిష్టించేందుకు మక్కువ చూపడంతో వీటి తయారీ కూడా ఊపందుకుంది. రంగులు లేకుండా కేవలం నల్లమట్టితో తయారవుతున్న వినాయక విగ్రహాలను చాలామంది ఇష్టపడుతున్నారు. ఇంకొన్నిచోట్ల మట్టి విగ్రహాలకు సహ జంగా తయారయ్యే రంగులను అద్దుతూ వాటిని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

**మౌలిక వసతులపై దృష్టి సారించిన అధికారులు**

ఇదిలావుండగా గణేష్ ఉత్సవాలు సెప్టెంబర్ ఏడవ తేదీన మొదలవనుండగా నిమజ్జనం జరిగే అన్ని చెరువులు కుంటల వద్ద పోలీసు, పౌర అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. ట్యాంక్‌బండ్ వద్ద లైట్లతో పాటు సిసి కెమెరాలు క్రేన్ల ఏర్పాటుకు పరిశీలన చేయసాగారు. హైకోర్టు ఆంక్షల నేపథ్యంలో కేవలం సంజీవయ్య పార్క్ మార్గం, ఎన్టీఆర్ ఘాట్ మార్గంలో మాత్రమే విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. ఒకవేళ చివరి నిమిషం లో సర్కారు హైకోర్టును ఒప్పిస్తే ట్యాంక్‌బండ్‌పైనా క్రేన్లను ఏర్పాటు చేసేందుకు నీటి పారుదల శాఖ రెడీ అవుతోంది. శివార్లలోని చెరువులు, కుంటల వద్ద కూడా ఇదే తరహాలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు నగరంలో గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు పోలీసు శాఖ బందోబస్తును ముమ్మరం చేయసాగింది. నిమజ్జనం నాటికి 20 వేల మందికి పైగా పోలీసులు పహారా కాయనున్నారు. శివార్లలో మరో 15 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు,.

## కష్టసుఖాలను సమభావంతో స్వీకరించడమే శ్రీకృష్ణుని సందేశం

**మంత్రి కొండా సురేఖ**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కష్టసుఖాలను సమభావంతో స్వీకరిస్తూ స్థితప్రజ్ఞతతో ముందుకు సాగాలనీ, అదే శ్రీకృష్ణ పరమాత్ముని సందేశమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ద్వాపర యుగమైనా, కలి యుగమైనా సర్వకాలాల్లోనూ శ్రీకృష్ణుడు చూపిన బాట సదా ఆచరణీయమని పేర్కొన్నారు. సోమవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సమస్యల సుడి గుండంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణుని కార్యాచరణ, తాత్వికత దారి చూపిస్తాయని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు తన జీవితంలోని పలు దశల్లో ప్రదర్శించిన లీలలు, మహిమలు భక్తులను పరవశింపజేస్తాయన్నారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అనే శ్రీకృష్ణుని సందేశమే నేటి పాలక వ్యవస్థకు మార్గదర్శనం చేస్తుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించే ఉట్ల పండుగ జీవితాన్ని ఆటపాటలతో ఆనందమయం చేసుకోవాలని తెలియజెప్తుందనీ, సమస్యల వలయంలో చిక్కుకున్న నేటి ప్రపంచానికి శ్రీకృష్ణుని తాత్వికత సరైన దారిని చూపుతుందని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు.

## రేపటి నుంచి లాసెట్ కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్లు

**31న సీట్ల కేటాయింపు**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్‌లో దరఖాస్తు చేసుకోవడానికి శనివారంతో గడువు ముగిసింది. కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి ఈ నెల 24 వరకు అవకాశం కల్పించారు. ఆదివారం కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ప్రకటించారు. అర్హులైన వారు రేపటి నుంచి వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. 29న ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 31న చేపడతారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాలి. జులై 24న లాసెట్-2025 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఈ నెల 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉండగా.. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే .. వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. ఇక పీజీ కోర్సుకు సంబంధించి 19 కాలేజీలు అందుబాటులో ఉంటే.. వాటిలో 990 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## నేటితో ముగియనున్న ఎడ్‌సెట్ వెబ్‌ఆప్షన్ల గడువు

**30న సీట్ల కేటాయింపు**

**గతేడాది కంటే తగ్గిన బిఎడ్ కాలేజీల సంఖ్య**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా ఇప్పటికే దరఖాస్తు చేసుకోవడానికి గడువు గత శుక్రవారంతో ముగిసింది. ఆ తరువాత శనివారం నుంచి నేటి(ఆగస్టు 26) వరకు వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్ల గడువు నేటితో ముగియనుంది. రాష్ట్రంలో ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో పాల్గొనే కాలేజీల సంఖ్య గత ఏడాది కంటే తగ్గింది. గత ఏడాది రాష్ట్రంలో ఉన్న 208 ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 199 కాలేజీలకి కౌన్సెలింగ్‌కి యూనివర్సిటీలు అనుమతి ఇవ్వగా.. ఈ ఏడాది వాటిలో కేవలం 166 కాలేజీలకే శనివారం(ఆగస్టు 24) వరకు యూనివర్సిటీలు కౌన్సెలింగ్‌కి అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది. మరో 33 కాలేజీలకి ఇంకా అనుమతి రావల్సి ఉంది. గత ఏడాది అనుమతి ఉండి.. ఈ ఏడాది అనుమతి రాని 33 కాలేజీల్లో 18 కాలేజీలు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే ఉన్నాయి. అయితే వెబ్ ఆప్షన్లకి నేడు తుది గడువు కావడంతో.. నేడు మరికొన్ని కాలేజీలకి అనుమతి వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎడ్‌సెట్-2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జులై 31న జారీ చేయగా.. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఈ నెల 8 నుంచి 23 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను శనివారం ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24 నుంచి 26 తేదీల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ అవకాశమిచ్చారు. ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.



ధర్నాకు మద్దతు తెలుపుతున్న ఎంపి ఈటల రాజేందర్

## మధ్యాహ్న భోజన వంటకార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**మాజీమంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్**

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనం వండే వంట కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని మాజీమంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం (రాష్ట్ర కమిటీ) ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపి, ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీ లన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు హామీ ఇచ్చిన విధంగా పదివేల రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలని, ప్రతినెల మెస్ బిల్లులు ఐదో తేదీలోగా చెల్లించాలని అన్నారు. కార్మిక సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ వంట కార్మికులకు విద్యాశాఖ ఎంఈఓల ద్వారా ఐడీ కార్డులు మంజూరు చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ, హరేకృష్ణ ఫౌండేషన్‌కు సెంట్రలైజ్డ్ కిచెన్ సిస్టమ్‌కు అప్పజెప్పాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్నభోజన వంటకార్మికుల సంఘం నాయకులు జి.సంతోష, బి.మంజుల, పి.భారతి, డి.బాబాయి, ఎం.శేషన్న మరియు మధ్యాహ్న భోజన కార్మికులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## సిఐఎస్‌ఎఫ్‌లో కానిస్టేబుళ్ల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కేంద్ర పారా మిలటరీ విభాగంలో కీలకమైన పారిశ్రామిక భద్రతా బలగం (సిఐఎస్‌ఎఫ్)లో కానిస్టేబుళ్ల భర్తీకి నోటిఫికేషన్ వెలు వడింది. మొత్తం 1130 పోస్టులకు నోటిఫికేషన్ వెలువడగా ఈ నెల 31వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దీ నికి అర్హులు. అభ్యర్థులు 01.10.2001 నుంచి 30.09.2006 మధ్య కాలంలో జన్మించిన వారు అయి వుండాలి. అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేయాలని సి ఐఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు. దీని తరువాత దేహదారుఢ్య, క్రీడాంశాల పోటీలు వుంటాయని, వీటిలో అర్హత సాధించిన వారికి చివరగా రాత పరీక్ష నిర్వహించి తు ది ఫలితాలు విడుదల చేస్తామని వారు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి 21,700 నుంచి 69,100 రూపాయల వరకు వేతనం లభిస్తుందని అధికారులు తెలిపారు.

## త్వరలో కులగణన పూర్తి చేస్తాం

**రవాణా శాఖ మంత్రి పొన్నం**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో కులగణను త్వరలోనే పూర్తి చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం మాసబ్‌ట్యాంక్‌లోని జెఎన్టీయూ ఆడిటోరియంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓబిసి అడ్వకేట్స్ కన్వెన్షన్ కార్యక్రమం నిర్వహంచారు. ఈ కార్యక్రమానికి పొన్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో బీసీల పాత్ర మరువలేనిదనీ, ఈ విషయంలో అందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. బీసీల హక్కులు తప్పనిసరిగా కాపాడుకోవాల్సిందేననీ, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్రంలో కుల గణన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా బలహీనవర్గాల న్యాయవాదులు ఏకం కావాలనీ, జీవితం సార్థకం కావాలంటే బీసీలు హక్కుల కోసం పోరాటం చేయాలని ఈ సందర్భంగా పొన్నం పిలుపునిచ్చారు.

## 25 పబ్బుల్లో ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు

**డ్రగ్స్ వినియోగం నియంత్రణలోనే ఉంది : కమలాసన్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** పబ్బులు, బార్లలో డ్రగ్సను అరికట్టడానికి ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. గత వారం 25 పబ్బుల్లో తనిఖీలు నిర్వహించగా, ఈ శనివారం రాత్రి 10 గంటల నుంచి హైదరాబాద్, రంగారెడ్డిలోని తనిఖీలు నిర్వహించింది. తనిఖీలతో పాటు డ్రగ్స్ డిటెక్టర్ వీటితో పబ్బుల్లోని వచ్చిన వారికి డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనే విషయం తేల్చడానికి డ్రగ్ డిటెక్షన్ కిట్స్‌తో పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్టీఎఫ్, డిటిఎఫ్ ఇతర ఎక్సైజ్ పోలీస్ బృందాలు తనిఖీల్లో పాల్గొన్నారు. ఒక్కొక్క టీం ఒక్కో పబ్బుల్లో తనిఖీలు నిర్వహించారు. అయితే, ఈ పరీక్షలలో ఎవరికీ పాజిటివ్ రాలేదనీ, పబ్బుల్లో డ్రగ్స్ వినియోగించకున్నా ఎవరైనా అడ్రస్ తీసుకుని వస్తే ఎక్సైజ్ తనిఖీలలో బయటపడతామనే భయం చోటు చేసుకుంది. పబ్బుల్లో నిర్వహించిన దాడుల్లో ఎవరికీ పాజిటివ్ రాకపోవడంతో పబ్బుల్లో డ్రగ్స్ నియంత్రణలోనే ఉందని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి వెల్లడించారు. ఈ దాడులకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ఖురేషి, హైదరాబాద్, రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్లు అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ కిషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్పీ తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు పట్టా

**గత ప్రభుత్వ పాలకులపై టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ధ్వజం**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, కెటిఆర్, హరీశ్ రావుల సహకారంతో యథేచ్ఛగా ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల పేరుతో పట్టాలు చేశారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చెరువులు కబ్జాకు గురికావడానికి కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులే కారణమని ఆరోపించారు. బిఆర్‌ఎస్ అధికారులు అధికారంలోకి వచ్చిందే భూములు కబ్జా చేయడానికి అని ఆయన మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రభుత్వభూములు, 111, ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ భూములన్నీ కబ్జాచేసింద్రు అని ఆయన విమర్శించారు.

ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు పట్టాలు మార్పించారని, దురాక్రమణకు గురైన ప్రభుత్వ భూములను ఇంచు వదలకుండా కాపాడడానికి సిఎం రేవంత్‌రెడ్డి హైడ్రాతో ముందుకు పోతున్నారని, ఇవాళ హరీశ్‌రావు, కెటిఆర్ మాట్లాడితే ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలోనే ఎన్ కన్వెన్షన్ కడితే హరీశ్‌రావు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మీరెందుకు కాళ్లు, చేతులు ముడుచుకున్నారని ఆయన ఆవేదన చెందారు.

పదేళ్లలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు ఎంతోమంది చుట్టుపక్కల చెరువులు, కుంటలు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. ఎంత గొప్పవారైనా చట్టం ఉల్లంఘిస్తే ఊరు కునేదిలేని ఆయన అన్నారు,. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితోనే దురాక్రమణకు గురైన స్థలాలలో అక్రమంగా కట్టిన వాటిని కూల్చివేయిస్తున్నారని ఆయన అన్నారు.

## దేశవ్యాప్తంగా బిసిలకు పండుగ బిపి మండల్ జయంతి

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల**

**106 జయంతి వేడుకల్లో కమనీయంగా బహుజన సాంస్కృతికోద్యమం మహనీయుల జాతర**



బి.పి.మండల్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులర్పిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, ప్రభంజన్, సరిత, ఎర్ర సత్యనారాయణ, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 25, ప్రభాతవార్త :** మనకు సంవత్సరం పొడుగునా ఎన్ని పండుగలు వచ్చినా బిసిలకు నిజమైన పండుగ బి.పి.మండల్ జయంతి అని, బిసిల ఐకాన్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆయన, కృషి లేకపోతే బిసిలకు విద్య, ఉద్యోగాల్లో ఇప్పు డున్న అత్యెసర రిజర్వేషన్లు కూడా ఉండేవి కావన్నారు. 60శాతమున్న బిసిలను బిచ్చగాళ్లగా చూస్తున్నారు. మా హక్కులు మాకి వ్వాలని దేశవ్యాప్తంగా పర్యటించి బిసిల స్థితి గతులను అధ్యయనంచేసి 40 సిఫార్సులను చేసి అమలుకై పోరాటాలు చేశారని, అవన్నీ అమలైతే ప్రపంచంలో భారతదేశం నంబర్ వన్ అభివృద్ధి దేశమయ్యేదని, ఇప్పటికే అఖండభారత్, స్వర్ణ భారత్ అయ్యేదని స్పష్టం చేశారు. అందుకే ముందుగా మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, ఆయన జయంతి వర్ధంతులను అధికారికంగా నిర్వహిం చాలని, పార్లమెంటులో విగ్రహాన్ని పెట్టాలని, జాతీయ ప్రాజెక్టులకు, స్మారక కేంద్రాలకు, స్మృతి వనాలకు, అంతర్జాతీయ విమానాశ్రయాలకు బిపి.మండల్ పేరుపెట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహనీయ బహుజన నాయకులను స్మరించు కోవడం, జాతర జరుపుకోవడం సబబుగా ఉందన్నారు. బిసిల వృత్తులు వేరైనా దేశంలో ఎస్సీ ఎస్టీ బడుగుబలహీనవర్గ బహుజనులంతా బిసిలేనని జాజుల అభిప్రాయపడ్డారు. ప్రభంజన్ యాదవ్ అధ్యక్షోప న్యాసంలో బిపి.మండల్ 106 జయంతిని పురస్కరించుకొని ఇకనైనా మనమంతా మహనీయుల స్పూర్తితో ఉద్యమిద్దాం.. మన హక్కులు సాధించుకుని, అవకాశాలను అంది పుచ్చుకుంటూ అధికారాన్ని కైవసం చేసుకుందాం అని పిలుపునిచ్చారు. ఇకపై ఓట్లు మనయే సీట్లు మనయే.... మన ఓట్లు మనమే వేసుకొని రాజ్యాధికారి కోసం సంఘటిత శక్తిగా సాగి కర్తవ్యోన్ముఖులమై కదంకదం కలిపి కదనాన దూకి మహనీయుల కలలు నిజం చేసుకుందాం.. కడపటి విజయం మనదేనని నిరూపిద్దామన్నారు. ఇదే సమయంలో త్యాగాలు మనయే, భోగాలు మనయే, సమన్యాయమే సామాజిక న్యాయం, మహనీయులను స్మరించుకుంటూ మాట్లాడు కుందాం,. అందరం సమానంగా ఎదిగి సహజం జీవిస్తూ బాసిన భావజాలం వదిలేసి మనస్సు నిండా మహనీయుల స్పూర్తిని నింపుకొని బహుజన సాంస్కృతికోద్యమంలో భాగస్వాములవు దామని ఎలిగెత్తిచాటారు. సామాజిక న్యాయ జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ నేతృత్వంలో రవీంద్రభారతిలోని ప్రివ్యూ థియేటర్‌లో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు బిపి మండల్ 106వ జయంతిని పురస్కరించుకొని హలో బహుజన! ఛలో హైదరాబాద్ పిలుపుతో బహుజన సాంస్కృతికోద్యమం ఆట-పాట-మాటలతో ఘనంగా జరిగిన మహనీయుల జాతరకు హైకోర్టు అడ్వొకేట్ శ్రీనివాస్‌యాదవ్, బిపి.మండల్ మనవడు, సరిత, ఎర్రసత్యనారాయణ తదితర నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఓడించేందుకు నేతల కుట్ర

**తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నన్ను ఓడించేందుకు సొంత జిల్లా నేతలు కుట్రలుచేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలయాస్ చింతపండు నవీన్ ఆరోపించారు.

ఆదివారం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తనను ఓడించడానికి ఎన్నికల ఫలితాల రోజున విదేశీ పర్యటనలో ఉన్న ఒక నేత తీవ్రంగా ప్రయత్నించారని ఆ నేత జిల్లాలోని ఆయన అనుచరులకు ఇరత నాయకులకు ఫోన్ చేసి నేను ఓడిపోయే అవకాశం ఉందా;?లేదా ? అని ఎప్పటి కప్పుడు ఫోన్ చేసి కనుక్కునేవారని ఆయన అన్నారు. తనపై కుట్రలు చేసిన నాయకులను వదలబోనని వడ్డీతో సహా చెల్లిస్తారని తీవ్ర హెచ్చరికలు చింతపండు నవీన్ చేశారు. వారికి తగిన బుద్ధిచెబుతానని కూడా ఆయన తెలిపారు.

## గ్లోబల్‌సిటీగా అభివృద్ధి చెందిన హైదరాబాద్

**టాలీవుడ్ హీరోయిన్ మెహ్రీన్ ఫిర్జాదా**


**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బహుళజాతీ కంపెనీలు వాణిజ్యవ్యాపార సంస్థలు వారి కార్యాలయాలు ఏర్పాటు చేసుకొంటుడటంతో హైదరబాద్ గ్లోబల్ సిటిగా అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి కల్పించే భాగ్యనగరంగా యువతకు దిక్సూచిగా మారిందని టాలివువడ్ హీరోయిన్ మెహ్రీన్ ఫిర్జాదా అన్నారు. నాగోల్ మెట్రో స్టేసన్ పిల్లర్ నెంబర్317 వద్ద క్రెడాయి హైదరాబాద్ ఏర్పాటు చేసిన ప్రాపర్టీషోను ఎఫ్3, ఫన్అండ్ ఫ్రస్టేషన్ సిన్మా లో కథనాయికగా రాణించిన మెహ్రీన్ ఫిర్జాదా సం ముగింపు సమావేశం సందర్భంగా సందర్శించి అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే పండుగ సీజన్‌లో హైదరాబాద్ రియల్టీ అత్యంత వేగంగా లావాదేవీలు పెరుగు తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కాన్ఫడరేషన్ ఆఫ్ రియ్ ఎస్టేట్ డెవలపర్ అసోసియేషన్ ఇండియా క్రెడాయి భారతదేశంలోని ప్రైవేట్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అపెక్స్‌బాడీ ఆధ్వర్యంలో ప్రాపర్టీషో సిరీస్‌లో 3వది చాలా ఆసక్తిగా జరుగుతోన్నది.





ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యునికేషన్ మంత్రి డి.శ్రీధర్‌బాబు శనివారం లాంఛనంగా ఈప్రార్టీ షోను ప్రారంభించారు.

తెలంగాణను గ్లోబల్ స్కిల్ క్యాపిటల్‌గా మార్చాలనే లక్ష్యంతో మౌళిక వస తులు పెంచుతున్నామని అందులో నిర్మాణ యోగ్యమైన ఆధునిక నివాసాలు యువతకు అభిరుచికి అనుగణంగా నిర్మాణం చేయడం కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. క్రెడాయి హైదరాబాద్ ప్రసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ జగన్నాథరావు మాట్లడతూ హైదరా బాద్ బ్రాండ్ ప్రపంచ ప్రాముఖ్యత పెంచడానికి మూడు ప్రాపర్టీషోలను ఏర్పాటు చేశామని తెలిపారు. నగరం గ్లోబల్ సిటిగా అవతరించడానికి ఇలాంటి ప్రార్టీషోలు అవసరం అని అన్నారు.



అభివాదం చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఉద్యోగుల జెఎసి నూతన ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి హామీ**

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ ఉద్యోగుల జెఎసి ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి చెప్పారు. అలాగే అన్ని ఉద్యోగ సంఘాలతో జెఎసి ఏర్పాటు చేస్తామన్నారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, సిపిఎస్, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఉద్యోగలంతా తమ వైపు ఉండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏర్పాటైన జెఎసిలో కేవలం నాయకులుగా మాత్రమే మిగిలిపోతారని ఆయన విమర్శించారు. కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని, ఈ విషయాన్ని రాష్ట్రంలోని ఉద్యోగులు ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. ఉద్యోగుల హెల్త్ పాలసీ, పదోన్నతులు, బదిలీలు హోసింగ్ పాలసీ పాలసీలు సాధించడమే లక్ష్యంగా తాము ఏర్పాటు చేసే జెఎసి పనిచేస్తుందన్నారు.

గత ప్రభుత్వ హాయంలో ఉద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని, వేదింపులు జరిగేవని, అయితే జెఎసి నాయకులు ఎవరూ మాట్లాడేవారు కాదని ఆయన ఆరోపించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని, ఆర్టీసీ యూనియన్ అశ్వద్ధామారెడ్డిని తొలగిస్తే జెఎసి నేతలు మౌనంగా ఉండిపోయారని ఆయన ఆరరోపించారు. ఈ సమావేశంలో డిప్యూటి కలెక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షురాలు నిర్మల, పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు అశ్వత్థామరెడ్డి, వివిధ సంఘాల నాయకులు దేవిక, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, కుమారస్వామి, కమలాకర్, హరికృష్ణ, రాజర్ బ్రూస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 65 సంఘాలు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి ఛైర్మన్ వి.లచ్చిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి.



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

## హైడ్రాకు వ్యతిరేకం కాదు

### పంచాయతీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

### లేదంటే 15వ ఫైనాన్స్ నిధులు నిలిచిపోతాయి

### మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు లోపించి ప్రజలు విషజర్వాల బారిన పడుతున్నారని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పూర్తిగా లోపించడంతో దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి వెంటనే స్పందించి గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడానికి ప్రత్యేక గ్రాంట్ కింద ప్రతి గ్రామ పంచాయతీకి రూ.50 వేల చొప్పున మంజూరు చేయాలన్నారు. త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని లేదంటే 15వ ఫైనాన్స్ నిధులు నిలిచిపోతయన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విషజ్వరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఆరోగ్యశాఖ మంత్రి అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలించి ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. విషజ్వరాలు, డెంగ్యూ వచ్చిన వారికి ప్రభుత్వ అసుపత్రుల్లో బెడ్లు దొరకడం లేదన్నారు. విష, డెంగ్యూ జ్వరాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో విషజ్వరాలు, డెంగ్యూ ప్రభలి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సిఎం పట్టించుకోకుండా టసిసిసి అధ్యక్ష పదవి, కేబినెట్ విస్తరణ అంటూ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని పేర్కొన్నారు. హైడ్రాకు తాను వ్యతిరేకంగా కాదని సిద్దిపేట కోమటిచెరువు, దుబ్బాక రాయసముద్రం చెరువు కబ్జాకు గురైతే చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, నాయకులు విభీషణ్‌రెడ్డి, అంబటి బాలేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫార్మర్ నెపంతో భూస్వామిని హతమార్చిన మావోయిస్టులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ అటవి ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి గంగులూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుస్నార్ గ్రామానికి చెందిన భూస్వామి లంచ పూణెం చాలా కాలంగా పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తున్నాడని, అతని వల్ల పార్టీకి తీవ్రనష్టం జరిగిందని, పలుమార్లు హెచ్చరించిన అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో ఇన్‌ఫార్మర్‌గా నిర్ధారించి, బీజాపూర్ మావోయిస్టు నక్సల్స్ పదునైన ఆయుధంతో పీక కోసి చంపారు. హత్యనంతరం సంఘటన స్థలంలో మావోయిస్టు నక్సల్స్ ఓ కరపత్రాన్ని వదిలివెళ్లినట్లు ఆ ప్రాంత పోలీస్ వర్గాలు తెలిపాయి. ఆ కరపత్రంలో గతంలో నాలుగుసార్లు ప్రజాకోర్టు నిర్వహించి, భూస్వామి పూణెంను పోలీసులకు సమాచారం ఇవ్వద్దంటూ హెచ్చరించినప్పటికి అతనిలో మార్పురాలేదని పేర్కొన్నట్లు తెలిసింది. ప్రజల అభిష్టం మేరకే భూస్వామి పూణెంకు మరణశిక్ష విధించినట్లు లేఖలో పేర్కొన్నారు. గంగులూర్ ఏరియా కమిటీ ఈ హత్యకు పాల్పడినట్లు ఈ సంఘటనతో బీజాపూర్ దండకారణ్య ఆదివాసీ గూడాలలో తీవ్ర భయానక పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు ఆలస్యంగా వచ్చినట్లు తెలిసింది.



## చంద్రబాబును కలిసిన బాబూమోహన్

### టిడిపిలో చేరే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** టిడిపి అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ కలిశారు. ఆదివారం ఎన్టీఆర్ భవన్‌లో మర్యాదపూర్వకంగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. దీంతో ఆయన టిడిపిలో చేరబోతున్నారనే వార్తలు విస్తృతమయ్యాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు బిజెపిలో ఉన్న ఆయన... ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా బిజెపికి రాజీనామా చేశారు. ఆ తర్వాత కేఏ పాల్ నేతృత్వంలోని ప్రజాశాంతి పార్టీలో చేరారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు అనూహ్యంగా ఆయన టిడిపి కార్యాలయంలో దర్శనమివ్వడంతో చర్చనీయాంశమైంది.

## ట్రాన్స్‌కో, జెన్‌కోలలో ప్రమోషన్ల జాతర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** విద్యుత్ శాఖలో ప్రమోషన్ల జాతర కొనసాగుతోంది. మొన్నటి వరకు ఎస్పీడిసిఎల్‌లో పలువురికి ప్రమోషన్లు ఇవ్వగా తాజాగా ట్రాన్స్‌కో, జెన్కో పరిధిలో పలువురికి పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు ట్రాన్స్‌కో సిఎండి సందీప్‌కుమార్ సుల్తానియా, జెన్కో సిఎండి రోనాల్డ్ రోజ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాన్స్‌కో పరిధిలో ఇంజినీరింగ్ సర్వీస్‌లో ఉన్న ప్రసన్న లక్ష్మికి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్‌గా ప్రమోషన్ ఇచ్చారు. ఎస్ఈలుగా కొనసాగుతున్న ఆరుగురికి చీఫ్ ఇంజినీర్లుగా ప్రమోషన్ దక్కింది. డీఈలుగా కొనసాగుతున్న 8 మందికి ఎస్ఈలుగా పదోన్నతి కల్పించారు. ఐదుగురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవన ఇంజినీర్లను ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్లుగా ప్రమోషన్ ఇచ్చారు. ఇద్దరు ఏడీఈలను డీఈలుగ ప్రమోట్ చేశారు. 17 మండి ఎడీఈలను డీఈలుగా ప్రమోట్ చేశారు. 27 మంది ఏఈలను ఏడీలుగా పదోన్నతి కల్పించారు. ఆరుగురు ఏఈలను ఏఈఈలుగా ప్రమోషన్ ఇచ్చారు. కాగా, ఎస్ఈగా పనిచేస్తున్న నాగరాజును సీజీఎంగా ప్రమోట్ చేశారు. జెన్కో పరిధిలో చీఫ్ ఇంజినీర్‌గా పనిచేసిన ఎన్.ఉమ, గోవింద్‌రాజ్‌కు డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ అకౌంట్స్‌గా పదోన్నతి కల్పించడంతో పాటు బదిలీ చేశారు. అలాగే 14 మంది అకౌంట్స్ ఆఫీసర్లను సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లుగా పదోన్నతి కల్పించారు. 17 మంది అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లను అకౌంట్స్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఇచ్చారు. పదోన్నతులతో పాటు పలువురికి బదిలీలు కూడా చేస్తూ శాఖ నిర్ణయం తీసుకుంది.

# నా కార్యాచరణను గమనిస్తోన్న ప్రజలు

### డ్రగ్స్ నుంచి యువతను రక్షించేందుకు కృషి

### వాటి మూలాలు ఏరివేసేందుకే నార్కోటిక్స్ బ్యూరో

### బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** నా కార్యాచరణను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. డ్రగ్స్, మత్తుకు అలవాటు పడి యువత తమ జీవితం నాశనం చేసుకుంటున్నామని, అందుకే డ్రగ్స్ నుంచి యువతను రక్షించేందుకు ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని, డ్రగ్స్ పదం వింటేనే భయపడేలా చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ మూలాలను ఏరివేసేందుకు నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఆదివారంనాడు గచ్చిబౌలిలో నిర్వహించిన బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ ద్విదశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ బాటలోనే తెలంగాణ ప్రభుత్వం ముందుకెళుతోందని పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం, రైతు రుణమాఫీ చేసి మాది రైతు ప్రభుత్వం అని నిరూపించుకున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 8 నెలల్లోనే రూ.31వేలకోట్ల రుణాలు మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాది అన్నారు. దేశంలో ఒకేసారి ఇంత మొత్తంలో రైతులను రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదని వ్యాఖ్యానించారు. రైతులను రుణవిముక్తులను చేసేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. బ్రహ్మకుమారిల ఎజెండా... రాష్ట్ర ప్రభుత్వం అజెండాకు ఆదర్శంగా ఉందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ తెలంగాణ ప్రభుత్వానికి మార్గదర్శకులు, బ్రహ్మకుమారీస్ కూడా డ్రగ్స్ నిర్మూలనకు ప్రయత్నించటం సంతోషకరమని, రైతుల ఆత్మహత్యలు తగ్గించేందుకు కూడా బ్రహ్మకుమారీస్ కృషి చేస్తున్నారని సిఎం హర్షం వ్యక్తం చేశారు.

యువతలో నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఆనంద్ మహీంద్రను చైర్మన్‌గా నియమించి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంచబోతున్నట్లు తెలిపారు. ముచ్చర్లలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని, అక్కడే యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించుకున్నామన్నారు.

బ్రహ్మ కుమారీస్ సంస్థకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని సిఎం హామీ ఇచ్చారు. మరో రెండు సంవత్సరాల్లో శాంతి సరోవర్ లీజు ముగియనుందని తమ దృష్టికి వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం శాంతి సరోవర్ లీజును రెన్యువల్ చేయడమే కాకుండా అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. మౌంట్ అబూ తర్వాత తెలంగాణలో శాంతి సరోవర్ ఉండటం తెలంగాణ ప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు. తుమ్మల నాగేశ్వరరావు 22 ఏళ్ల క్రితం మౌంట్ అబూ సందర్శించారని, వారి సూచనల మేరకు ఈ శాంతి సరోవర్ ప్రారంభమైందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో చార్మినార్, గోల్కొండ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఉన్నట్టే బ్రహ్మకుమారీలు కూడా ఉన్నారని చెప్పుకోవాలని సిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ఆఫీసులకు రెండేళ్లలో సొంత భవనాలు

### మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్నింటికీ సొంత భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఎంసిహెచ్‌ఆర్‌డిలో స్టాంపులు రిజిస్ట్రేషన్ల ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువ పెంపుపై సమావేశంలో చర్చ జరిగింది. ఉద్యోగుల సమస్యలు, బకాయిలతో పాటు పలు అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల శాఖలో పలువురు అధికారుల పనితీరు బాగాలేదని, మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు ఈ ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే అధికంగా ఆదాయం తీసుకొచ్చేలా ఉద్యోగులంతా కలసికట్టుగా కృషి చేయాలని సూచించారు. కార్యాలయాల అద్దెలు, విద్యుత్ చార్జీలు, అద్దె వాహనాల చార్జీలు మొదలైన వాటికి అవసరమైన బిల్లులు త్వరలోనే చెల్లిస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ల శాఖకు శాశ్వత భవనాల ఆవశ్యకతను మంత్రి ప్రస్తావిస్తూ త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాలలోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న ఉత్తమ విధానాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు చేసేలా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేలా కృషి చేయాలనీ, ఇందుకోసం కొత్త టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ 2014లో రూ.2746 కోట్లుగా ఉన్న రిజిస్ట్రేషన్ ఆదాయం గత ఏడాది రూ.14,588 కోట్లు చేరుకుందన్నారు. రెవెన్యూ శాఖలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీలు సజావుగా పూర్తయ్యాయనీ తెలిపారు. కాగా, ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖ పనితీరు, శాఖకు సంబంధించిన బడ్జెట్ ఆవశ్యకత మొదలైన అంశాలపై సీనియర్ అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు ఐజిలు, డిఐజీలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలు పార్టీ మారితే పదవి రద్దు చేయాలి

### కాంగ్రెస్‌తో ఐక్యత ఉన్నా సమస్యలపై పోరాటం

### హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



ఆదివారం హనుమకొండలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

**హన్మకొండ జిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీకి మారే ఎమ్మెల్యేల పదవిని తక్షణమే రద్దు చేసే విధానం రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలు పార్టీ మారితే చట్టంలో ఉన్న లొసుగులతో అనర్హత విషయం ఎళ్ల తరబడి నానుతున్నదని, పార్టీ మారితే వెంటనే పదవి రద్దు చేయాలన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు క్రిమినల్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అస్థిత్వ పోరాటం చేస్తున్నదని పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మార్చేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపు వల్ల గతంలో నష్టపోయినందున కాంగ్రెస్ పార్టీ కూడా వాటిని ప్రోత్సహించవద్దన్నారు. ఇటీవల అసెంబ్లీలో సరైన విధంగా చర్యలు జరగడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర వాగ్వివాదానికే సమయం సరిపోతున్నదని అన్నారు. రెండు పార్టీలు నిర్మాణ పద్ధతులలో మాట్లాడకుండా గందరగోళం సృష్టించి సమయం వృదా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని సకాలంలో నెరవేర్చే దిశగా సాగాలన్నారు.

నేటికి ఫీజు రాయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, గ్రామపంచాయతీలలో పనులకు పెండింగ్ బిల్లులు తదితర సుమారు 70వేల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని, అలాగే సాకులు చెప్పకుండా అర్హులందరికి రుణమాఫీ వర్తింప జేయాలని, ప్రభుత్వం రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడుతల్లో రూ.18.540 కోట్లు మాత్రమే మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులందరికి కనీస వేతనాలు అమలు చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో సామాన్యుల ఇండ్లు కూలగొట్టవదన్ని, దశాబ్దాల నుండి నివసిస్తున్న వారికి అనుమతులు ఇచ్చిన అధికారులు చర్యలు తీసుకోవాలని హైడ్రా వలన పేదలకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్. బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయ సారథి, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్‌మియా, ఎన్.అశోక్ స్టాలిన్, మండల సదానలక్ష్మి నాయకులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, కే.వెంకటరమణ, యేషబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 26న దేశవ్యాప్త నిరసనలకు ఎస్కేఎం పిలుపు

### కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన




**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్తబడ్జెట్‌లో కార్మికులు, రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని మన డిమాండ్ల పరిష్కారంపై ఎక్కడాప్రస్తావనే లేదని సంయుక్త కిసాన్‌మోర్చా, సెంట్రల్ ట్రేడ్‌యూనియన్స్ నాయకులు ఆరోపించారు. అందువల్ల ఇకపై దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలనినిర్ణయించారు. నవంబరు 26వ తేదీనుంచి దేశవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలునిర్వహించక తప్పదని పేర్కొన్నారు. నిరుద్యోగం, వ్యవసాయరంగంలో ఉన్న అలజడిని పట్టించుకోని కేంద్రం ఈ రెండు వర్గాలను పూర్తిగా విస్మరించిందని అందుకే ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు దశలవారీ ఆందోళనలు ప్రారంబి స్తామని ప్రకటించారు. సిటియు, కిసాన్‌మోర్చాల సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులను సమీకరించి భారీ ఎత్తున దేశవ్యాప్త ఆందోళన నిరసనప్రదర్శన నిర్వహిస్తామన్నారు. 26 నవంబరుకు ఒక విశిష్టత ఉందని, ఆరోజే భారత రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు ఆమోదం లభించిందని, 26 నవంబరు 1949తేదీకి ఉన్న విశిష్టత దృష్ట్యా ఆరోజే తమ నిరసన ప్రదర్శన నిర్వహించాలని, మన హక్కులు, న్యాయం కోరేందుకు ఇదే సరైన రోజు అని నాయకులు పేర్కొన్నారు. సంయుక్త కిసాన్‌మోర్చా, ట్రేడ్ యూనియన్లు వచ్చేనెల 23వ తేదీని బ్లాక్‌డేగా పాటిస్తారు. కొత్తగా అమలుకు తెచ్చిన కార్మిక కోడ్ 2020వల్ల కార్మికుల హక్కులు హరించివేస్తోందని పేరొనకన్నారు. అలాగే సిటియు, ఎస్‌కెఎంలు కూడా యునైటెడ్ బ్యాంక్ యూనియన్స్ ఫోరమ్ నిర్వహించ తలపెట్టిన ఈనెల 28వ తేదీ సమ్మెకు మద్దతు ఇస్తున్నట్లు నాయకులుప్రకటించారు. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున క్షేత్రస్థాయినుంచి కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలని, డిమాండ్లు పరిష్కరించని ప్రభుత్వాలను అధికారంలోకి రానీయకూడదని పిలుపునిచ్చారు. మహిళలపై లైంగికదాడులు, హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోవడంపై రెండు సంఘాలాందోళన వ్యక్తంచేసాయి. పౌరులందరిభద్రత, రక్షణకు ప్రభుత్వాలు మరింత కఠిన కార్యాచరణ అమలుచేయాలనికోరారు. చెరకు రైతులకు క్వింటాలుకు కనీసం 450 రూపాయలు మద్దతుధర ప్రకటించాలని ఎస్‌కెఎం డిమాండ్‌చేస్తోంది.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాపై 53 కేసులు!

**ఢాకా, ఆగస్టు 25:** బంగ్లాదేశ్‌మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాపై కేసులు మరిన్ని నమోదవు తున్నాయి. ఆమెతోపాటు మాజీ మంత్రులు అనుచరులపై తాజాగా మరో నాలుగు హత్య కేసులు నమోదయ్యాయి. 2010లోఒ బంగ్లాదేశ్‌రైఫిల్స్ ఉన్నతాధికారి మరణానికి సంబంధించి కేసు నమోదయింది. దీనితో ఇప్పటివరకూ హసీనాపై నమోదయిన మొత్తంకేసుల సంఖ్య 53కు పెరిగింది. బంగ్లాదేశ్‌రైఫిల్స్‌లో 2010లో డిప్యూటి అసిస్టెంట్ డైరెక్టర్‌గా అబ్దుల్‌రహీం ఉన్న సమయంలో అక్కడి ఫీల్‌ఖానాలో మారణహోమం జరిగింది.

ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న రహీం అదే ఏడాదిజులై 29న జైలులో మరణించాడు. దీనిపై రహీం కుమారుడు అబ్దుల్ అజీజ్ తాజాగా దాఖలుచేసిన పిటిషన్‌పై మాజీ ప్రధాని హసీనాపై అభియోగాలు నమోదుచేసారు. జులై18న చెలరేగిన హింసాత్మక ఘటనల్లో మిలిటరీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటనలో హసీనాతోపాటు మరో 48 మందిపై హత్యకేసునమోదయింది. ట్రేడింగ్ కార్పొరేషన్‌కు చెందిన వ్యక్తితోపాటు ఆటోరిక్షా డ్రైవర్ మరణం కేసులో హసీనాతోపాటు పలువురిపై హత్యకేసునమోదయింది. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్యకేసులు మారణహోమానికి సంబంధించి ఏడు ఒకటి అపహరణతోపాటు బిఎన్పీ పార్టీఊరేగింపు సమయంలోచోటుచేసుకున్న ఘర్షణలోకూడా హసీనాపై దాడి కేసు నమోదు చేసారు.



## రాష్ట్ర ఉద్యోగుల కోసం యుపిఎస్ ఆమోదించిన మహారాష్ట్ర కేబినెట్

**ముంబయి, ఆగస్టు 25:** కేంద్ర ప్రభుత్వ కేబినెట్ ఆమోదించిన ఏకీకృత పింఛన్ వ్యవస్థ (యుపిఎస్)కు మహారాష్ట్రప్రభుత్వం తమ ఉద్యోగులకోసం కూడా ఈ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ కేంద్ర పథకాన్ని రాష్ట్రంలో అమలుచేసిన మొదటి రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచింది. ఈ పథకానికి మహారాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఇపుడు కొత్త పింఛన్‌స్కీమ్‌కు బదులుగా యుపిఎస్ అమలుకు మార్గం సుగమమం చేసింది. ఉద్యోగులకోసం కేంద్రం యుపిఎస్‌పేరుతో కొత్తపథకం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉద్యోగి తన పదవీవిరమణకు ముందు 12 నెలల్లోఅందుకున్న బేసిక్ వేతనం సగటులో 50శాతం కచ్చితంగా పింఛన్‌రూపంలో అందుతుంది. 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ కొత్తపింఛన్‌పథకం వర్తిస్తుంది. చ2004లో తెచ్చిన కొత్త పింఛన్‌పథకాన్ని రద్దుచేసి పాత పింఛన్ అమలుచేయాలని ఉద్యోగులు చాలారోజులుగా డిమాండ్‌చేస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కేంద్రం 2023 ఏప్రిల్‌లో టివిసోమనాథన్ నేతృత్వంలో ఒక కమిటీ వేసింది. ఈ కమిటీ సిఫారసులమేరకుయుపిఎస్ ప్రభుత్వం ఆమోదించింది. ఇపుడు ఈపథకంప్రయోజనాలు అన్నీ కూడా మహారాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపచేస్తారు.

## పైరవీలకు నా పేరు వాడితే చర్యలు: వేం నరేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** పైరవీలకు తన పేరు ఉపయోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఇటీవల కొందరు వ్యక్తులు తన పేరును ఉపయోగించి డబుల్ బెడ్ రూమ్‌లు ఇప్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసినట్లు తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు,. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, రాచకొండ సీపీ ఆధ్వర్యంలోని పోలీస్ బృందం ఆ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిందని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తన పేరు మీద ఎలా ఎవరు ఫోన్లు చేసినా నమ్మొద్దని కోరారు. మోసపూరిత కాల్స్ వస్తే వెంటనే తనను సంప్రదించాలని వెల్లడించారు. తన పేరు చెప్పి ఎలాంటి అక్రమాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వాల్మీకి కుంభకోణంలో టి.కాంగ్రెస్ నేతలకు లింక్

### ఎక్స్ వేదికగా కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 25:** కర్ణాటకలో జరిగిన భారీ వాల్మీకి కుంభకోణంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు లింక్ ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని 9 బ్యాంకు ఖాతాలకు వాల్మీకి కార్పొరేషన్ డబ్బు రూ.45 కోట్లు బదిలీ చేశారని, అవి ఎవరి ఖాతాలని ఎక్స్ వేదికగా ఆయన ప్రశ్నించారు. తీగ లాగితే తెలంగాణ కాంగ్రెస్ డొంక మొత్తం కదులుతుందని విమర్శలు చేశారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఆ డబ్బులనే ఖర్చు చేసినట్లు అనిపిస్తోందని కెటిఆర్ అనుమానం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో హైదరాబాద్‌లో నగదు విత్‌డ్రా చేసిన బార్‌లు, బంగారం దుకాణాలు ఎవరివి? కాంగ్రెస్ పార్టీతో వారికి సంబంధం ఏంటీ? కుంభకోణంలో హైదరాబాద్‌కు ఇన్ని లింక్‌లు కనపడుతున్నా తెలంగాణ కాంగ్రెస్ నేతలను ఎవరు కాపాడుతున్నారు అని కెటిఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## జార్ఖండ్‌లోనూ ఎన్డీయే మిత్రులు పోటీకి సై

### నితీష్‌కుమార్ జెడియు 11, ఎల్జేపి చిరాగ్‌పార్టీ 28 సీట్లలో పోటీ

**పాట్నా, ఆగస్టు 25:** జార్ఖండ్ ఎన్నికల్లో పోటీచేసేందుకు రాష్ట్రేతర పార్టీలు కూడా నిర్ణయించాయి. నితీష్‌కుమార్ ఆధ్వర్యంలోని జనతాదళ్‌యునైటెడ్ పార్టీ 11స్థానాలకు పోటీచేయాలని నిర్ణయించింది. అలాగే ఇపుడు కొత్తగా లోక్‌జనశక్తిపార్టీ ఆధ్వర్యంలో 28 స్థానాలకు పోటీచేస్తామనిప్రకటించారు. జార్ఖండ్ అసెంబ్లీలో 81 స్థానాలున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఓటుబ్యాంకును చీల్చేదిశగా ఇపుడు జెడియు, ఎల్జేపీలను బిజెపి వినియోగిస్తున్నది హేమంత్‌సోరెన్ ఆధ్వర్యంలోని జెఎంఎం, కాంగ్రెస్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అంతకుముందు జెడియు 11 సీట్లలో పోటీ చేస్తామని ఇందుకు సంబంధించి జాబితాను బీహార్‌సిఎం నితీష్ కుమార్‌కు అందచేసామని రాష్ట్ర జెడియు అధ్యక్షుడు ప్రకటించారు. అయితేమిత్రపక్షాలు కూడా పోటీచేసేందుకు ముందుకువస్తుండటంతో ఈసారి జార్ఖండ్ అసెంబ్లీలో సీట్ల పంపకాలు బిజెపికి సవాలుగానే మారుతోంది.

# 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' కోసం ఇండస్ట్రీ అంతా సపోర్ట్ చేసింది



## థాంక్స్‌మీట్‌లో తబితా సుకుమార్

విలక్షణ నటుడు రామ్ రమేష్ కథానాయకుడిగా నటించిన సినిమా 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' ఈ చిత్రానికి లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ సమర్పణలో పీబీఆర్ సినిమా, లోక్‌మాత్రే సినిమాటిక్స్ సంస్థలపై రూపొందిన చిత్రానికి బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలుగా వ్యవహరించారు. రావురమేష్, ఇంద్రజ, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ వంటి వారు నటించిన ఈ చిత్రం సెలబ్రేషన్స్‌ను చేసుకుంది. ఈ క్రమంలో నిర్వహించిన థాంక్స్ మీట్ ఈవెంట్‌లో..

తబితా సుకుమార్ మాట్లాడుతూ, చంద్రబోస్ మా కోసం పాటలు రాశారు. అంతమంచి పాటలు రాసిన ఆయనకు థాంక్స్. షూటింగ్‌లో బిజీగా ఉండి మా సినిమాకు వాయిస్‌ఓవర్ ఇచ్చిన మా ఆయన సుకుమార్‌కి థాంక్స్ నన్ను నమ్మి నాకు సపోర్ట్‌గా నిలిచిన సుకుమార్‌గారికి థాంక్స్. ఈ మూవీ చూసిన తర్వాత ఇలాంటి ప్రాజెక్ట్ జనాల్లోకి వెళ్లాలని అనుకున్నాను.ఇండస్ట్రీ అంతా ఫ్యామిలీలా మాకు సపోర్ట్‌గా నిలబడింది. సినిమా కంటెంట్ రీచ్ అవ్వాలనే ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా నిర్వహించాలనుకున్నాను. మైత్రీ శశి ముందుకు వచ్చి సపోర్ట్‌గా నిలిచారు. హరి, శశి,రవి, అశోక్, శ్రీనివాస్ ఇలా అందరూ నాకు ఎంతో సపోర్ట్‌గా నలిచారు. ఈ సినిమా ఫలితాన్ని చూస్తే ఆనందంగావుందని అన్నారు. రావు రామేష్ మాట్లాడుతూ,మా సినిమాకు మీడియా నుంచి సపోర్ట్ లభించింది. మంచి రివ్యూలు వచ్చాయి. జనాలు థియేటర్లకు వస్తున్నారు. ఎంతో సంతోషంగా ఉంది. ఇంద్రజ నటన చూసి షాక్ అయ్యిను ఇంద్రజ డ్యాన్స్, ఆ ఎనర్జీకి దండం పెట్టాలి. అంకిత్ కొయ్యా మంచి నటుడు. పాత్రకు కరెక్ట్ సరిపోయాడు. రమ్యపసుపులేటి అద్భుతంగా నటించారు. అన్నపూర్ణ చాలా సీనియర్ నటి ఆమెతో నటించడం ఆనందంగా వుంది. హర్షవర్ధన్, ప్రవీణ్, శివన్నారాయణ ఇలా అందరూ అద్భుతంగా నటించారు. బ్యూటీఫుల్ సినిమా తీయడం గొప్ప విషయం ఈ సినిమాని ముందుకు నడిపించిన మోహన్, తబితకు థాంక్స్. మా చిత్రాన్ని దరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు.


డైరెక్టర్ లక్షణ్ కార్య మాట్లాడుతూ, మా చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. టెకెట్లు సేల్ అవుతున్నాయి. షోలు హౌస్‌ఫుల్ అవుత్నాయి. ఇంత మంచి విజయాన్ని అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ, మేం ఈ సినిమా కోసం కొత్తగా ట్రై చేశాం. అవన్నీ వర్కట్ అయ్యాయి. థియేటర్లో ఆడియెన్స్‌ను చూసి మా కష్టాన్ని మర్చిపోయాం. వాళ్ల నవ్వుల్నిచూసి చాలా ఎంజాయ్ చేశాం. టీం అంతా కష్టపడి ఈచిత్రాన్ని చేశాం. మా సినిమాను ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు.

రమ్య పసుపులేటి మాట్లాడుతూ, మా చిత్రాన్ని ఆడియెన్స్ నుంచి మీడియా నుంచి మంచి సపోర్ట్ లభిస్తోంది. ఈ మూవీకి, నా పాత్రకి వస్తున్న రెస్పాన్స్ చూసి ఎంతో ఆనందం వేసింది. నాకు ఇంతమంచి పాత్ర ఇచ్చిన దర్శక,నిర్మాతలకు థాంక్స్. మా చిత్రాన్ని ఇంత పెదనద సక్సెస్ చేసిన వారందరికీ థాంక్స్ అన్నారు.

అంకిత్ కొయ్యా మాట్లాడుతూ, మా సినిమాకు ఇంత సపోర్ట్ ఇస్తున్న మీడియాకు థాంక్స్. నేను బాగా నటించానని ప్రశంసిస్తున్నారు. కానీ రావు రమేష్ ఇచ్చిన సపోర్ట్ వల్లే నటించాను. వారితో పనిచేయడం ఆనందంగావుంది. సినిమాకి పనిచేసనిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అన్నారు.

లైన్ ప్రొడ్యూసర్ శ్రీహరి మాట్లాడుతూ, ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తోంది. మా సినిమాకు సపోర్ట్ ఇచ్చిన మీడియాకు థాంక్స్. మా సినిమాకు ఆదరణ దక్కడం ఆనందంగా వుందన్నారు. ఇంద్రజ మాట్లాడుతూ, నాకు మంచి పాత్రను ఇచ్చిన లక్ష్మణ్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటాను. రావు రమేష్‌తో నటించడం ఎంతో కంఫర్ట్ అందరినీ ప్రోత్సహిస్తారు. అంకిత్ ఇలాంటి మంచి పాత్రలు ఇంకా రావలి.మరింత సక్సెస్ సొంతం చేసుకోవాలి.తబిత వల్లే మా చిత్రం ఈస్థాయికి వచ్చింది. మాచిత్రాన్ని ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు.

# 30న రానున్న 'నేను - కీర్తన'



చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్‌బాబును దర్శకుడిగా పరిచయం చేస్తూ.. చిమటా రమేష్‌బాబు, రిషిత, మేఘన, హీరోయిన్లుగా చిమటా జ్యోతిర్మయి సమర్పణలో చిమటా లక్ష్మి కుమారి నిర్మించిన 'నేను -కీర్తన' అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆచిత్ర దర్శకడు కమ్ కథానాయాకుడు రమేష్‌బాబు, చిత్ర కథానాయకి రిసి మీడియాతో ముచ్చటించారు.చిత్ర కథానాయకుడు రమేష్ బాబు మాట్లాడుతూ,'నేను - కీర్తన' కథను ఆరు నెలల పాటు శ్రమించి సిద్ధం చేశారు. దర్శకుడిగా, హీరోగా పూర్తిగా న్యాయం చేయగలనిపించింది. నా నిర్ణయాన్ని అమెరికాలో ఉన్న మాసోదరి సమర్థించి, అన్ని విధాల సహాయ సహకారాలు అందించింది. దర్శకుడిగా, హీరోగా మంచి పేరు తెస్తుందని నమ్మకం ఉంది. ఈ నెల 30 'నేను - కీర్తన' ఘన విజం సాధిస్తుందనడంలో సందేహాలకు తావులేదు. హీరోయిన్ రిషితకు ఉజ్వల భవిష్యత్ ఉంది. అలాగే సెకండ్ హీరోయిన్ మేఘన, స్పెషల్‌సాంగ్ చేసిన రేణు ప్రియలకు కూడా ఈ చిత్రం మంచి పేరు తెస్తుంది. రెండున్నర గంటలపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్ చేసే మల్టీ జోనర్ ఫిల్మ్ ఇది. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

చిత్ర కథానాయకి రిషితా మాట్లాడుతూ, 'నేను - కీర్తన'లో హీరోయిన్‌గా ఎంపికై ఈ సినిమా బాగా వస్తుందని విషయం పొక్కి, మరో ఐదు సినిమాలు వెతుక్కుంటూ వ్చాయి. హీరో కమ్ డైరెక్టర్‌కి ఎప్పటి రుణపడి ఉంటాను. హీరోయిన్లుగా తెలుగమ్మాయిలకు మన ఇండస్ట్రీలో చోటు లేదనే వానను నేను తీవ్రంగా వ్యతిరేకిస్తాను ప్రతిభ ఉండి పట్టుదలతో ప్రయత్నిస్తే తెలుగమ్మాయిలు కూడా హీరోయిన్లుగా రాణించ వచ్చు. ప్రతిభను ప్రోత్సహించడం తెలుగువారు ముందుంటారు. 'నేను - కీర్తన' చిత్ర హీరోయిన్‌గా నా కెరీర్‌కి శుభారంభం ఇస్తుందని నమ్మకం నాకుంది అన్నారు.

# 'సోలో బాయ్' టైటిల్ సాంగ్ లాంచ్

సోలో బాయ్ టైటిల్ సాంగ్ లాంచ్ ఈ వెంట్ నేడు ఘనంగా జరిగింది. బిగ్‌బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్‌కృష్ణ హీరోగా సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సెవెన్ హిల్స్ సతీష్ కుమరాన నిర్మాతగా పి. నవీన్‌కుమార్ దర్శకత్వంలోవస్తున్న సినిమా సోలో భాయ్. జుడా షాండి, మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాకి ఆట సందీప్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా ఈసినిమాకి సంబం ధించిన ఫస్ట్‌సింగిల్ సోలో బాయ్ టైటిల్ సాంగ్ నేడు ఘనంగా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా అనిత చౌదరి మాట్లాడుతూ, ఈ సినిమాలో గౌతమ్‌కి తల్లి పాత్రలో చేస్తున్నాను. గౌతమ్ చాలా నెమ్మదస్తుడు. అందరి గురించి ఆలోచిస్తాడు. సెవెల్ హిల్స్ సతీష్ ఈ సినిమా ఎంతో ఫ్యాషన్‌తో నిర్మించారు. ప్రేక్షకుల సినిమా ఆదరించి మంచి సక్సెస్ చేయాలని మన్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

కొరియోగ్రాఫర్ ఆట సందీప్ మాట్లాడుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన సెవెన్ హిల్స్ సతీష్‌కి కృతజ్ఞతలు బిగ్‌బాస్‌లో ఉన్నప్పుడు గౌతం సోలో భాయ్ టైటిల్ సాంగ్ నువ్వే చేయాలి అని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు.



అనితా చౌదరి చేయడం సినిమాకు ప్లస్ అయింది. సెవెన్ హిల్స్ సతీష్ ఎంతోఫాన్ ఉన్న ప్రొడ్యూర్, గౌతం ఇరగదీశాడు కచ్చితంగా పెద్ద హీరో అవుతాడు అన్నాడు.

నవీన్ కుమార్‌మాట్లాడుతూ, నాకీ అవకాశం మిచ్చిన సెవెన్‌హిల్స్‌కి రుణపడి ఉంటాను. మా హీరో గౌతం కృష్ణ చాలా బాగా నటించాడు. నన్ను సపోర్టు చేసిన టీం అందరికీ కృతజ్ఞతలు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నాడు.

ప్రొడ్యూసర్ సెవెన్ హిల్స్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, నన్ను సపోర్టు చేస్తున్న మీడియాకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాకు కోసం మాకు సపోర్టు చేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి టెక్నిషిన్‌కి కృతజ్ఞతలు అని అన్నారు.గౌతం ఫ్యూచర్లో కచ్చితంగా పెద్ద హీరో అవుతాడు అన్నారు. హీరోయిన్ శ్వేత అవస్తి మాట్లాడుతూ, నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ సతీష్‌కి, నవీన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ సినిమా ఖచ్చితంగా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, హుక్‌స్టెప్ ఛాలెంజ్ చేసిన మిమ్మలి, టీం ని ట్యాగ్ చేసి పోస్టు చేసినవాళ్ల నంచి బెస్ట్ సెలెక్ట్ చేసే మీడియా ముందే బహుమతి అని చెప్పారు. టైటిల్ సాంగ్ కాసర్ల శ్యామ్ రాశారు. రాహుల్ సిప్లి గంజ్ పాట అద్భుతంగా పాడాడు. ఇద్దరికీ నా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానన్నారు.



# గ్రాండ్‌గా 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ ఈవెంట్

నేచురల్ స్టార్ నాని డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైడెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్టు 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ విడుదల కానుంది. ఇప్పటికే పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. అందులో భాగంగా 'సరిపోదా శనివారం' ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సరిమప ప్రమోనల్ సాంగ్ కూడా విడుదలైంది.

ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, ఈ రోజు వచ్చిన దర్శకులకు నాతో కనెక్షన్ వుంది. త్వరలో తెలుస్తుంది మీకు సినిమా గురించి చాలా చెప్పేశాను. టీజర్, ట్రైలర్ ఏదీ రిలీజ్ చేసినా అందరూ ఓన్ చేసుకుని ఆదరించారు. ట్రైలర్‌లో చిన్నగా అరిశాను ఈ నెల 29 అందరూ అంతరేంజ్‌లో సక్సెస్ ఇవ్వాలి.వివేక్ శివతాండవం ఈ సినిమాలో చూపించారు.ఈ సినిమాలో సక్సెస్‌లో అందరి భాగం వుంది. ఎగ్జిబిటర్లు, పంపిణీ దారులకు చెప్పాలంటే, కలిసివస్తేకాలం వస్త నడిచి వచ్చే సినిమా వస్తుందంటారు. అలాంటి సినిమా సరిపోదా శనివారం అని అన్నారు.

చిత్ర దర్శకుడు వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, మా కుటుంబం అంతా ఈ వేడుకకు వచ్చి ఆశిస్సులు అందించారు. శ్రీకాంత్, ప్రశాంత్, శైర్యవ్ తదితరులు వచ్చినందుకు థాంక్స్. ఈ సినిమా 29న విడుదల కావడానికి దర్శకుల టీమ్ కూడా ఒక కారణం, నాని నాకు ఛాన్స్ ఇచ్చారు అందుకు థాంక్స్ చెబితే సరిపోదు నాపై ఉన్న నమ్మకానికి సరిపోదా శనివారం ఇచ్చానని అన్నారు.

చిత్ర నిర్మాత డివి దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం బ్లాక్ బస్టర్ అవుతుంది. నాని కథల ఎంపికలో బెస్ట్ .కథ నచ్చితే కొత్తదర్శకుడికి అవకాశం ఇస్తారు. నానితో చేస్తే టెన్షన్ ఉండదు. ఆయనే చూసుకుంటారు. చాలా హార్డ్‌వర్కర్.వివేక్ సినిమా అంటే సుందరానికి లాంటిదనుకున్నా కానీ మంచి సినిమా తీశారు. పెద్ద దర్శకుడి కోవాలోచేరతాడు. ఈ సినిమా విడుదలయ్యాక సక్సెస్ మీట్లో కలుద్దామన్నారు. హనుమాన్ ఫేమ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ,నాని ఆ అనే సినిమా ద్వారా పరిచయం చేశారు. దానయ్యకి కంగ్రాట్స్. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఈ సినిమాకి పేరు రావాలి. దాన్య,కళ్యాణ్‌కు కంగ్రాట్స్ చెబుతున్నానన్నారు.

ఎస్.జె. సూర్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం చాలా మంచి మూవీ. వికేవ్ ఆత్రేయ రచన భిన్నమైంది. ఒకరకమైన యాక్షన్ సినిమాను విభిన్నంగా వివేక్ మలిచారు. అన్ని యాక్షన్ సినిమాలు మాణిక్ బాషా కాన్సెప్ట్‌లోనే వుంటాయి. అలాంటి తరహా సినిమాలకు కొత్త తరహా యాక్షన్ వివేక్ తీసుకువచ్చారు. విషయం ఏమంటే.. సినిమాలో నాని తల్లి కొడుకును ఏంగ్రీ వుండకూడదు అని ప్రామిస్ తీసుకుంటుంది. అందుకే శనివారం అని ఫిక్స్ చేశారు. మిగిలిన రోజుల్లో మానిక్‌గా వుండే నాని శనివారం బాషా మారతాడు. ఇటువంటి కాన్సెప్ట్ మరీమరీ చూసే విధంగా వుంటుందన్నారు.

నటి ప్రియాంక అరుల్‌మోహన్ మాట్లాడుతూ, నాకు ఇది స్పెషల్ ఫిలిం. దానయ్య నాకుఏ ఓజి సినిమాలో అవకాశం కల్పించారు. నా కెరీర్‌లో ఈ రెండు చాలా ఇంపార్టెంట్ అందుకు కళాణ్,దానయ్యలకు థాంక్స్ ఈ అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు తెలియజేసకుంటున్నానని అన్నారు.

సంగీత దర్శకుడు జేమ్స్ మాట్లాడుతూ, తెలుగులో నాకిది నాల్గవ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ లోభాగంగా ఆర్‌ఆర్ కూడా రెడీఅవుతోంది. సక్సెస్‌పై నమ్మకం వచ్చేంది. ఇటీవలే క్లయిమాక్స్ చూశా. అద్భుతంగా వచ్చిందని అన్నారు. నటుడు అలీ మాట్లాడుతూ, దేశ ముదురు, జులాయి, గంగతో రాంబాబు వంటి ఎన్నో సినిమాలు తీసిన దానయ్యతో ఆర్‌ఆర్‌ఆర్‌వంటి సినిమాలు తీసి హాలీవుడ్‌లో మన ఖ్యాతికి చాటారంటే రాజమౌళి కారణం. రాఘవేంద్ర దగ్గర అసిస్టెంట్‌గా పని చేసిన నాని తనలోని నటుడిని వెలికితీసి సక్సెస్ సాధించారు. దానయ్యకి ఈ సినిమాద్వారా సిరిసంపదులరావాలని కోరుకుంటూన్నానని అన్నారు. నటి ఆభిరామి మాట్లాడుతూ ఇందులో నాకు మంచి రోల్ ఇచ్చారు లక్కీగా ఫీలవుతున్నా. దర్శకుడు వివేక్ టేకింగ్ చేస్తే నాని అద్భతమైన నటన కనపరిచారు అన్నారు.

# 'బంపర్' చిత్రం ట్రైలర్ లాంచ్



తమిళంలో 2023న విడుదలై విజయవంతమై బంపర్ సినిమా తెలుగులో రాబో తోంది. బంపర్అనే టైటిల్ కేరళ లాటరీ నేపథ్యంలో రూపొందింది. బంపర్ చిత్రంలో వెట్రి, శివాని నారాయణ్ ప్రధాన పాత్రలు పోషించగా, హరీష్ పేరడి, జి.పి. ముత్తు, తంగదురై, కవితా భారతీ సహాయక పాత్రలు పోషించారు. ఎమ్.సెల్వ టకుమార్ రచన, దర్శకత్వం వహించిన ఈచిత్రం థ్రిల్లర్‌తో కూడిన ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రంగా పేరు తెచ్చుకుంది. ఈ చిత్రం తెలుగు ట్రైలర్ ఆవిష్కరణ, టీజర్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. ఈచిత్ర ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. స్నేహితులతో కలసి అయ్యప్పమాల వేసుకుని కేరళ వెళ్లిన యువకుడికి అక్కడన కొన్న లాటరీ టెక్కెట్టు మనీ వస్తుంది. దాన్ని చేజిక్కించుకు నేందుకు అతను పడ్డ కష్టాలు, స్నేహితుతో ఇబ్బందులు అనేవి ఎంటర్‌టైన్‌మెంట్‌లో ఓ థ్రిలర్ అంశాన్ని జోడించి ఈ చిత్ర ట్రైలర్ ఆద్యంతం ఆసక్తి రేపుతూ ప్రేక్షకులను ఆకర్షించింది.ఈచిత్రాన్ని సెప్టెంబర్ నెలలో తెలుగులో విడుదల చేయనున్నామని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమా తమిళంలో మంచి విజయాన్నిసాధించిందనీ, తెలుగులోకూడా ఆదరణ పొందుతుందనే విశ్వాసాన్ని నటీనటులువ్యక్తం చేశారు.




# తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా అమ్మిరాజు కానుమల్లి

తెలుగు ఫిలిమ్‌లోని 24 క్రాఫ్టుకు చెందిన ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా అమ్మిరాజు కానుమల్లి విజయం సాధించారు. ఇక్కడ జరిగిన ఎన్నికల్లోన అమ్మిరాజు 35 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఇంతకు ముందు ఈ పోస్ట్‌లో దొరై ఉండేవారు. ఇటీవల జరిగిన మేనేజర్స్ ఎన్నికల్లో దొరై ఓడిపోయారు. నిబంధనల ప్రకారం ఆయన ఫెడరేషన్ పోస్టుకు అనర్హుడు కావడంత ఈ పోస్టుకు ఎన్నిక అనివార్యం అయింది. కాగా, పెడరేషన్ కార్యదర్శిగా వెళ్లంకి శ్రీనివాస్, వెంకట్‌కృష్ణ కూడా పోటీ చేయగా అమ్మిరాజు 35 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. దీనితో, ఫెడరేషన్ ప్రెసిడెంట్‌గా అనిల్ వల్లభనేని, కార్యదర్శిగా అమ్మిరాజు,కోశాధికారిగా సురేష్ ఉన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ అనిల్ మాట్లాడుతూ, 24 శాఖలకు చెందిన ఫేడరేషన్‌లో కార్యదర్శి ఎన్నిక అనివార్యం అయింది. అమ్మిరాజు కార్యదర్శిగా ఎన్నిక కావడం ఆనందంగా వుంది.ఇండస్ట్రీకి 24 కాఫ్ట్ కీలకం.కార్మికులకు న్యాయం జరిగేలా కృషిన చేస్తామని అన్నారు. తనను కార్యదర్శిగా ఎన్నుకున్న సభ్యులకు అమ్మిరాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన సమస్యలకు అండగా ఉంటానని తెలిపారు.



# 'రాజా మార్కండేయ' టైటిల్ లోగో విడుదల

యువ ప్రతిభాశాలి 'బన్నీఅశ్వంత్'ను దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీ జగన్నాత రేణుక క్రియేషన్స్ పతాకంపై శ్రీధర్ సామా వెంకట్ గౌడ్ పంజాల సంయుక్తంగా ప్రొడక్షన్ నంబర్1గా నిర్మిస్తున్న చిత్రం టైటిల్ ప్రకటన, విడుదల కార్యక్రమం హైదారాబాద్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్‌లో అత్యంత కోలాహలంగా జరిగింది. 'రాజా మార్కండేయ' అనే వపర్‌ఫుల్ టైటిల్‌తో వస్తునన ఈ చిత్రానికి 'వేట మొదలైంది' అన్నది ట్యాగ్‌లైన్. తేజస్ వీరమాచినేని-అక్షయ రోమి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీనివాస్ గౌరిశెట్టి, బన్నీ అశ్వంత్ సహ నిర్మాతలు. ప్రముఖ నటుడు సుమన్ ముఖ్య అతిధిగా, నిర్మాతలు ప్రతాని రామకృష్ణ గౌడ్, తుమ్మల పల్లి రామసత్యనారాయణ, వైశ్య ప్రముఖులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, గంగవరం పద్మగౌడ్ నవీన్ మాచర్ల విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. కంటెంట్ బాగుంటే.. చిన్న చిత్రాలు కూడా కోట్లు కొల్లగొడుతున్నాయని, 'రాజా మార్కండేయ' ఆ చిత్రాల కోవలో చేరాలని సుమన్ ఆకాంక్షించారు. సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయిందని పేర్కొన్న దర్శక నిర్మాతలు ఈ చిత్ర రూపకల్పనలో సహాయసహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు. ఎన్నో ప్రయాసల కోర్చి తెరకెక్కిస్తున్న 'రాజా మార్కండేయ' సంచలన విజయం సాధించి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మంచి పేరు తీసుకురావాలి అతిథులు అభిలషించారు.



# తనలా ఉన్నవారికి ఉపాధి ఇస్తూ..

**ఒక్క అవకాశమివ్వండి. నా శరీరానికే సమస్య. నా మెదడుకు కాదు.. ఇంటర్వ్యూకు వెళ్లిన ప్రతిసారి అక్కడివారికి దిశా పాండ్యా చెప్పే మాటే ఇది! అయినా 17 తిరస్కరణలు తప్పలేదు. అలాంటి తను ప్రముఖ సంస్థల్లో పనిచేసింది. అథ్లెట్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తనలా సమస్య ఉన్నవారికి ఉపాధి అవకాశాలూ చూపిస్తోంది. ఇంతకీ ఎవరీమె? ఏమిటామె సమస్య !**



నాన్న సలహా మేరకు డిజెబిలిటీ సర్టిఫికెట్ తెచ్చుకుందామని గవర్నమెంట్ ఆఫీసుకి వెళ్లింది దిశ. ఒక కళ్లు లేని అమాయిని సాయమడిగితే తన దఖాస్తునీ పూర్తిచేసింది. అప్పుడా అమ్మాయి 'మీ సమస్యేంటి' అనడిగితే నేను 'మరుగుజ్జు' అని సమాధాన మిచ్చింది దిశ. అర్థం కాలేదా అమ్మాయి దీంతో 'నా కాళ్లూ చేతులూ మిగతావారి కంటే చిన్నగా ఉంటాయని చెప్పింది దిశ. దానికామె అవయవాలన్నీ బాగానే పనిచేస్తున్నాయి కదా! అలాంటప్పుడు నీకు నువ్వు లోపమున్న వ్యక్తిగా ఎందుకు చెప్పుకొంటున్నావ్ అనడిగిందట. ఆలోచనలో పడిన దిశ సర్టిఫికెట్ తీసుకోకుండానే వెనుదిరిగింది. దిశ ఎత్తు 4.2అడుగులే. ఈమెది ముంబయి. జన్యులోపం కారణంగా అలా పుట్టింది. ఆటలన్నా, డాన్స్ అన్నా ప్రాణం. కానీ స్కూల్లో తోటివిద్యార్థులు చేర్చుకునేవారు కాదు. పెద్దయ్యేకొద్దీ పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఏం చేసినా ఏడిపించేవారు. బయటికి వెళ్లాలంటేనే భయపడేది.

ఈ క్రమంలో కాలేజీలో ఫెయిల్ అయ్యింది.

**ఆటల్లోనూ అడుగుపెట్టి ....** ఆమె అమ్మానాన్నలదీ ఇదే సమస్య. అయినా కూతురిని అన్నింటా ప్రోత్సహించే వారు. అలాంటిది ఆమె ఫెయిల్ అయ్యేసరికి తండ్రి దిగులుపడ్డాడు. ఆయన్నలా చూడలేకపోయింది దిశ. అందుకే ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రాఫిక్ డిజైనింగ్ చేసింది. ఆపై డిగ్రీ పూర్తయ్యింది. రెండు డిగ్రీలతో మంచి ఉద్యోగం ఖాయం. నాన్న ముందు గర్వంగా నిలబడొచ్చు అనుకుంటే.. అర్హతలన్నీ సరే కానీ.. మీరు ఉంటే ఇతరులు ఇబ్బందిగా ఫీలవుతారు అని తిరస్కరించేవారు. అర్హత ఉన్నా రూపం కారణంగా తిరస్కరించడంతో కుంగిపోయింది. దీంతో ఆమె తండ్రి మనకీ డిజెబిలిటీ సర్టిఫికెట్ ఇస్తారు. దాంతో అయినా ప్రభుత్వోద్యోగం పొందొచ్చు. ప్రయత్నించు అన్నారట. కానీ ఆ కళ్లు లేని అమ్మాయి మాటతో దాన్ని వదిలి సొంతంగా ఉద్యోగం ప్రయత్నించింది దిశ. హెచ్‌డిఎఫ్‌సీ, బిస్లరీ వంటి ఎన్నో సంస్థల్లో గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేసింది. ప్రస్తుతం రిచ్స్ ఇండియా క్రియేటివ్ హెడ్. అనుకోకుండా రైల్లో పరిచయమైన మరో వ్యక్తి స్ఫూర్తితో త్రో బాల్‌లో రాణించింది. నేషనల్ పారా బ్యాడ్మింటన్ ప్లేయర్, మారథాన్లలోనూ పాల్గొంటోంది.

**వారికి సాయపడాలనే...** తనలా ఎంతోమంది ఇబ్బంది పడటం గమనించంది దిశ. వాళ్లకి సాయపడాలని 2018లో లిటిల్ పీపుల్ ఇండియా (ఎల్‌పిఐ) ప్రారంభించింది. దీనిద్వారా మరుగుజ్జులకు ఉద్యోగాలు, క్రీడల్లో అవకాశాలను చూపిస్తోంది. దీనికోసం కార్పొరేట్ సంస్థలతో ఒప్పందాలనూ చేసుకుంది. సినిమాలు, సర్కస్‌లు.. కారణమేదైతేనేం పొట్టిగా కనిపిస్తే నవ్వేవారే ఎక్కువ. కానీ ఆ ప్రభావం వారిపై చాలా ఉంటుం దన్నది మర్చిపోతున్నారు. కాబట్టే, చాలా మంది తమ రూపాన్ని చూసుకుని బాధనపడు తుంటారు. వాళ్లలో ఆత్మవిశ్వాసం నింపాలని ఎల్‌పిఐ ప్రారంభించా. ఏడుగురితో మొదలైన సంస్థలో ప్రస్తుతం 650 మంది సభ్యులున్నారు. ఉపాధి, క్రీడలు..నచ్చిన అంశాల్లో దేశవ్యాప్తంగా ఉన్న నాలాంటివారికి సాయమందిస్తున్నా. దీనికోసం ఎన్‌జిఓలతోనూ కలిసి పనిచేస్తున్నా. పొట్టి అనేకాదు, ఇంకా ఎన్నో రకాలుగా ఏడిపించడం సహజమే దాన్ని మనం పట్టించు కున్నప్పుడే ఓడిపోతాం. అలాకాకుండా వాట న్నింటినీ పక్కకునెట్టి, చుట్టూ ఉన్న అవకాశా లను అందుకుంటూ ముందుకు సాగండి. విజేతలుగా నిలుస్తా' అంటోన్న 39 ఏళ్ల దిశ టెడెక్స్ స్పీకర్ కూడా.



ఈ విశ్వానికి ఆద్యుడు శ్రీకృష్ణుడు సర్వం తెలిసిన వ్యక్తి. తాత్విక వేత్త ఎప్పుడు ఎలా మసలుకోవాలో, ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో బాగా తెలిసిన నేర్పరి మంచి రాజనీతివేత్త కురు, పాండవుల మధ్య సమరం జరుగరాదని, జరిగితే వచ్చే నష్టాన్ని కళ్ళకు కట్టనట్లుగా సయోధనునికి తెలిపిన జ్ఞాని. పాండవులకు ముఖ్య సలహాదారుడిగా అన్నిటా తానై ఉండి సంరక్షించిన మహా మనిషి. ద్రౌపది వస్త్రపహరణం జరిగిన వేళ చీరెలు ఇచ్చి చెల్లెలికి రక్షణగా నిలబడిన వ్యక్తి. మాయ జూదంలో పాండవులు ఓడి పోతారని, అది వారికే లాభా దాయకమని ముందే పసిగట్టిన భవిష్యత్ విధాత శ్రీకృష్ణుడు. అర్జునునికి రథ సారధిగా ఉండి యుద్ధ మెలకువలు తెలిసిన వ్యక్తి. సూర్యాస్తమయంలోగా సైందవుడిని సంహారిస్తానని చెప్పినప్పుడు, కాలాన్ని మార్చి వేసిన లోక దారి. అర్జునుని ప్రతిజ్ఞ సఫలం కావడానికి శ్రీకృష్ణుని లీలనే ప్రధానం అలానే శిశు పాలుని నూరు తప్పులు క్షమిస్తానని అత్తకు మాట ఇచ్చి నూటొక్క తప్పులు చేయబోతున్నప్పుడు మాట ప్రకారం సుదర్శన చక్రంతో శిశుపాలుని శిరము ఖండించి వేసే మాట జవదాటని వీరుడు. వాస్తవాలు గమనించి పాండవుల పక్షాన చేరమని జన్మ రహస్య కర్ణుడికి చెప్పిన తత్వవేత్త. శకుని మాయో పాయములు తెలిసిన సూత్రదారి. కౌరవుల పంచనే ఉండి,




# మహా దౌత్యవేత్త శ్రీకృష్ణుడు

వారిని పాండవుల పైకి రెచ్చగొట్టి, సుయోధనుని పతనం, శకుని కుయుక్తులు తెలిసిన సర్వజ్ఞుడు కృష్ణుడు. అష్ట మహిషులను ఒకటిగా చూసిన రసజ్ఞుడు. సత్యభామ కోపాన్ని శాంతింప జేసిన శాంతిదాత. రుక్మిణిని ఆసాంతం తన హృదయంలో నిలుపుకున్న హృదయాలోలుడు. గోపికలచే నృత్యాలు చేస్తు ఆడుతూ, పాడుతూ వారి మనసును గెలిచిన ప్రేమ మూర్తి చిన్న తనంలోను, పెద్ద తనంలోను వెన్న అంటే మహాఇష్టముగా జుర్రుకున్న వెన్న దొంగ విధురుని భక్తిని స్వయంగా చూసిన భక్తి పరుడు. విశ్వరూపాన్ని చూపి తన ధర్మాన్ని నిర్వర్తించమని పార్ధునికి భగవద్గిత బోధించిన శ్రీకృష్ణుడు నాటికీ, నేటికీ మనకు ఆద్యుడు పూజ్యుడు మహా పురుషుడు. నన్నే పూజిస్తూ నాకు తృణమో, ప్రణమో అర్పించిన వారిని నేను ఈతి బాధల నుండి తీరం చేరుస్తానని సత్యం చెప్పిన సర్వజ్ఞుడు మన శ్రీకృష్ణుడు. ఇన్ని మంచి కార్యములు చేసిన కపట నాటక సూత్రధారి అని పేరు పడినా, మంచి చేయి వారికి సహాయంగాను, చెడు చేసిన వారిని శిక్షించిన వ్యక్తిగా లోక ప్రసిద్ధుడుగా, కోరిన వారికి వరాలు నొసంగే. దయమూర్తి శ్రీకృష్ణుడు బలరామునికి చేదోడుగా ఉండి ఆదర్శ సోదరునిగా మెలగిన శ్రీకృష్ణుడు సర్వదా మనకు ఆరాధనీయుడు.

**- కనుమ ఎల్లారెడ్డి**





వేడి పాత్రలను దించేందుకు పట్‌కార్ ఉపయోగించడం మనకేం కొత్త కాదు. అయితే వాటిని ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్టు అధునాతనంగా రూపొందిస్తున్నారు. మారిన కాలానికి అనుగుణంగా అంచు లేని స్టీల్ పాత్రలు, అవెన్‌లో వేడి చేసేందుకు పింగాణీ పాత్రలు వాడుతున్నాం. పాత రకం పట్‌కార్ వీటికి అనుకూలం కాదు. ఎలాంటి పాత్రలనైనా బెసికిపోకుండా,

# చేతులు కాలవు, పాత్రలు బెసకవు !

గట్టిగా పట్టుకునేలా డిష్ గ్రిప్పర్లు, పాట్ హోల్డర్లు వచ్చాయి. వీటితో పాత్రలే కాదు, పింగాణీ ప్లేట్లు కూడా అటూ ఇటూ మార్చడం సులువుగా ఉంటుంది. రెండున్నర కిలోల బరువు వరకూ ఒక చేత్తో పట్టుకునే బౌల్ పికర్, డిష్ హోల్డర్, అంతకంటే బరువుంటే చిన్న క్లిప్పులాగ ఉండే రెండు గ్రిప్పర్లు: అవెన్ లేదా ఎలక్ట్రిక్ కుక్కర్ లోంచి తీయడానికి వేడి తట్టుకునే గ్లోవ్స్: ప్లేట్లు, పింగాణీ పాత్రలను పట్టుకునేందుకు కింది నుంచి స్టాండ్‌లా ఉండి తేలిగానగ పట్టుకునే బౌల్ క్యారియర్.. ఇలా అన్నీ కలిపి సెట్‌లా లభిస్తున్నాయి. వీటితో చేతులకు వేడి సెగ తగలదు, పాత్రలు బెసకవు.













# పాలకూరతో మేలు

ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. చూపును మెరుగుపరుస్తుంది. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఊబకాయం రాదు. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. పాలకూర తరచూ తినేవారిలో మెదడు పనితీరు మెరుగ్గా ఉంటుంది. శరీరం ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నందున చర్మం కాంతిమంతంగా ఉంటుంది. ఇది క్యాన్సర్లను సైతం నిరోధిస్తుంది. పాలకూరతో ఇన్ని లాభాలున్న మాట నిజమే కానీ మూత్రపిండాల్లో రాళ్ళు, బ్లడ్ క్లాట్స్ లాంటి సమస్యలు ఉన్నవారికి మాత్రం ఇది మేలు కంటే కీడేచేస్తుంది. వాళ్లు దీన్ని వీలైనంత తక్కువ తినడమే మంచిది.

# నల్లనయ్యకు నైవేద్యం



## తియ్యటి అటుకులు



**కావలిసినవి :** అటుకులు- రెండు కప్పులు, కొబ్బరిపాలు- రెండు కప్పులు, పంచదార- కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసి కలియతిప్పి కొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరుచల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

## మోదకం



**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు, నెయ్యి- కప్పు, బెల్లం- పావు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, నచ్చిన ఫుడ్ కలర్ -కొద్దిగా

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిలో నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకులు పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్ కలర్ వేసికలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## కేసరి..

**కావలసినవి :** అటుకులు, చక్కెర-కప్పు చొప్పున, నెయ్యి-అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియ బెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే.. కేసరి సిద్ధం.

**చెలి చిట్కా**

ఇంట్లో ఈగలు రాకుండా వుండా లంటే ఇల్లు కడిగేటప్పుడు గచ్చుమీద కొంచెం పసుపుచల్లి కడిగితే ఈగలు రాకుండా ఉంటాయి.

# సోషల్ మీడియాతో ఆదాయం

సోషల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే కాదు.. సంపాదన మార్గం కూడా! అందుకే చాలామంది అమ్మాయిలు ఇన్‌ఫ్లుయెన్సర్లుగా మారుతున్నారు. వ్యాపకంగా ప్రయత్నిసేనపర్లేదు కానీ.. ఆరోగ్యాన్నే పణంగా పెట్టట్లేదు కదా? మెలకువ రావడం ఆలస్యం.. చేయి ఫోన్ వైపు వెళ్తోందా? సమయం చూడటానికో, అలారం ఆపేయడానికో అయితే పర్లేదు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుకు ఎన్ని లైకులొచ్చాయి. ఎంతమంది చూశారంటూ కంగారుగా వెతికేస్తున్నారా? స్నేహితులదో, బంధువులదో ఒక ఫొటో లేదా వీడియో కళ్ల ముందు ప్రత్యక్షమవుతుంది. వాళ్ల ఆనందం మరింత బాధ పెంచేస్తున్నా.. నాకన్నా వాళ్లకే ఎందుకు గుర్తింపు వస్తోందంటూ అసహనం పెరిగిపోతోన్నా.. ఫోన్, ఇంటర్‌నెట్‌లు మీపై పెత్తనం చెలాయిస్తున్నాయనే అర్థం.

ఎంత సమయం ? ... సోషల్ మీడియా ఒక తరహా వినోదమే. అది అంతవరకే పరిమితమవ్వాలి. ఇంతకీ రోజులో దానికి ఎంతసేపు కేటాయిస్తున్నారు? గంట, రెండు గంటలు? అంతకు మించుతున్నా.. దానిలో వచ్చే కామెంట్లూ, లైకులూ మీ భావోద్వేగాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నా.. మీరు సమస్యల్లో ఉన్నట్లే. ఎంటర్‌టైన్‌మెంట్ పరిధి దాటి జీవితంలో ఎక్కువ భాగం ఆక్రమిస్తోందంటే ఫోన్‌కి విరామం ప్రకటించాలనే అర్థం.

# పిల్లలకు నెబ్యులైజర్ ..

**సాధారణంగా చిన్న వయసులో పిల్లలు ఆడుకోవడానికి** వివిధ రకాల ఆట వస్తువులను తాకుతుంటారు. వీటి నుంచి సోకే క్రిముల కారణంగా జలుబు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే వాతావరణంలో వచ్చే మార్పులు, కొత్తగా ఏదైనా ఆహార పదార్థాన్ని అలవాటు చేసినప్పుడు కూడా జలుబు చేయడం సహజం. జలుబు ఉన్నా కానీ సాధారణంగా ఆడుకుంటారు. ఎదుగుదలలో ఎలాంటి సమస్యా లేదు అంటే అది అలర్జీ వల్ల వచ్చిన జలుబుగా భావించాలి. ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల జలుబు వచ్చినప్పుడు జ్వరం రావడం, సరిగా నిద్రపోకపోవడం.. వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. మొదటి రకం జలుబుకి అలర్జీకి సంబంధించిన మందులు వాడితే సరిపోతుంది. ఏదైనా ఇన్ఫెక్షన్ వల్ల జలుబు వచ్చినప్పుడు ఊపిరితిత్తులో తెమడ చేరుతుంది. ఇలాంటప్పుడు శ్వాస తీసుకోవడానికి పిల్లలు ఇబ్బంది పడుతుంటారు. దానివల్ల వాంతులు చేసుకోవడం, నిద్రపట్టకపోవడం, ఆయాసపడడం.. వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే ఎక్కువసేపు ఏడుస్తుంటారు కూడా .ఇలాంటప్పుడు ఈ రకం నెబ్యులైజర్ వాడాల్సి ఉంటుంది. కానీ కొంతమంది ముక్కు దిబ్బడ తగ్గుతుందని జలుబు నుంచి వేగంగా ఉపశమనం పొందచ్చని సొంతంగానే నెబ్యులైజర్ వాడుతుంటారు. కానీ అది సరికాదు. డాక్టర్ సలహా మేరకు మాత్రమే నెబ్యులైజర్‌ని ఉపయోగించాలి. ఒకవేళ బాబుకి తరచుగా అలర్జీ సమస్య ఉంటే అత్యవసర సమయంలో నెబ్యులైజర్ వాడచ్చు. అయితే ప్రతిసారీ జలుబుకి నెబ్యులైజర్ ప్రత్యామ్నాయ చికిత్స కాదన్న విషయం మాత్రం గుర్తుపెట్టుకోండి.



# ఉల్లాసంగా, ఉత్సాహంగా..

**నేటి తరం మహిళలకు ఆరోగ్య స్పృహ ఎక్కువే.** నిత్యం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటానికి చేసే ప్రయత్నాలూ అనేకం. మరి అలా ఉండాలంటే డైట్ పరంగా ఏం చేయాలో తెలుసా. మనం తినే ఆహారమే మనల్ని నిర్ణయిస్తుందంటారు. అది అక్షర సత్యం. మనం ఎంత ఆహారం తీసుకుంటు న్నామనే దానిమీద అంటే అందులోని కెలొరీల పరిమాణంపై మనం జీవన కాలం ఆధారపడి ఉంటుందట. తక్కువ కెలొరీలు తీసుకునే వారిలో బ్రెయిన్ ఏజింగ్ ఆలస్యమవటమే కాకుండా వయసు పెరిగేకొద్దీ వచ్చే అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటివీ తొందరగా రాకుండా ఉంటాయి. దాంతో పాటు ఆరోగ్యం మెరుగుపడి ఆయుష్షు పెరుగుతుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగటం, పంచదారతో తయారు చేసిన పదార్థాలకు దూరంగా ఉండటం, తక్కువ కార్బోహైడ్రేట్లు ఎక్కువ ప్రొటీన్లూ ఉండే ఆహారాన్ని తీసుకోవటంతో పాటు నిత్యం వ్యాయామం చేయటం ద్వారా కెలొరీలనూ తగ్గించుకుంటే ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండొచ్చు





# వన్డేల్లో రన్నింగ్ హీరోలు



## టీమిండియాలో అత్యధిక రన్నర్స్

### నంబర్-1గా 18,426 పరుగులతో సచిన్

**ఢిల్లీ:** వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్‌లో పలువురు భారత్ ప్లేయర్లు పరుగుల వరద పారిస్తారు. కొందరు బ్యాట్ పట్టుకుని క్రీజులోకి వచ్చి నిలబడితే ఇక పరుగులు లెక్కపెట్టాల్సిందే. బిపి పెరిగినట్లు స్కోరు అలా అలా పెరిగిపోవతుంటుంది. అటువంటి రన్నింగ్ హీరోలు టీమిండియాలో పలువురు పరులతో రికార్డు సృష్టించారు. వన్డే ఇంటర్నేషనల్స్‌లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన టాప్-5 బ్యాటర్లుగా గుర్తింపు తెచ్చుకున్న ప్లేయర్లను గుర్చి తెలుసుకుంటే ఆశ్చ ర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. వన్డేలో భారత్ తరపున అత్యధికపరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు మొత్తం 463 మ్యాచ్‌లోన 452 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇందులో 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 44.83 యావరేజ్‌తో 18,426 పరుగులు చేశాడు. 2010 ఫిబ్రవరిలో గ్వాలియర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో అత్యధిక స్కోరు 200 పరుగులు సాధించాడు. వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన మొదటి బ్యాటర్ సచిన్ టెండూల్కర్ రికార్డుల కెక్కాడు. ఇక వన్డేలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ రెండో స్థానంలో ఉన్నాడు 294 మ్యాచ్‌ల్లో 282 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 58.34 యావరేజ్‌తో 13,886 పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు, 72 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు సృష్టించాడు. 2012 మార్చిలో ఆసియా కప్‌లో మిర్పూర్‌లో పాకిస్థాన్‌పై కోహ్లీ అత్యధిక స్కోరు 183 పరుగులు సాధించాడు. ఇక అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో సౌరభ్ గంగూల మూడో స్థానంలో ఉన్నాడు. గంగూల ఇండియా తరపున 308 వన్డేల్లో 297 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 22 సెంచరీలు, 71 హాఫ్ సెంచరీలు చేశాడు. మొత్తంగా 40.95 యావరేజ్‌తో 11,221 పరుగులు చేశాడు. 1999 ప్రపంచ కప్‌లో శ్రీలంకతో టాంటన్‌లో జరిగిన మ్యాచ్‌లో గంగూలీ అత్యధిక స్కోరు 183 పరుగులు చేశాడు. అలాగే వన్డేల్లో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ప్రస్తుత భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగో స్థానంలో ఉన్నాడు. 264 మ్యాచ్‌ల్లో 256 ఇన్నింగ్స్‌లు చేసిన రోహిత్ 31 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు చేశాడు. మొత్తంగా 49.23 యావరేజ్‌తో 10,831 పరుగులు చేశాడు. వన్డే చరిత్రలో మూడు డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక ఆటగాడిగా రికార్డులకెక్కాడు. 2014 నవంబరులో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో శ్రీలంకపై అతని అత్యధిక స్కోరు 264 పరుగులు చేశాడు. ఇక రాహుల్ ద్రవిడ్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. ద్రవిడ్ 340 వన్డేల్ల 314 ఇన్నింగ్స్‌లు ఆడాడు. 12 సెంచరీలు, 82 హాఫ్ సెంచరీలు భాదాడు. 39.15 యావరేజ్‌తో మొత్తం 10,768 పరుగులు చేశాడు. 1999 నవంబరులో హైదరాబాద్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ద్రవిడ్ అత్యధికంగా 132 పరుగుల స్కోరు చేశాడు.



## టేబుల్ టెన్నిస్‌లో దబాంగ్ ఢిల్లీకి ఓటమి

**ఢిల్లీ:** టేబుల్ టెన్నిస్‌లో దబాంగ్ దిల్లీకి ఎదురు దెబ్బ తగిలింది. భారత్ స్టార్ ప్యాడ్లర్ సతియన్ జ్ఞానశేఖరన్ సంచలన ప్రదర్శనతో ప్రపంచ 20వ ర్యాంకు ఆటగాడు ఖ్వాద్రి అరుణను ఓడించినా, అతడు ప్రాతినిధ్యం వహిస్తున్న దబాంగ్ దిల్లీకి తొలి మ్యాచ్‌లో ఓటమి తప్ప లేదు. అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ)లో భాగంగా చెన్నైలో యూముంబాతో జరిగిన పోరులో 9-6తో దిల్లీ పారభవంతో ఈ సీజన్‌ను ప్రారంభించింది. పురుషుల సింగిల్స్‌లో సతియన్ 2-1తో ఖ్వాద్రిపై గెలిచినా, మహిళల సింగిల్స్‌లో ముంబై ప్యాడ్లర్ సురిత ముఖర్జీ దియా చిటాలెపై వరుసగా మూడు సెట్లలో గెలిచి ఆ జట్టును పోటీలోకి తెచ్చింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మానవ్ ఠక్కర్, మరియు ద్వయం 2-1తో సతియన్, ఒరవన్‌ను ఓడించారు. అనంతరం ఠక్కర్ 2-1తో అంద్రిస్‌ను చిత్తు చేశాడు. ఇక మహిళల సింగిల్స్‌లో మరియ 1-2తో ఒరవన్ చేతిలో ఓటమి పాలైంది.

## పాక్‌కు ఊహించని షాక్

### తొలి టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లా సంచలనం



**ఢిల్లీ:** టెస్ట్ క్రికెట్‌లో మరో సంచలనం నమోదైంది. పాకిస్థాన్‌కు ఊహించని షాక్ తగిలింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న బంగ్లాదేశ్ మోనార్క్ పాకిస్థాన్ జట్టుకు ఝులక్ ఇచ్చి సంచలనం సృష్టించింది. రావాల్పిండి వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్టు మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 6 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సౌద్ షకీల్ 141 పరుగులు, మహ్మద్ రిజ్వాన్ 171 పరుగులతో నాటౌట్‌గాను, హసన్ మహమూద్ 70 పరుగులతో రాణించారు. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన బంగ్లాదేశ్ 565 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ముష్ఫికర్ అహ్మద్ 191 పరుగులు, షద్మాన్ ఇస్లాం 93 పరుగులు, నసీం షా 93 పరుగులతో విధ్వంసం సృష్టించారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో బాంగ్లా బౌలర్లు చెలరేగడంతో పాక్ 146 పరుగులకే ఆలౌట్ అయింది. మొహ్మద్ రిజ్వాన్ 51 పరుగులు, మెహిది హసన్ 21 పరుగులు చేశారు. ఇక 30 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ వికెట్ నష్టపోకుండా విజయతీరాలకు చేరింది. పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్‌కు ఇది తొలి టెస్ట్ విజయం కావడం విశేషం. పాకిస్థాన్‌ను వారి సొంతగడ్డపై 10 వికెట్ల తేడాతో మట్టికరిపించిన తొలి జట్టు కూడా బంగ్లాదేశ్ కావడం రికార్డులకెక్కింది. ఈ గెలుపుతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో బంగ్లాదేశ్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రెంటో టెస్టు ఈ నెల 30వ తేదీన రావల్పిండి వేదికగా జరగనుంది.



## ఇంగ్లండ్ చేతిలో శ్రీలంక చిత్తు

### తొలి టెస్టులో 5 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** శ్రీలంకతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ బోణీ కొట్టింది. మాంచెస్టర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో శ్రీలంకపై 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఓవర్ నైట్ స్కోరు 204/6తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక 326 పరుగులకు ఆలౌటైంది.

కమిందు మెండిస్ 183 బంతుల్లో 113 పరుగులు, 15 ఫోర్లు, ఒక సిక్స్‌తో సెంచరీతో రాణించి ప్రత్యర్థి ముందు మంచి లక్ష్యాన్ని నిర్దేశించేందుకు ప్రయత్నించాడు. ఇంగ్లడ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, మాథ్యూ పాట్స్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అనంతరం 205 పరుగుల లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 57.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. మాజీ కెప్టెన్ జో రూట్ 128 బంతుల్లో 62 పరుగులు, 2 ఫోర్లతో నాటౌట్‌గాను, జేమీ స్మిత్ 48 బంతుల్లో 39 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్సర్, డాన్ లారెన్స్ 54 బంతుల్లో 34 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్సర్, హ్యారీ బ్రూక్ 68 బంతుల్లో 32 పరుగులు, 4 ఫోర్లతో తలా కొన్ని పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. శ్రీలంక బౌలర్లలో అసిత ఫెర్నాండో, ప్రభాత్ జయసూర్య చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

మూడు టెస్టుల సిరీస్‌లో ఇప్పటి వరకూ రెండు జట్లు స్కోరును చూస్తే శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236/10, ఇంగ్లండ్ 358/10, సెకండ్ ఇన్నింగ్స్‌లో శ్రీలంక 326/10, ఇంగ్లండ్ స్కోరు 205/5గా ఉంది. కాగా ఇరు జట్ల మధ్య లార్డ్స్ వేదికగా ఈ నెల 29వ తేదీ నుండి రెండో టెస్టు మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి.

## వరల్డ్ ఛాంప్‌లో భారత్ రెజ్లర్లకు నిరాశ

**ఢిల్లీ:** వరల్డ్ ఛాంపియిన్‌షిప్‌లో భారత్ పురుష రెజ్లర్లకు నిరాశ ఎదురవుతోంది. జోర్డాన్‌లో జరుగుతున్న అండర్-17 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ పురుష రెజ్లర్లు వైఫల్యం చెందుతున్నారు. పురుషుల ఫ్రీ స్టయిల్ విభాగంలో ఐదుగురు బరిలోకి దిగితే రెండు రోజుల్లో ఒక్కరు తప్ప మిగిలినారెవ్వరూ కూడా క్వార్టర్స్‌కు చేరలేకపోయారు. రెండో రోజున కూడా అవే ఫలితాలు పునరావృతం అయ్యాయి.

110 కిలోల విభాగంలో జస్పూరన్ సింగ్ ఒక్కడే కాంస్య పోరుకు అర్హత సాధించాడు. అయితే తొలి రౌండ్‌లోనే అతడు జపాన్ ప్రత్యర్థి యుకీ యమమొటో చేతిలో ఓటమిపాలయ్యాడు. కానీ యుకీ ఫైనల్ చేరడంతో రెపిచేజ్ రౌండ్‌తో జస్పూరన్ కాంస్య పోరుకు దూసుకెళ్లాడు.

# ఇపిఎఫ్‌ఒలో పెట్టుబడితో లాభాలెన్నో..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ఉద్యోగుల భవిష్య నిధి అంటే ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ద్వారా నిర్వహించే పదవీ విరమణ ప్రయోజన పథకం. ఇపిఎఫ్ఒ పథకంలో ఉద్యోగి నిర్దిష్ట కంపెనీలో పనిచేస్తున్న సమయంలో యజమాని, ఉద్యోగి ఇద్దరూ ప్రతి నెలా కొంత మొత్తాన్ని విరాళంగా అందిస్తారు. అది పదవి విరమణ సమయంలో ఉద్యోగి చేతికి వస్తుంది. అయితే ఉద్యోగి తన సహకారంపై పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. ముఖ్యంగా పిఎఫ్ వడ్డీ రేటు ఇతర పొదుపు పథకాల కంటే అధికంగా



ఉంటుంది. ప్రస్తుతం ఇపిఎఫ్ఒ ఉద్యోగులకు వారి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై 8.25శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇపిఎఫ్‌ఒలో పెట్టుబడి పెడితే బోలెడు లాభాలు. ఇపిఎఫ్ఒ నిబంధనల ప్రకారం ఉద్యోగులు తమ ప్రాథమిక వేతనం, డియర్ నెస్ అలెవన్స్ (డిఎ)లో 12శాతం ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్ఒ)కి జమ చేయవచ్చు. ఉద్యోగుల వాటాతో సమానంగా యాజమాన్యాలు కూడా 12శాతం విరాళం ఇస్తారు. అయితే యాజమాన్యం వాటాలో 8.33శాతం ఉద్యోగుల పెన్షన్ ఫండ్ (ఇపిఎస్)కి, 3.67శాతం ఇపిఎఫ్‌కి వెళుతుంది. అయితే చాలా మంది ఉద్యోగులకు తెలియని విషయం ఏంటంటే ఉద్యోగులకు వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ (విపిఎఫ్) ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇపిఎఫ్ఒ వాటాలో 12శాతం కంటే ఎక్కువ తీసివేయమని వారి యజమానిని అడగవచ్చు. గరిష్ట విపిఎస్ సహకారం ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్‌లో 100శాతం వరకు ఉంటుంది. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో మీ స్వచ్ఛంద, ఒరిజినల్ ఇపిఎఫ్ విరాళాలు రూ.2.5 లక్షలకు మించి ఉంటే మీరు అదనపు మొత్తంపై సంపాదించిన వడ్డీపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. 25యేళ్ల వయస్సు ఉన్న వ్యక్తి నెలకు రూ.25వేలు ప్రాథమిక వేతనం రూ.15వేలతో సంపాదిస్తున్నాడనుకుంటే జీతం పెరుగుదల కారణంగా ప్రతి సంవత్సరం ఇపిఎఫ్ సహకారం 10శాతం పెరుగుతూ ఉంటుంది. ప్రాథమిక వేతనం రూ.15వేలు ఉంటే ఇపిఎఫ్ సహకారం కింద నెలకు రూ.2300 కంపెనీ కట్ చేస్తుంది. ఇలా నెలకు రూ.2300, ప్రతి సంవత్సరం కాంట్రిబ్యూషన్‌లో 10శాతం పెరుగుదలతో ఇపిఎఫ్ కింద రూ.కోటి కార్పస్‌ను దాటడానికి 30 సంవత్సరాలు పడుతుంది. 55 సంవత్సరాల వయస్సులో వ్యక్తి 1.07 కోట్ల రూపాయలను విత్‌డ్రా చేసుకోవచ్చు.

# మోసాలను అరికట్టేందుకు ట్రాయ్ కీలక చర్యలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** ట్రాయ్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ముఖ్యంగా మెసేజ్‌ల ద్వారా మోసపూరిత కార్యకలాపాల నుంచి వినియోగదారులను రక్షించడానికి వారి విస్తృత ప్రయత్నాలలో భాగంగా నిపుణులు పేర్కొంటున్నారు. టెలిమార్కెటింగ్ కాల్‌లకు సంబంధించి ట్రాయ్ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. సెప్టెంబర్ 30 నుంచి అన్ని టెలిమార్కెటింగ్ కాల్‌లు తప్పనిసరిగా 30140తో ప్రారంభమయ్యే నంబర్‌ల నుంచి ప్రారంభం కావాలని స్పష్టం చేసిది. ఇంకా గత వారం, స్పామ్ కాల్‌లలో పాల్గొనే రిజిస్టర్ కాని టెలిమార్కెటర్ల టెలికం వనరులన్నింటినీ డిస్‌కనెక్ట్ చేయాలని, వాటిని రెండేళ్లపాటు బ్లాక్‌లిస్ట్ చేయాలని టెలికం కంపెనీలను ట్రాయ్ ఆదేశించింది. ఈ చర్యలు వినియోగదారుల భద్రతను పెంపొందించడంతో పాటు మోసపూరిత సమాచార ప్రసారాల ప్రభావాన్ని తగ్గించడంలో ట్రాయ్‌కు సంబంధించిన నిబద్ధతను ప్రతిబింబిస్తాయని వివరిస్తున్నారు. మెసేజ్ పంపిన వారిని గుర్తించే సామర్థ్యాన్ని పెంచడానికి ట్రాయ్ నవంబర్1 నుంచి పంపిన వారి నుంచి సీవర్ వరకు అన్ని సందేశాల మూలాన్ని గుర్తించడాన్ని తప్పనిసరి చేసింది. టెలికం కస్టమర్లకు ప్రమోషనల్ కాల్స్, మెసేజ్‌లు పంపే అనధికార టెలిమార్కెటింగ్ కంపెనీలను తగ్గించేందుకు ట్రాయ్ తీసుకున్న చర్యలు ముఖ్యమైనవని నిపుణులు చెబుతున్నారు. ప్రచార కంటెంట్‌ను నిర్వహించడం, వినియోగదారులను రక్షించడం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడానికి ట్రాయ్ నిబంధనల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని పేర్కొంటున్నారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం ఒక కంపెనీ తన ప్రచార కంటెంట్‌ను తప్పు కేటగిరీకింద నమోదు చేస్తే అలాంటి కంటెంట్ వెంటనే బ్లాక్‌లిస్ట్ చేస్తారు. ఈ నిబంధనలను పదే పదే ఉల్లంఘిస్తే మరింత తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రాయ్ హెచ్చరించింది. పంపిన వారు నిబంధనలను విస్మరిస్తూ పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే, వారి సేవలు ఒక నెల మొత్తం నిలిపివేస్తామని స్పష్టం చేసింది.



# వాణిజ్యం

## చిన్న చిట్కాలతో క్రెడిట్ స్కోర్ పరుగులు..

**ముంబై, ఆగస్టు 25:** క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టిక్కెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టిక్కెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతి నెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించాలి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయక పోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసి వేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియచేస్తుంది. దాన్ని మరింత పెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమంగా తప్పకుండా సమీక్షించాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్




ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించుకోవచ్చు.

# సెప్టెంబర్‌లో బ్యాంకు సెలవులు..

**ముంబై, ఆగస్టు 25:** ప్రతి నెల బ్యాంకుల సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) విడుదల చేస్తుంటుంది. వినియోగదారులు ఈ సెలవులను గమనించి తమ తమ బ్యాంకు పనులను చేసుకునేందుకు ప్లాన్ చేసుకోవడం మంచిది. లేకుండా మీ సమయం వృథా కావడంతో పాటు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది. ఆర్‌బిఐ కేలెండర్ ప్రకారం, సెప్టెంబర్‌లో మొత్తం 14 సెలవులు ఉండనున్నాయి. ఇందు లో శని, ఆదివారాలు సెలవులున్నాయి. వినాయక చతుర్థి, ఈద్ మిలాద్ పండుగలు కూడా సెలవు జాబితాలో చేర్చారు. సెప్టెంబర్ 5, గురువారం శ్రీమంత శంకరదేవ తిథి అస్సోంలో సెలవు. సెప్టెంబర్ 7 శనివారం వినాయక చతుర్థి, సెప్టెంబరు 8 ఆదివారం సెలవు ఒడిషాలో నౌకై పండుగ, సెప్టెంబర్ 13, శుక్రవారం రామ్‌దేవ్ జయంతి, తేజ దశమి రాజస్థాన్‌లో సెలవు. సెప్టెంబరు 14 రెండవ శనివారం కేరళలో ఓనం. సెప్టెంబర్ 15 ఆదివారం సెలవు కేరళలోని తిరువోణం. సెప్టెంబర్ 16, సోమవారం ఈద్ మిలాద్, సెప్టెంబర్ 17, మంగళవారం ఇంద్ర జాత్ర సిక్కింలో సెలవు. సెప్టెంబర్ 18, బుధవారం శ్రీ నారాయణగురు జయంతి కేరళలో సెలవు. సెప్టెంబర్ 21 శనివారం శ్రీ నారాయణగురు సమాది కేరళలో సెలవు. సెప్టెంబర్ 22 ఆదివారం సెలవు. సెప్టెంబర్ 23, సోమవారం బలిదాన్ డే హర్యానాలో సెలవు. సెప్టెంబర్ 28 నాల్గవ శనివారం. సెప్టెంబర్ 29 ఆదివారం సెలవు.




# దేశంలో 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 25:** టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్‌స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం మరిన్ని ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బందిలేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింటన 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కిపైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పుణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటుకానున్నాయి. అలాగే ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఎలక్ట్రిక్ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో మరిన్ని కొత్త ఎలక్ట్రిక్ మోడళ్లను విడుదల చేయడానికి తన ఎలక్ట్రిక్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపచేస్తుందని, ఇది భారతీయ



కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.